ప్రజాశక్తి
సోమవారం 1 జులై 2024
8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

ఘనంగా ఎపిఎల్ ప్రారంభం

◆ తొలి మ్యాచ్‌లో రాయలసీమ కింగ్స్ ఘన విజయం
◆ గ్రామీణ ఆణిముత్యాలను వెలికితీయడమే లక్ష్యం : క్రీడా శాఖ మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి

ప్రజాశక్తి - పిఎం.పాలెం : విశాఖ వేదికగా ఆంధ్ర ప్రీమియర్ లీగ్ (ఎపిఎల్) సీజన్ - 3 ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి హాజరై టోర్నీని ప్రారంభించారు. క్రీడాకారుల్లో ఉత్సాహం నింపారు. తొలి మ్యాచ్‌లో కోస్టల్ రైడర్స్‌తో తలపడ్డ రాయలసీమ కింగ్స్ జట్టు ఏడు వికెట్ల తేడాతో విజయాన్ని నమోదుచేసింది. ఈ మ్యాచ్‌లో తొలుత టాస్ గెలిచిన రాయలసీమ కింగ్స్ బౌలింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్ బరిలోకి దిగిన కోస్టల్ రైడర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు నష్టపోయి 149 పరుగులు చేసింది. ఓపెనర్‌గా దిగిన ఆ జట్టు కెప్టెన్ షేక్ రషీద్ 57 బంతుల్లో ఏడు ఫోర్లు, నాలుగు సిక్సర్లతో 87 పరుగులు చేసి ఆకట్టుకున్నాడు. తర్వాత దిగిన ఆటగాళ్లు అంతగా రాణించ లేకపోయారు.

అనంతరం బ్యాటింగ్‌కు దిగిన రాయలసీమ కింగ్స్ 15 ఓవర్లలో మూడు వికెట్ల నష్టానికి 153 పరుగులు చేసి విజయం సాధించింది. ఓపెనర్ బ్యాట్స్‌మ్యాన్లు కె.హనీష్ రెడ్డి, డి.బి.ప్రశాంత్ కుమార్ రాణించారు. వారిద్దరూ 61 పరుగుల భాగస్వామ్యం నిర్మించారు. తర్వాత దిగిన పి.రోషన్ కుమార్ మూడు ఫోర్లు, నాలుగు సిక్సర్లతో 24 బంతుల్లో 47 పరుగులు చేసి రాణించాడు. మిడిల్ మిగతా 2లో..

తొలి మ్యాచ్‌లో తలపడిన కోస్టర్ రైడర్స్, రాయలసీమ కింగ్స్ క్రీడాకారులు

నేడే పింఛన్ల పంపిణీ

లబ్ధిదారులకు నేరుగా అందించే ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో, అనకాపల్లి ప్రతినిధి
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పెంచిన పింఛన్ మొత్తాలను సోమవారం ఉదయం నుంచే నేరుగా లబ్ధిదారుల ఇళ్ల వద్దే అందించేందుకు విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ ప్రక్రియ కోసం అధికార యంత్రాంగం వారం రోజుల ముందు నుంచే కసరత్తు ప్రారంభించింది. గ్రేటర్ విశాఖ పరిధిలో 1,46,930 మందికి రూ.100.91 కోట్లును, అనకాపల్లి జిల్లాలోని 24 మండలాలు, యలమంచిలి, నర్సీపట్నం మున్సిపాల్టీలు, అనకాపల్లి మిగతా 2లో..

అరకు కాఫీకి ప్రధాని ప్రశంసలు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : అరకు వ్యాలీ కాఫీ స్థాయిని ప్రపంచస్థాయిలో విస్తృతం చేయడంలో గిరిజన సహకార సంస్థ (జిసిసి) కీలక పాత్ర పోషిస్తోందని, అరకు కాఫీ అమోఘమని ప్రధాని నరేంద్ర మోడీ ప్రశంసించారు. ఆదివారం మన్ కి భాత్ కార్యక్రమంలో దేశ ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ అల్లూరి జిల్లా మన్యం ప్రాంతంలో గిరిజన సహకార సంస్థ, ఎపి ప్రభుత్వ సహకారంతో గిరిజనులు సాగు చేస్తున్న అరకువ్యాలీ కాఫీ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. మన దేశంలో స్థానిక ఉత్పత్తులు ప్రపంచ స్థాయి గుర్తింపును సాధిస్తుండడం భారతీయులంతా గర్వించదగ్గ విషయమని పేర్కొన్నారు. గతంలో విశాఖపట్నాన్ని సందర్శించినపుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి అరకు కాఫీని ఆస్వాదించే అవకాశం లభించిందని గుర్తుచేసుకున్నారు. అప్పట్లో చంద్రబాబుతో కలిసి కాఫీ తాగుతున్న ఫొటోలను ప్రదర్శించారు.

ప్రజాశక్తి - గీతం ఆసుపత్రి ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

▶ వార్త 8లో..

మొదటి పేజీ తరువాయి..

ఇరు జట్ల కెప్టెన్లతో మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, ఎసిఎ అధికారులు

ఘనంగా ఎపిఎల్ ప్రారంభం

ఆర్డర్‌లో దిగిన ఇ.వంశీకృష్ణ, పి.శ్రావణ్‌లు చివరి వరకూ బరిలో నిలవడంతో ఆ జట్టు విజయం అందుకుంది. టోర్నీకి ముందు రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. గ్రామీణ ఆణిముత్యాలను వెలికితీసేందుకు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఎసిఎ) మంచి వేదిక అని అన్నారు. కార్యక్రమంలో ఎసిఎ కార్యదర్శి ఎస్ఆర్.గోపినాథ్‌రెడ్డి, ఎసిఎ ప్రెసిడెంట్ శరత్ చంద్రారెడ్డి, ఎపిఎల్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ మాంఛో ఫెర్రర్, విశాఖ జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ కె.మయూర్ అశోక్, మాజీ ఎంపీ, బిసిసిఐ మాజీ ఉపాధ్యక్షులు గోకరాజు గంగరాజు, విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, విశాఖ తూర్పు, ఉత్తర ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, పి.విష్ణుకుమార్ రాజు, జివిఎంసి మేయర్ జి.హరివెంకట కుమారి పాల్గొన్నారు.

నేడే పింఛన్ల పంపిణీ

అర్బన్‌లో 2,64,023 మంది పింఛన్‌దారులకు ఎన్‌టిఆర్ భరోసా సామాజిక భద్రత సొమ్ము కింద అందించేందుకు రూ.174.67 కోట్లును ప్రభుత్వం ఇప్పటికే విడుదల చేసింది. పెంచిన పింఛన్ డబ్బులను సోమవారం నుంచి సచివాలయ ఉద్యోగులతో ఇళ్లకు వెళ్లి లబ్ధిదారులకు సర్కారు అందించనుంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వృద్ధాప్య, వితంతు, చేనేత, కల్లుగీత, మత్స్యకార, ఒంటరి మహిళలు, ట్రాన్స్‌జండర్, డప్పు కళాకారులు, తదితర పింఛన్‌దారులకు రూ.4 వేలను నూతన ప్రభుత్వం ఇవ్వనుంది. ఇది గతం కంటే రూ.వెయ్యి ఎక్కువ. అలాగే వారికి ఏప్రిల్, మే, జూన్ నెలకు సంబంధించి నెలకు వెయ్యి చొప్పున మూడు వేలు కలిపి మొత్తం రూ.7 వేలను సోమవారం ఇవ్వనుంది. వికలాంగులు, క్షయరోగుల పింఛన్‌ను రూ.3 వేల నుంచి రూ.6 వేలకు, పూర్తి అంగవైకల్యంతో బాధపడుతున్న వికలాంగులకు రూ.5 వేల నుంచి రూ.15 వేలకు, కిడ్నీ, లివర్ తదితర దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగుల పింఛన్‌ను రూ.5 వేల నుంచి రూ.10 వేలకు పెంచి ప్రభుత్వం ఇవ్వనుంది.

నేడు ప్రజా వైద్యులకు సన్మానం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : డాక్టర్ బిసి.రాయ్ స్మారక జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజా ఆరోగ్య వేదిక, ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్‌ల ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవం వేడుకలు, ప్రజా వైద్యులకు సన్మానం కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ప్రజారోగ్య వేదిక నిర్వాహకులు ఓ ప్రకటనలో ఆదివారం తెలిపారు. సాయంత్రం 5 గటల నుండి నిర్వహించే ఈ కార్యక్రమంలో పూర్వపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి.రామారావు, ఆంధ్ర మెడికల్ కళాశాల పూర్వపు గైనిక్ విభాగం అధిపతి, రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ వైఎల్.నరసింగరావు, ఆంధ్ర మెడికల్ కళాశాల పూర్వపు న్యూరో సర్జరీ విభాగం అధిపతి ప్రొఫెసర్ డాక్టర్ ప్రేమ్‌జిత్ రే, ఆంధ్ర మెడికల్ కళాశాల మెడిసిన్ విభాగం పూర్వపు అధిపతి డాక్టర్ డి.రాధాకృష్ణన్‌లను సన్మానించనునట్లు తెలిపారు.

1185వ రోజుకు ఉక్కు జెఎసి దీక్షలు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ప్రభుత్వ రంగంలోని విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేస్తేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని టిఎన్‌టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఉప్పిలి రామకృష్ణ అన్నారు. స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద కార్మిక, ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యంలో చేపట్టిన రిలేదీక్షలు ఆదివారం నాటికి 1185వ రోజుకు చేరాయి. దీక్షలో టిఎన్‌టియుసి నాయకులు నక్క లక్ష్మణరావు, ముప్పాళ్ళ శ్రీకృష్ణ, నమ్మి రాజు గోపాల్, సాత్రబోయిన చినప్పారావు, పీలా వెంకటరమణ, కొప్పాక సత్యనారాయణ, పెద్దాడ పైడిరాజు, ఒమ్మి కనకరాజు, పిండి కృష్ణ, మధు పాల్గొన్నారు.

సింహాద్రికి సన్మానం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విశాఖపట్నం విద్యుత్ శాఖలో ఛీఫ్ జనరల్ మేనేజర్‌గా ఎపిఇపిడిసిఎల్ కార్పొరేట్ ఆఫీస్‌లో సుమారు 17 సంవత్సరాల సుదీర్ఘ కాలం పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన ఒలిబిరి సింహాద్రిని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యాన ఆదివారం సాయంత్రం గిరిజన భవన్‌లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను అన్ని గిరిజన ఉద్యోగ సంఘ నాయకులు, మాజీ ఐఎఎస్ అధికారి టి.బాబూరావు నాయుడు, పాడేరు మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి.హేమలత, పాడేరు, విజయనగరం సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజినీర్లు ఎల్.మహేంద్రనాథ్, ఎమ్.లక్ష్మణరావులు కొనియాడారు. విద్యుత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి దరావత్తు రాము, నాయకులు ఆర్.సత్యారావు, ఎమ్.ప్రసాద్, గంగునాయుడు, శోభన్ కుమార్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న భక్త ప్రహ్లాద

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ప్రతి ఒక్కరూ పౌరాణిక నాటకాలకు చేయూతనివ్వాలని కళాభారతి అధ్యక్షులు, ఎస్ఆర్‌కె ఇన్ఫ్రా ప్రాజెక్టు చైర్మన్ ఎంఎస్ఎన్.రాజు ఆకాంక్షించారు. శ్రీ భానోదయ నాట్యమండలి (సురభి) హైదరాబాద్ సభ్యులు సురభి 140వ వార్షికోత్సవం సందర్భంగా విశాఖపట్నం కళాభారతి వేదికగా పద్మశ్రీ సురభి బాబ్జీ కళా ప్రాంగణంలో తలపెట్టిన నాటకోత్సవాలు ఆదివారమూ కొనసాగాయి. భక్త ప్రహ్లాద నాటకం ప్రదర్శించారు.

రంగసాయి నాటక సంఘం నిర్వాహకులు బాదంగీర్ సాయి నిర్వహణలో కార్యక్రమం సాగింది. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ రేపటి తరానికి మన సంస్కృతిని అందివ్వాలన్నారు. కార్యక్రమంలో కళాభారతి కార్యదర్శి రాంబాబు, ట్రస్టీలు మల్లికా మనోజ్, రామ్‌గోపాల్, ఆంధ్రాబ్యాంక్ రిటైర్డ్ ఎజి ఎండి.నాగరాజారావు, ఆంధ్రా బ్యాంక్ రిటైర్డ్ మేనేజర్ ఎంవి.సుబ్రమణ్యం, సినీ దర్శకులు అకిరి సురేష్, రంగస్థల నటులు వర్రే నాంచారయ్య, సినీ రచయిత రవి బ్రహ్మ, రిటైర్డ్ ఎడిజె డాక్టర్ పిజె.సుధాకర్, నిర్మాత డాక్టర్ హరగోపాల్ పాల్గొన్నారు.

భక్త ప్రహ్లాద నాటకంలోని ఓ సన్నివేశం

4న అల్లూరి విజ్ఞాన కేంద్రంలో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ వారిని గడగడలాడించిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఈ నెల 4న నగరంలోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో సిఐటియు విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్టు సంఘం విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరంలో సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని విజ్ఞప్తి చేశారు. ఉత్తరాంధ్ర జిల్లాల పరిశ్రమల్లోనూ, పని ప్రదేశాల్లోనూ ప్రమాదాలు జరిగి అనేక మంది కార్మికులు ప్రాణాలు కోల్పోవడం, తీవ్రంగా గాయపడటం వంటివి జరుగుతున్నాయన్నారు. వీరికి అవసరమైనప్పుడల్లా సిఐటియు కార్యకర్తలు రక్తదానం చేసి వారి ప్రాణాలను నిలబెడుతున్నారన్నారు. ప్రతి సంవత్సరం సిఐటియు రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేస్తుందని తెలిపారు.

మే 30న సిఐటియు ఆవిర్భావ దినోత్సవ సందర్భంగానూ, జూన్ 14 ప్రపంచ రక్త దాతల దినోత్సవ సందర్భంగానూ సుమారు 300 మంది పైచిలుకు రక్తదానం చేశారన్నారు. ఈ నెల 4న తలపెట్టిన రక్తదాన శిబిరం ఉదయం 8:30 గంటలకు ప్రారంభమై 12 గంటల వరకు కొనసాగుతుందన్నారు.

విషం తాగిన ఇద్దరు బాలికలు

కెజిహెచ్‌లో ఒకరు మృతి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : నగర పరిధిలో వేర్వేరు ప్రాంతాల్లో వరుసకు అక్క చెల్లెలు అయిన ఇద్దరు బాలికలు విషం తాగారు. వారిలో ఒక బాలిక ఆదివారం ఉదయం మృతి చెందింది. మరో బాలిక కెజిహెచ్‌లో చికిత్స పొందుతోంది. కెజిహెచ్ వద్ద వారి బంధువులు మీడియాకు తెలిపిన సమాచారం ప్రకారం.. ధూళి పైడితల్లి, ధూళి రాము అన్నదమ్ములు. విజయనగరం జిల్లా దత్తి రాజేరు మండలం చినకాదకు చెందినవారు. ఉపాధి కోసం వీరు నగరానికి వచ్చి కొంతకాలంగా ఇక్కడే ఉంటున్నారు. ధూళి పైడితల్లి కుమార్తె సుశీల (17), ధూళి రాము కుమార్తె కల్యాణిలు వరుసకు అక్క చెల్లెలు. వారిలో సుశీల మద్దిలపాలెం చైతన్య నగర్‌లో నివసిస్తుండగా ఆమె శనివారం రాత్రి 10 గంటల ప్రాంతంలో గురుద్వారా సమీపంలోని సిక్కు దేవాలయం ప్రాంతంలో విషం తాగింది. ప్రాణాపాయంలో ఉన్న ఆమెను స్థానికులు గుర్తించి కెజిహెచ్‌కు తరలించారు. ఆమెకు వరుసకు సోదరి అయిన కల్యాణి సీతమ్మధారలోని ఆక్సిజన్ టవర్ వెనుక భాగంలో తండ్రితో కలిసి నివసిస్తోంది. ఆమె కూడా శనివారం రాత్రి 8:30 గంటల ప్రాంతంలో ఇంటి వద్ద విషం తాగింది. బంధువులు గుర్తించి ఆమెను కెజిహెచ్‌కు తరలించారు. భవనగర్ వార్డులో చికిత్స పొందుతున్న వీరిలో అక్క సుశీల ఆదివారం ఉదయం పది గంటల ప్రాంతంలో మరణించింది. వరుసకు అక్క చెల్లెలు అయిన ఇద్దరూ విషం తాగడానికిగల అసలు కారణాలు తెలియనప్పటికీ బంధువులు చెప్పిన దానిని బట్టి వీరిద్దరికీ ఒక అన్నయ్య ఉన్నాడు.

ఆయన ఈ ఇద్దరితో కొంతకాలంగా మాట్లాడటం మానేశాడు. దీంతో వీరిద్దరూ తీవ్ర మనస్థాపానికి గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్టు తెలుస్తోంది. ఈ సంఘటనలో ఒకటైన చైతన్య నగర్ ఎంవిపి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉండగా, మరొకటి ద్వారక పోలీస్ స్టేషన్ పరిధిలో ఉంది. కేసు దర్యాప్తు సాగుతోంది.

బీచ్ రోడ్డులో ఛార్టర్డ్ అకౌంటెంట్స్ ర్యాలీ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఛార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా 76వ వార్షికోత్సవం సందర్భంగా విశాఖపట్నం బ్రాంచ్‌లో ఆదివారం వివిధ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు సంస్థ చైర్మన్ సిఎ అనిర్బన్పాల్ ఆధ్వర్యంలో వికసిత్ భారత్‌లో భాగంగా బీచ్ రోడ్డులో ఛార్టర్డ్ అకౌంటెంట్స్, సీనియర్ ఛార్టర్డ్ అకౌంటెంట్స్, పూర్వ అధ్యక్షులు, సిఎ అభ్యసిస్తున్న విద్యార్థులు 2కె రన్ చేపట్టారు. ఉజ్జ్వల, స్మృతిశ్రీ, పావని, శశి కళ, మధుమిత నిర్వహణలో ఈ కార్యక్రమం సాగింది.

రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : బురుజుపేటలో ప్రసిద్ధి చెందిన శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం అభివృద్ధికి నగరానికి చెందిన కేదార్ శెట్టి కిషోర్ రూ.1,11,116 విరాళాన్ని నగదు రూపంలో ఆలయ కార్యనిర్వహణాధికారి పి.శ్రీనివాసులు రెడ్డికి ఆదివారం అందజేశారు. ఈ విషయాన్ని కార్యనిర్వహణ అధికారి మీడియాకు తెలిపారు. విరాళ దాతకు కృతజ్ఞతలు తెలిపారు.

అక్రమాలకు అడ్డాగా ఎసిఎ

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్‌ను అడ్డుపెట్టుకొని దాని కార్యదర్శి గోపీనాథ్ రెడ్డి అడ్డగోలుగా ఆస్తులు సంపాదించారని టిడిపి విశాఖ జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి ఆరోపించారు. ఆదివారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎసిఎను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సమావేశంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాసరావు, దక్షిణ ఇంచార్జ్ సీతంరాజు సుధాకర్, దొన్ను దొర, పొడుగు కుమార్ పాల్గొన్నారు.

వంశీకృష్ణకు సత్కారం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : విశాఖ నగర పరిధిలోని దక్షిణ నియోజకవర్గాన్ని ఉత్తమ నియోజకవర్గంగా తీర్చిదిద్దనున్నట్టు ఆ నియోజవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం సాయంత్రం 32వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వంశీకృష్ణ శ్రీనివాస్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో టిడిపి దక్షిణ ఇంచార్జ్ సీతంరాజు సుధాకర్, జనసేన కార్పొరేటర్ భీశెట్టి వసంత లక్ష్మి, 29వ వార్డు కార్పొరేటర్ ఉరుకూటి నారాయణరావు పాల్గొన్నారు.

IN THE HON'BLE COURT OF THE VII SPECIAL MAGISTRATE AT: VISAKHAPATNAM
C.C.3367/2023

Between:
Chinnapu Rajesh Kumar ...Complainant
And:
Smt. Badidhaboyana Adilakshmi ...Accused

NOTICE

To,
Accused:
Smt. Badidhaboyana Adilakshmi, W/o. Appa Rao, Aged 36 years, R/at D.No.58-9-68, Karasa, NAD Post, Visakhapatnam-530 009.

Please take notice that the above named complainant filed the above C.C. against you, under Section138 & 142 of Negotiable Instruments Act1881 and the matter stands posted to **16-07-2024** for your appearance. You are hereby directed to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **16-07-2024 at 10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence. Hon'ble Court may take further steps against you.

(By Order of the Hon'ble Court)
K. VINOD KUMAR
Advocate for Complainant
Visakhapatnam,
Cell: 92997 55988.

రక్తదానం చేస్తున్న యువకులు

47 మంది రక్తదానం

ప్రజాశక్తి -భీమునిపట్నం : మండలంలోని తాటితూరులో హెల్పింగ్ హ్యాండ్స్ మూడో వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. విశాఖ రోటరీ బ్లడ్ బ్యాంక్ సహకారంతో ఏర్పాటుచేసిన ఈ శిబిరంలో 47 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ వ్యవస్థాపకులు పల్లంటి శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు. రక్తదానం చేసిన వారిని ఆయన అభినందించారు.

భీమిలి ఆసుపత్రిలో సేవలు భేష్..

తాజాగా బ్లడ్ స్టోరేజీ యూనిట్, నవ జాత శిశు సంరక్షణ విభాగం..
వైద్య విధాన పరిషత్ నుంచి డిఎస్‌హెచ్‌కు మార్పు

ప్రజాశక్తి -భీమునిపట్నం

స్థానిక 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రికి రోజూ సుమారు 300 మంది రోగులు వస్తారు. ఇన్‌పేషంట్లు సుమారు 10 మంది వరకు ఉంటారు. నెలకు 20 నుంచి 25 వరకు డెలివరీలు, 15 వరకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు జరుగుతాయి. ఆసుపత్రికి వచ్చే వారి బాధను అక్కడి వైద్యులు ఓపిగ్గా విని ఎంతో నమ్రతతో సలహాలు, సూచనలు ఇస్తారు. మానసిక ధైర్యాన్ని నింపుతారు. ఆధునిక వసతులు, పరిసరాలు పరిశుభ్రంగా ఉన్న ఈ ఆసుపత్రిని చూస్తే రోగులకు ప్రాణం లేచి వచ్చినట్లు అవుతుంది. వైద్యం బహు ఖరీదైన ప్రస్తుత కాలంలో పేదలకు ఆరోగ్య ప్రదాయినిగా నిలుస్తున్న ఈ సామాజిక ఆరోగ్య కేంద్రం వందేళ్ల పైబడి సేవలు అందిస్తోంది. చారిత్రక భీమునిపట్నంలో 1918 జూన్‌లో ఈ ఆసుపత్రిని నెలకొల్పారు. అప్పట్లో 10 పడకలు ఉన్న ఈ ఆసుపత్రి అంచెలంచెలుగా 30 పడకలకు చేరింది.

సరిపడా వైద్యులు..

గైనకాలజిస్ట్, డెంటిస్ట్, పిడియాట్రిక్స్, ఎనస్టీషియా, జనరల్ సర్జన్, ఫిజీషియన్, ఇద్దరు ఎంబిబిఎస్ వైద్యులు సేవలందిస్తున్నారు. ఒకరు హెడ్ నర్స్, ఆరుగురు స్టాఫ్ నర్స్‌లు ఉన్నారు. ఇద్దరు చొప్పున ఫార్మసీ అధికారులు, ల్యాబ్ టెక్నీషియన్లు ఉన్నారు.

తాజాగా బ్లడ్ స్టోరేజీ యూనిట్

ఇక్కడ తాజాగా బ్లడ్ స్టోరేజీ యూనిట్‌ను ఏర్పాటుచేశారు. గర్భిణులకు సిజేరియన్ ద్వారా బిడ్డ ప్రసవ సమయంలో రక్తం అవసరం ఏర్పడితే ఇక్కడి బిఎస్‌యు (బ్లడ్ స్టోరేజీ యూనిట్)లో రక్తం అందుబాటులో ఉంటుంది. నగరంలోని విక్టోరియా ప్రభుత్వ ఆసుపత్రి నుంచి రక్తం ప్యాకెట్లు తెచ్చి ఇక్కడ భద్రపరుస్తున్నారు. ఇందుకోసం ఎయిర్ కండిషన్ సదుపాయం కూడా ఉంది.

నవ జాత శిశుసంరక్షణ విభాగం..

ప్రసవించిన వెంటనే బిడ్డకు పచ్చ కామెర్లు ఉన్నట్టు నిర్ధారణ అయితే తాజాగా ఏర్పాటు చేసిన నవ జాత శిశు సంరక్షణ విభాగంలో వార్మర్, ఫొటో థెరపీ ప్రత్యేక బాక్సుల్లో వైద్యుల పర్యవేక్షణలో ఉంచుతారు. అలానే ఆక్సిజన్ చాలక పోయినా ఇవే బాక్సుల్లో అప్పుడే పుట్టిన బిడ్డను ఉంచుతారు. ఇదంతా ఇక్కడ ఉచితం. ప్రైవేట్ ఆసుపత్రుల్లో రోజుకు రూ.5 వేల నుంచి రూ.6 వేలు ఖర్చు అవుతుంది. అప్పుడే పుట్టిన పిల్లలకు ఒపివి, విటమిన్, కె, హెపటైటిస్ బి టీకాల వేస్తున్నారు.

భీమిలి ఆసుపత్రిలోని ప్రసూతి విభాగం

ఎక్స్‌రే తీసాక టెలీ రేడియోలజీ ద్వారా నిమిషాల్లో నిర్ధారణ

రోగికి ఎక్స్‌రే తీసాక విజయవాడలో ఉన్న ల్యాబ్ ద్వారా వైద్య నిపుణుల పరిశీలన అనంతరం నిమిషాల వ్యవధిలో నిర్ధారణ పత్రం ఆన్‌లైన్‌లో వస్తుంది. ఇక్కడి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితం. ప్రైవేట్ ల్యాబ్‌లో ఎక్స్‌రేకు రూ.150 నుంచి రూ.200 ఖర్చు అవుతుంది.

కౌన్సెలింగ్..

హెచ్ఐవి/ ఎయిడ్స్ బాధితులకు ఇక్కడ ఐసిటిసి కేంద్రంలో కౌన్సెలింగ్ ఇస్తున్నారు. తద్వారా బాధితుల్లో మనో ధైర్యం కల్పిస్తున్నారు.

సరిపడా మందులు, వ్యాక్సిన్లు..

దాదాపు 200 రకాల మందులు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి. మందుల కొరత ప్రశ్నే ఉత్పన్నం కాదు. కుక్క కాటుకు ఎఆర్‌వి (యాంటీ రేబిస్ వ్యాక్సిన్), పాము కాటుకు ఎఎస్‌వి (యాంటీ స్నేక్ వ్యాక్సిన్) ఇక్కడ అందుబాటులో ఉన్నాయి. మెదడుకు దగ్గర్లో ముఖం, చెవి భాగంలో కుక్క బలంగా గాట్లు వేస్తే ఎఆర్‌వితో పాటు ఆర్ఐజి వ్యాక్సిన్ వేస్తున్నారు.

వైద్య విధాన పరిషత్ నుంచి డిఎస్‌హెచ్‌కు మార్పు..

గత కొంత కాలంగా వైద్య విధాన పరిషత్ పరిధిలో ఉండే ఈ ఆసుపత్రి దాదాపు ఆరు నెలల క్రితం డిఎస్‌హెచ్ (డైరెక్టరేట్ ఆఫ్‌సెకండరీ హెల్త్) కు మార్పు చేశారు.

నిరంతర వైద్య సేవలు..

ప్రభుత్వం, ఇక్కడి ప్రజల సహకారంతో నిరంతరం వైద్య సేవలు అందించగలుగుతున్నాం. వైద్యులు, సిబ్బంది 24 గంటలూ అందుబాటులో ఉంటున్నారు.

డాక్టర్ ఎం.పణి కుమార్
ప్రధాన వైద్యాధికారి
సిహెచ్‌సి, భీమునిపట్నం

జానీ కుటుంబానికి ఆర్థిక సహాయం చేస్తున్న జనసేన నాయకులు

జానీ కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి -ఆనందపురం : వెల్లంకి గ్రామపంచాయతీ బొడ్డపాలెం గ్రామానికి చెందిన జనసేన కార్యకర్త తోనంగి నరసింహారెడ్డి (జానీ) ఇటీవల మృతిచెందడంతో ఆయన కుటుంబానికి జనసేన నాయకులు రూ.50 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆనందపురం మండల జనసేన ఉపాధ్యక్షులు గొలగాన గోవింద్‌బాలు, సర్దార్‌రెడ్డి ఆధ్వర్యాన వెల్లంకి గ్రామ జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆర్థిక సహాయంతో జానీ కుటుంబానికి రూ.50 వేలు అందించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు తమ్మిన అప్పలరాజు, ప్రధాన కార్యదర్శి మూర్తి, కార్యదర్శి నాని, బూత్ కన్వీనర్ గోవింద్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డు పనులు పూర్తి చేయరూ

ప్రజాశక్తి -ఆనందపురం : మండలంలోని లొడగలవానిపాలెం పంచాయతీ భూలోకమాత గుడి శ్రమజీవుల కాలనీలో రోడ్డు పనులు ప్రారంభించి పైపులైన్లు వేసి, రహదారి మధ్యలో రాళ్ల కుప్పలుగా వదిలి వేయడంతో వాహనదారులకు, పాదచారులకు ఇబ్బందిగా మారింది. ఈ పనులు ప్రారంభించి నెలరోజులు కావస్తున్నా నేటికీ పూర్తికావకపోవడంతో వాహనదారులు, గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం పాఠశాలలు తెరుచుకునే సమయంలో విద్యార్థులు ప్రతిరోజు ఈ రోడ్డు ద్వారా ప్రయాణించవలసి ఉంది. అంతేకాకుండా హాస్టల్ విద్యార్థులకు కావలసిన నిత్యవసర సరుకులు వాహనాల ద్వారా తీసుకురావాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఉన్న రోడ్డు మధ్యలో డ్రెయినేజీ మాన్యువల్స్ ఏర్పాటు చేయడంతో రోడ్డు అంతా రాళ్లకుప్పలగా ఉండిపోవడంతో నడవడానికి కూడా వీలు లేకుండా ఉంది. అధికారులు స్పందించి వెంటనే రోడ్డు పనులు ప్రారంభించాలని కాలనీవాసులు, హాస్టల్ విద్యార్థులు కోరుతున్నారు.

విత్తనాల పంపిణీ

ప్రజాశక్తి-పెందుర్తి: మండలంలోని సరిపల్లి గ్రామంలో ఖరీఫ్ సీజన్‌కు ప్రభుత్వ రాయితీ విత్తనాలను రైతులకు జనసేన నాయకులు, ఎంపిటిసి గోళ్ళవిల్లి రమణ, సర్పంచ్ రామకృష్ణ ఆధ్వర్యాన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గండ్రెడ్డి రమేష్, నిలంశెట్టి శివ, కోడిగుడ్ల ఈశ్వరరావు, కోడిగుడ్ల వెంకటస్వామి, టిడిపి నాయకులు సేనాపతి రామకృష్ణ, జామిప్రసాద్ పాల్గొన్నారు.

విత్తనాలు పంపిణీ చేస్తున్న కూటమి నాయకులు

అంచెలంచెలుగా ఎదిగిన వెంకటప్పడు

నేడు 54వ జన్మదినం

ప్రజాశక్తి -భీమునిపట్నం : మండలంలోని సింగనబంద గ్రామ పంచాయతీ కృష్ణంరాజుపేటకు చెందిన వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన గాడు వెంకటప్పడు రాజకీయాల్లో అంచెలంచెలుగా ఎదిగారు. 'ఎంత ఎదిగినా ఒదిగే' స్వభావం గల ఆయన 1988లో తెలుగుదేశం పార్టీలో చేరారు. 1995 నుంచి 2003 వరకు టిడిపి భీమిలి మండల ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన వెంకటప్పడు 2003లో పార్టీ మండల అధ్యక్ష పదవిని చేపట్టారు. 2017లో టిడిపి ఉమ్మడి విశాఖ జిల్లా ఉపాధ్యక్షులుగా పనిచేశారు. పార్టీలోనే గాకుండా ఎంపిపిగా, జెడ్‌పిటిసి సభ్యునిగా, డిఎల్‌డిఎ చైర్మన్‌గా కూడా పదవులు నిర్వహించారు. ప్రస్తుతం జెడ్‌పిటిసి సభ్యునిగా, డిఎల్‌డిఎ చైర్మన్‌గా కొనసాగుతున్నారు.

2006 నుంచి 2011 వరకు, మరలా 2014 నుంచి 2017 వరకు ఎంపిపిగా పదవిలో ఉన్నారు. 2018 నుంచి నేటి వరకు డిఎల్‌డిఎ చైర్మన్ పదవిలో కొనసాగుతున్నారు. 2020లో వైసిపిలో చేరిన ఇతను 2021లో జెడ్‌పిటిసి సభ్యునిగా గెలుపొందారు. 2024 మేలో జరిగిన సార్వత్రిక ఎన్నికలకు ముందు వైసిపికి రాజీనామా చేసి, టిడిపిలో చేరారు. వెంకటప్పడు 54వ జన్మ దినాన్ని జరుపుకుంటున్నారు.

తాగునీరు శుద్ధి చేస్తున్నారా?

రంగు మారి రావడంతో స్థానికుల ఆందోళన

ప్రజాశక్తి - ఆరిలోవ : ఎంతో మంది దాహార్తిని తీర్చే ముడసర్లోవ రిజర్వాయర్ నుంచి జివిఎంసి సరఫరా చేస్తున్న నీటిని శుద్ధి చేస్తున్నారా లేదా అనే అనుమానం ప్రజలను వేధిస్తోంది. శుద్ధి చేయకుండానే సరఫరా చేస్తున్నారని ఆ నీటిని చూస్తే ఇట్టే తెలిసిపోతుందని స్థానికులు చెబుతున్నారు. లేత పసుపు రంగు, నీచు వాసన, చిన్న చిన్న పురుగులతో నీరు సరఫరా అవుతోంది. ఈ నీటిని తాగితే ఎక్కడ రోగాల బారిన పడతామోనని స్థానికులు భయపడుతున్నారు. ఎప్పుడో బ్రిటీష్ కాలంలో ఏర్పాటుచేసిన శుద్ధి చేసే గ్యాలరీనే నమ్ముకొని తూతూ మంత్రంగా నీటిని శుద్ధి చేసేసి సరఫరా చేస్తున్నారు. ఆధునిక పద్ధతిలో నీటిని శుద్ధి చేసే చర్యలు తీసుకోవడం లేదు. బయట కొనుక్కొని నీటిని తాగాలంటే వ్యయంతో కూడిన పని. స్థానికులు గత్యంతరం లేక అదే నీటిని తాగుతున్నారు. ఇటీవల రిజర్వాయర్ చుట్టూ రూ.కోట్లు వెచ్చించి రక్షణ గోడ నిర్మించారు. దీని వల్ల ఎవ్వరికీ ప్రయోజనం లేదు. రక్షణ గోడ నిర్మించడంలో ఉన్న శ్రద్ధ ఎంతో మందికి దాహార్తిని తీర్చే రిజర్వాయర్ నీటిని శుద్ధి చేయడంలో ఎందుకు లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. బిఆర్‌టిఎస్ రోడ్డుకు ఆనుకొని ఎంతో ఆహ్లాదకరంగా, అందంగా కనిపించే ముడసర్లోవ రిజర్వాయర్‌ను ఎవరికీ కనిపించకుండా రక్షణ గోడ ఎందుకు నిర్మించారని ప్రశ్నిస్తున్నారు. కేవలం కమీషన్ల కోసమే రిజర్వాయర్ చుట్టూ రక్షణ గోడ నిర్మించారనే విమర్శలు ఉన్నాయి. ప్రజల ఆరోగ్యాలతో ముడిపడి ఉన్న జివిఎంసి సరఫరా చేసే నీటిపై స్థానికులు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నీటిని శుద్ధి చేయడంలో ఆధునిక పద్ధతి అనుసరించి శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



రంగు మారిన నీరు

విద్యాభివృద్ధికి సన్యాసిరావు కృషి
ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రఘువర్మ

ప్రజాశక్తి-ఆనందపురం : రుత్తల సన్యాసిరావు తన సర్వీస్‌లో విద్యాభివృద్ధికి ఎంతగానో పాటుపడ్డారని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పి.రఘువర్మ పేర్కొన్నారు. గొట్టిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రుత్తల సన్యాసిరావు ఉద్యోగ విరమణ సందర్భంగా ఆదివారం పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన సన్మానసభలో ఎమ్మెల్సీ రఘువర్మ మాట్లాడారు. వృత్తి ధర్మాన్ని సక్రమంగా పాటిస్తూ, కష్టించి పనిచేసిన వారికి తగిన గుర్తింపు ఉటుందన్నారు. రాష్ట్ర ఉపాధ్యాయుల సంఘం నాయకులుగా ఆయన పాత్ర మరువలేనిదన్నారు. జోన్-1 ఆర్‌జెడి బి.విజయభాస్కర్ మాట్లాడుతూ, సన్యాసిరావు ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చారన్నారు. అనంతరం ఆర్.సన్యాసిరావు, కరుణ దంపతులను ముఖ్య అతిథులు, గ్రామ పెద్దలు, తోటి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పూర్వపు విద్యార్థులు ఘనంగా సత్కరించి మెమోంటోలను అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బి.అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ జి.శ్రీనివాసులునాయుడు, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ బంటుపల్లి మణిశంకర్ నాయుడు, స్థానిక సర్పంచ్ గంటా జగదీశ్వరరావు, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ వెన్ని నారాయణరావు, మాజీ సర్పంచ్ కోరాడ నాయుడుబాబు, ఎంపిటిసి మాజీ సభ్యులు గంటా అప్పలరాజు, వైస్ ఎంపిపి పాండ్రంకి శ్రీను, సన్యాసిరావు మాస్టారు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సన్యాసిరావు మాస్టారు దంపతులను సన్మానిస్తున్న రఘువర్మ తదితరులు

వసతి గృహాల్లో సమస్యలు.. తప్పని ఇక్కట్లు

ప్రజాశక్తి- ఆనందపురం : 2024-25 విద్యా సంవత్సరం ప్రారంభమైనా ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో వసతి సౌకర్యాలు మాత్రం అంతంతమాత్రంగానే ఉన్నాయి. పలు సమస్యలతో వసతి గృహాలు విద్యార్థులకు స్వాగతం పలుకుతున్నాయి. గత ఏడాది నుంచి ఉన్న సమస్యలు వేసవిలో పరిష్కారమవుతాయని విద్యార్థులు భావించినప్పటికీ ఎక్కడి వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయి. ఆనందపురం మండల కాంప్లెక్స్‌కు కూతవేటు దూరంలో ప్రభుత్వ బాలురు, బాలికల వసతి గృహాలు ఉన్నాయి. వీటిని నిర్మించి సుమారు 30 ఏళ్ళపైగానే కావస్తోంది. దీంతో శిథిలావస్థకు చేరుకున్నాయి. మరమ్మతులకు నోచుకోకపోవడంతో విద్యార్థులు బిక్కుబిక్కు మంటూ కాలం వెళ్లదీస్తున్నారు. ప్రస్తుతం పలుచోట్ల వర్షం నీరు కారుతోంది. కిటికీలు పాడైపోయాయి. మరుగుదొడ్లు, స్నానాల గదులు తీవ్ర దుర్గంధం వెదజల్లుతున్నాయి. దీంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. దోమలు, ఈగలు ప్రబలుతున్నాయి.

స్వచ్ఛమైన తాగునీరు కరువు

వసతి గృహంలో బోరు బావులు ద్వారా వచ్చే నీరు మాత్రమే తాగాల్సి వస్తోంది. పంచాయతీ క్లోరినేషన్ కలిపిన నీటిని అందిస్తే వ్యాధుల బారిన పడకుండా ఉంటుందని వసతి గృహం విద్యార్థులు, వార్డెన్ కోరుతున్నారు.

శిథిలమైన రోడ్డు

బాలికల వసతి గృహానికి చేరుకునేందుకు ఏర్పాటుచేసిన రోడ్డు శిథిలావస్థలో ఉండడంతో విద్యార్థులు నడవడానికి కూడా ఇబ్బందిగా ఉంది. హాస్టల్‌కు సరుకులను తీసుకొచ్చే ఆటో డ్రైవర్లు కూడా ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

హాస్టల్ చుట్టూ కొండ ప్రాంతం కావడంతో దోమలు అధికంగా ఉంటున్నాయి. వీటి నివారణకు దోమల స్ప్రేయింగ్ చేయడంలేదు.

క్రీడా సామగ్రి కరువు

క్రీడా సామాగ్రిని అందించి క్రీడలను ప్రోత్సహించాలని విద్యార్థులు కోరుతున్నారు. హాస్టల్ కొండ ప్రాంతంలో ఉండడంతో మైదానాన్ని చదును చేయడానికి నిధులు మంజూరు చేయాలని హాస్టల్ వార్డెన్లు సంగీత, ధనరాజ్ కోరుతున్నారు. పరిశుభ్రమైన మంచినీటిని అందించడానికి ప్రభుత్వం గానీ, దాతలు గానీ ముందుకు రావాలని కోరుతున్నారు. వసతి గృహం చుట్టూ నివాసాలు ఉండటం వల్ల ప్రహరీని ఎత్తుగా ఏర్పాటుచేయడానికి నిధులు మంజూరు చేయాలని బాలికల వసతి గృహం వార్డెన్ సంగీత కోరుతున్నారు

ఆనందపురం బాలికల వసతి గృహం

సమావేశమైన పెన్షనర్లు

జంతర్ మంతర్ ధర్నాలో పాల్గొనాలి

ప్రజాశక్తి -కరాస: ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆగస్టు 6, 7, 8 తేదీల్లో జరిగే ధర్నాలో విశాఖ నుంచి ఎక్కువ మంది పాల్గొనాలని పెన్షనర్లు నిర్ణయించారు. ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (ఎపిఆర్‌పిఎ) విశాఖ జిల్లా కమిటీ సమావేశం శాంతినగర్ హమ్మీ భవనంలో కె.దీనబంధు అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా రాష్ట్ర సంఘం కోశాధికారి సత్యనారాయణరాజు మృతి పట్ల సంతాపం తెలిపి, ఆయన సేవలను కొనియాడారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి కె.సుధాకర్ మాట్లాడుతూ, ఎఐసిసి నిర్ణయాలు వివరించారు. జిల్లా అధ్యక్షుడు కె.దీనబంధు రాష్ట్ర కమిటీ వివరాలు తెలిపారు. అనంతరం కొత్తగా విజయం సాధించిన పార్లమెంట్ సభ్యులకు ఇపిఎస్ పెన్షనర్ల డిమాండ్లపై వినతిపత్రాలు సమర్పించాలని, ఆగస్టు 6, 7, 8 తేదీల్లో ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరిగే ధర్నాలో విశాఖ నుండి ఎక్కువ మంది పాల్గొనాలని, ఢిల్లీ వెళ్లేవారికి ఫండ్ కలెక్ట్ చేసి ఒక పక్క రైల్వే ఛార్జీ ఇవ్వటానికి నిర్ణయించారు. వెంటనే సమావేశంలో ఉన్న నాయకులు బాబూరావు, జి.సూర్యచంద్రరావు, జి.సూర్యప్రకాశరావు, కెవి.కుమార్ స్పందించి విరాళాలు అందజేశారు. విరాళాలిచ్చిన వారికి జిల్లా కమిటీ ధన్యవాదాలు తెలిపింది. ఎక్కువ సభ్యత్వం చేయించిన బాబాజీని సన్మానించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-వేపగుంట : పద్మనాభపురం సబ్‌స్టేషన్, బంటకాలనీ ఫీడర్‌పై కొత్త విద్యుత్ పైపులైన్ నిర్మాణ పనుల నిమిత్తం సోమవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఇఇ పోలాకి శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు బంటకాలనీ, మేఘాద్రిగెడ్డ కాలనీ, అప్పలనరసయ్య కాలనీ, వెంకటసాయి నగర్, రవినగర్ తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

ఉక్కు రిటైర్డ్ డిజిఎం శంకర్ దంపతులకు సన్మానం

ప్రజాశక్తి-ఉక్కునగరం : స్టీల్‌ప్లాంట్ రిటైర్డ్ డిజిఎం, తెలంగాణ ఉద్యోగుల సంక్షేమ సంఘం పూర్వ అధ్యక్షులు సిహెచ్.శంకర్, ఉమ దంపతులను ఉక్కు తెలంగాణ ఉద్యోగుల సంక్షేమ సంఘం సభ్యులు ఆదివారం ఉక్కునగరంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిహెచ్.శంకర్ మాట్లాడుతూ, అంకితభావమే మన లక్ష్యం కావాలన్నారు. తెలంగాణ ఉద్యోగుల సంక్షేమ సంఘం చేపడుతున్న కార్యక్రమాలు ప్రశంసనీయమని కొనియాడారు. సంఘం ప్రతినిధులు సంఘం బలోపేతానికి కృషిచేస్తూనే, మరిన్ని మంచి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సంఘం చీఫ్ అడ్వైజర్ ఎన్.వీరేశం మాట్లాడుతూ, విశాఖ ఉక్కు కర్మాగారంలో మన సంఘం ఆధ్వర్యాన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సంఘం అధ్యక్షులు ఎన్.కుమారస్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జి.ఆనంద్, ప్రతినిధులు ఎంకెవిఆర్ మోహనరావు, బి.వెంకటేశ్వర్లు, ఎన్.నర్సింగరావు, జి.మల్లేశం, టి.ప్రభాకర్, జె.శ్రవణ్‌కుమార్, వేణుగోపాల్, అర్జున్ కుమార్, బాలాజీ, శివాజీతో పాటు మహిళలు పాల్గొన్నారు.

శంకర్ దంపతులను సన్మానిస్తున్న
తెలంగాణ ఉద్యోగుల సంఘం నాయకులు

ఘనంగా జగ్గయ్యమ్మ వర్ధంతి

జగ్గయ్యమ్మ చిత్రపటానికి పూలమాల వేస్తున్న జగ్గునాయుడు తదితరులు

ప్రజాశక్తి- మువలగాడ : జివిఎంసి 63వ వార్డు పరిధి క్రాంతినగర్‌లో సిపిఎం ఏరియా కమిటీ ఆధ్వర్యాన శరగడం జగ్గయ్యమ్మ 5వ వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. ముందుగా జగ్గయ్యమ్మ చిత్రపటానికి సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి మరడాన జగ్గునాయుడు, సిఐటియు జిల్లా నాయకులు పి.వెంకటరెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. ఏరియా కార్యదర్శి పి.సూర్యనారాయణ (సురేష్) అధ్యక్షతన జరిగిన సభలో జగ్గునాయుడు మాట్లాడుతూ, జగ్గయ్యమ్మ ఎకెసి, ఆంధ్ర స్టీల్‌లో పనిచేసే సిఐటియులో చేరి కార్మిక సమస్యలపై అనేక పోరాటాలు చేశారని తెలిపారు. ఎకెసి యాజమాన్యం దుర్మార్గాలను ఎదిరించి పోరాడారని కొనియాడారు. ఎకెసి, ఆంధ్ర స్టీల్ కాలనీలో ఐద్వా సంఘం ఏర్పాటుచేసి స్థానిక సమస్యలపై పనిచేశారని చెప్పారు. క్రాంతినగర్‌లో ఇల్లు నిర్మించుకున్నాక ఇక్కడ ఐద్వాలో పనిచేస్తూ మహిళను ఐక్యంచేసి పేదలకు ఇళ్ల కోసం భూపోరాటంలో పాల్గొన్నారని గుర్తుచేశారు. ఏపనైనా పట్టుదలగా, నిజాయితీగా పనిచేశారని కొనియాడారు. ఆమె కుమారుడు, కోడళ్ని కూడా సిపిఎం చేర్పించారని తెలిపారు. క్రాంతినగర్ గ్రామ సమస్యలపై పనిచేశారని చెప్పారు. తుదిశ్వాస వరకు సిపిఎం సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేశారన్నారు. ఆమె ఆశయాల బాటలో నడిచినప్పుడే మన మిచ్చిన అసలైన నివాళి అని పేర్కొన్నారు.

సిఐటియు జిల్లా నాయకులు పి.వెంకటరెడ్డి మాట్లాడుతూ, జగ్గయ్యమ్మ ధన్యజీవి అన్నారు. కార్మిక, ప్రజా పోరాటాలు ఎప్పుడూ ఓడిపోవని చెప్పారు. ఈ వర్ధంతిసభలో సిపిఎం మల్కాపురం జోన్ కార్యదర్శి పి.పైడిరాజు, క్రాంతినగర్ గ్రామ అధ్యక్షులు కె.వరదేశినాయుడు, ఐద్వా క్రాంతినగర్ కమిటీ కార్యదర్శి వై.కల్యాణి, ఐద్వా రాష్ట్ర నాయకులు ఆర్.విమల, సిఐటియు మల్కాపురం జోన్ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మణమూర్తి, కెవిపిఎస్ జోన్ నాయకులు కె.పెంటారావు, భవన నిర్మాణ సంఘం నాయకులు డి.గోపాల్ సభలో ప్రసంగించారు. సిపిఎం జోన్ నాయకులు భాస్కరరావు ఆహ్వానం పలికారు. వినిసి బాలల కోలాటం చూపరులను ఆకట్టుకుంది.

జోరందుకున్న అభివృద్ధి పనులు

ప్రజాశక్తి-సీతమ్మధార: ఎన్నికల ముందు శంకుస్థాపన చేసిన అభివృద్ధి పనులు మళ్లీ జోరందుకున్నాయి. ఎన్నికల కోడ్ కారణంగా వార్డులో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను నిలిపేశారు. కోడ్ ముగియడంతో గతంలో జివిఎంసి మంజూరుచేసిన నిధులతో అభివృద్ధి పనులు మొదలయ్యాయి. జివిఎంసి 43వ వార్డులో రూ.39 లక్షలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. దీనిలో భాగంగా శ్రీనివాస్‌నగర్‌లోని దాడి రామమూర్తి కల్యాణమండపంపై అదనపు అంతస్తు నిర్మాణం జరుగుతుంది. పట్టణ ఆరోగ్య కేంద్రానికి మొదటి అంతస్తును సచివాలయానికి కేటాయించడంతో పొదుపు సంఘాల సమావేశాలకు, ఇతర కార్యక్రమాలకు ఇబ్బంది ఎదురవుతుంది. దీంతో వార్డు కార్పొరేటర్ ఉషశ్రీ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అదనపు అంతస్తు నిర్మాణం కోసం రూ.19 లక్షలు మంజూరు చేశారు. ఈ భవనం పనులు ప్రస్తుతం జోరుగా సాగుతున్నాయి. స్థానిక 80 అడుగుల రోడ్డు నుంచి శ్రీనివాసనగర్‌కు వెళ్లే మార్గంలో బెల్లం రాములమ్మ వీధిలో ఉన్న పాత కల్వర్టు అడుగు భాగంలో ఉన్న గోడ కూలిపోయింది. దీంతో కల్వర్టు బలహీనమైంది. వాహనాల రాకపోకలు సమయంలో కూలిపోయే అవకాశముందని స్థానికులు కార్పొరేటర్ ఉషశ్రీ దృష్టికి తీసుకెళ్లారు. స్థానికుల వినతి మేరకు ఉషశ్రీ కొత్త కల్వర్టు నిర్మాణం కోసం రూ.20 లక్షలు మంజూరు చేయించారు. ఈ నిధులతో పాత కల్వర్టును తొలగించి దాని స్థానంలో బాక్స్ కల్వర్టును నిర్మిస్తున్నారు. పాత దానికంటే మరింత ఎత్తు వెడల్పుతో బాక్స్ కల్వర్టు నిర్మిస్తున్నట్లు ఉషశ్రీ తెలిపారు. వాహనాల రాకపోకలకు, వర్షాలు పడేటప్పుడు వరద నీరు పోవడానికి వీలుగా కల్వర్టును పెంచినట్లు తెలిపారు.

43వ వార్డులో అదనపు అంతస్తు నిర్మాణం

గిరి ప్రదక్షిణకు ఏర్పాట్లు

ప్రజాశక్తి-సీతమ్మధార : గురు పౌర్ణమిని పురస్కరించుకొని ప్రారంభం కానున్న గిరి ప్రదక్షిణ కోసం జివిఎంసి ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తోంది. గిరిప్రదక్షిణ చేసే భక్తుల సౌకర్యార్థం వారు నడిచే రహదారులను బాగు చేస్తున్నారు. స్టేడియం వెనుక వైపు గల రహదారులను శుభ్రపరుస్తున్నారు. రోడ్డుకిరువైపులా పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేశారు. 45వ వార్డులోని సాలిగ్రామపురం, వరాహగిరి కాలనీ, సత్యసాయినగర్, సమ్మగిరి కాలనీ, కొండవాలు ప్రాంతాల్లో దారి పొడవునా రహదారిని వెడల్పు చేశారు. జివిఎంసి జోన్ ఎఎంహెచ్ఒ డాక్టర్ సునీల్, వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్, సూపర్‌వైజర్ లీలా ప్రసాదం దగ్గరుండి పనులను పర్యవేక్షిస్తున్నారు.

పడిపోయిన చెట్టు

ప్రజాశక్తి-సీతమ్మధార : ద్వారకానగర్‌లోని పౌర గ్రంథాలయం వద్ద చెట్టు పడిపోవడంతో ఒక్కసారిగా విద్యార్థులు ఉలిక్కిపడ్డారు. విద్యుత్ వైర్లపై చెట్టు పడిపోవడంతో తీగలు కిందకు వేలాడడంతో వాహనదారులు, విద్యార్థులు పరుగులెత్తారు. ఎటువంటి ప్రమాదం జరగక పోవడంతో విద్యార్థులు ఊపిరి పీల్చుకున్నారు.

'నీట్' లీకేజీపై చంద్రబాబు, పవన్, జగన్ మౌనం వీడాలి

ప్రజాశక్తి-మాధవధార : నీట్-2024 ప్రవేశ పరీక్ష పత్రం లీకేజీపై చంద్రబాబు, పవన్, జగన్ మౌనం వీడాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్‌మెంట్ ఛైర్మన్ మూల వెంకటరావు కోరారు. రాష్ట్రంలో 39 వేల మంది నీట్ పరీక్ష రాసిన విద్యార్థుల భవిష్యత్తు ఆగమ్యగోచరంగా మారిన స్థితిలో చంద్రబాబు, పవన్, జగన్ మౌనం వహించడం బాధాకరమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ వన్ నేషన్ - వన్ ఎగ్జామ్ విఫల ప్రయోగంగా మారిందని విమర్శించారు. భారతదేశం వంటి అతిపెద్ద దేశంలో ఈ విధానం ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదని పేర్కొన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి నీట్‌ను ఎత్తివేయాలని, ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం పరీక్షలు నిర్వహించుకునేలా ఏర్పాటుచేయాలని కోరారు. నీట్ వల్ల సామాజిక న్యాయానికి, అభ్యర్థులకు, పేదలకు, గ్రామీణ విద్యార్థులకు నష్టం కలుగుతుందని వివరించారు. దేశంలో రాహుల్ గాంధీ, రాష్ట్రంలో పిసిసి అధ్యక్షులు షర్మిలారెడ్డి మాత్రమే నీట్ పరీక్ష పత్రం లీకేజీపై ఆందోళన చేస్తున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మాజీ ముఖ్యమంత్రి స్పందించి రాష్ట్ర విద్యార్థులకు ధైర్యం కల్పించాలని కోరారు.

కంపుకొడుతున్న కె.కోటపాడు

- ఎక్కడికక్కడ చెత్త కుప్పలు దర్శనం
- పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి- కె.కోటపాడు

మండల కేంద్రం కె.కోటపాడు కంపు కొడుతోంది. గ్రామంలో పారిశుధ్యం నిర్వహణ అధ్వానంగా తయారైంది. ఎక్కడపడితే అక్కడ చెత్తకుప్పలు దర్శనమిస్తుంటాయి. వారానికి ఒక్కసారైనా ఈ చెత్తకుప్పలను తొలగించకపోవడంతో దుర్గంధంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీలో తగినంత మంది స్వీపర్లు లేకపోవడం, ఉన్న వారికి కూడా సకాలంలో జీతాలు ఇవ్వకపోవడంతో ఈ పరిస్థితి దాపురించింది. వేసవికాలంలో ఉదయాన్నే రోడ్లపై ఉన్న చెత్తను చిన్నచిన్న కుప్పలుగా ఉంచి ఎక్కడకక్కడే తగులు పెట్టేవారు. ప్రస్తుతం వర్షాలు సీజను ప్రారంభం కావడం చెత్తను కాల్చి వేయటానికి అవకాశం కుదరకపోవడంతో రోజుల తరబడి చెత్తకుప్పలు పేరుకు పోతున్నాయి. మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది ఆ చెత్తకుప్పల పక్క నుండే ప్రతిరోజు విధులకు వెళుతున్నా., వారికి కనిపించకపోవడం శోచనీయం. ప్రధానంగా గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాల వద్ద, జూనియర్ కాలేజీ, హైస్కూలు, గ్రామీణ ఆరోగ్య కేంద్రాల ఆవరణలోనూ భారీగా ఈ చెత్త కప్పలు పేరుకుపోయి ఉన్నాయి. వాటిల్లో పందులు, కుక్కలు స్వైర విహారం చేస్తుండటంతో వాటి నుండి వచ్చే దుర్వాసనకు విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం 'స్టాప్ డయేరియా' అనే కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించినా అవి ప్రకటనలకే పరిమితమయ్యాయి. ఇటీవల ఎంపీడీవో పట్నాయక్, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్యశాఖ, గ్రామీణ తాగునీటి శాఖ అధికారులు, సచివాలయ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి వర్షాకాలంలో పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలను అప్రమత్తం చేయాలని పలు సూచనలు చేశారు. డెంగ్యూ, మలేరియా, డయేరియా తదితర వ్యాధులు రాకుండా గ్రామాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని ఆ సమావేశంలో కోరారు. కాని కె.కోటపాడులో వారి కళ్ల ముందే అపారిశుధ్యం దర్శనమిస్తున్నా పట్టించుకునే నాథుడు కనిపించలేదు. ఇప్పటికైనా మండలస్థాయి అధికారులు కె.కోటపాడు వీధులను సందర్శించి తక్షణమే ఆ చెత్త కుప్పలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

గ్రామీణ ఆరోగ్య కేంద్రం వద్ద రోడ్డుపై పేరుకుపోయిన చెత్త

ఘనంగా నూకాంబిక అమ్మవారి ఘటాల ఉత్సవం

ప్రజాశక్తి-అనకాపల్లి

అనకాపల్లి వన్ వే ట్రాఫిక్ డౌన్‌లో నెయ్యల వీధి, శ్రీనూకాంబిక అమ్మవారి విధి పండగ మహోత్సవ సందర్భంగా 108 ఘటాలతో సాంస్కృతిక కార్యక్రమాలతో నూకాంబిక అమ్మవారికి ఎంతో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి, మొక్కులు తీర్చుకున్నారు. అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ, టిడిపి బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మళ్ల సురేంద్ర ఇందులో పాల్గొని నూకాంబిక అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఘట్టాలు ఊరేగింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ నెయ్యిల వీధిలో గత 16 సంవత్సరాల నుండి ఎంతో ఐక్యతగా అమ్మవారి మొక్కులు తీర్చుకోవడం, సంతోషం కలిగించిందన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి రాము, ఎండపల్లి శేఖర్, అనకాపల్లి మోహన్, ఎల్లపు శ్రీనివాసరావు, బుద్ధ జోగి నాయుడు, నంద్యాల గణేష్, భాను చంద్ర, మళ్ల గణేష్, అధిక స్థాయిలో నెయ్యిల వీధి ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.

100 శాతం పింఛన్ల పంపిణీ జరగాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ

ప్రజాశక్తి-అనకాపల్లి

అనకాపల్లి నియోజకవర్గంలో వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు పింఛన్లు 100శాతం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆదేశించారు. స్థానిక రింగ్ రోడ్‌లోని జనసేన పార్టీ కార్యాలయంలో ఆదివారం మూడు పార్టీల నాయకులు, అధికారులతో మాజీ శాసనసభ్యులు పీల గోవింద సత్యనారాయణతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీపై జోనల్ కమిషనర్‌తో చర్చించారు.

పండగలా పింఛన్ల పంపిణీ

ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు పెంచిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను పండుగ వాతావరణంలో లబ్ధిదారులకు అందజేయనున్నట్లు టీడీపీ, జనసేన నాయకులు బొడ్డేడ మురళి, సూరిశెట్టి రాముడు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకష్ణ ఆదేశాల మేరకు ఆదివారం వార్డు పరిధిలోని చినరామస్వామి కోవెల వీధి, మొండెగూడెం, బాజాం గారి వీధి దేవుడు తోట ప్రాంతాల్లో పింఛనుదారులను కలుసుకొని పెంచిన పెన్షన్ల పంపిణీపై లబ్ధిదారులతో మాట్లాడారు. కార్యక్రమంలో జనసేన నాయకులు సూరిశెట్టి శివ, తెలుగుదేశం పార్టీ నాయకులు దొడ్డి సూరప్పారావు, అందె అశోక్ పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ వీడ్కోలు సత్కారం

పన్నీరు కొండలరావు, వెంకటలక్ష్మి దంపతులను సత్కరిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి- అనకాపల్లి

విశాఖ డెయిరీలో సుమారు 35 ఏళ్ల పాటు సీనియర్ డ్రైవర్‌గా పనిచేసిన పన్నీరు కొండలరావు ఉద్యోగ విరమణ చేసిన సందర్భంగా ఆదివారం ఆయన్ను ఘనంగా సత్కరించారు. విశాఖ డెయిరీ సిబ్బందితోపాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, వేణుగోపాల స్వామి ఆలయ కమిటీ సభ్యులు, ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొని ఆయనకు ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కొండలరావు కార్యదీక్షత, సామాజిక సేవ కార్యక్రమాలు, రాజకీయంగా ఎదిగిన తీరును పలువురు ప్రశంసించారు. కార్యక్రమంలో ఏపీఐడబ్ల్యుఏ మాజీ చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, ఎంపిపి గొర్లి సూరిబాబు, విశాఖ డెయిరీ డైరెక్టర్ మలసాల రమణరావు, అన్నపూర్ణ పిఏసిఎస్ మాజీ అధ్యక్షులు కర్రి వెంకట సన్యాసినాయుడు (బాబి), నడిపల్లి గణేశ్వరరావు, న్యాయవాది హర శ్రీనివాసరావు, పడాల గణపతి, తుమ్మపాల సర్పంచ్ తట్ట పెంటయ్య నాయుడు, తుమ్మపాల పాల సంఘం అధ్యక్షులు చదరం కాశి విశ్వేశ్వరరావు, వేణుగోపాలస్వామి ఆలయ కమిటీ సభ్యులు బోను బాబు, అజయ్, నరసింగరావు, పల్లేల గణేష్, బుదిరెడ్డి సూరిబాబు, గొంతిన శ్రీనివాసరావు, శిరసాల నాగు, గొంతిన రమణ, ఎరుబండి సత్యనారాయణ, వియ్యపు చంటి, మార్సూరు తులసి రావు, పలువురు ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు పాల్గొన్నారు.

ఒబిలి శ్రీనివాసరావుకు...

దేవరాపల్లి : దేవరాపల్లి గ్రంథాలయాధికారిగా పనిచేస్తూ జూన్ 30న ఆదివారం ఉద్యోగ విరమణ చేసిన ఒబిలి శ్రీనివాసరావు దంపతులను జిల్లా గ్రంథాలయ ఉద్యోగుల ఆధ్వర్యాన ఘనంగా సత్కరించారు. 31 సంవత్సరాల పాటు గ్రంథాలయాధికారిగా విశేష సేవలందించిన శ్రీనివాసరావు అభినందన సభ గ్రంథాలయ ఆవరణలో ఆదివారం నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారులు, జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు, గ్రామ పెద్దలు, గ్రంథాలయ పాఠకుల మధ్య పూలమాలలు, సాలువలతో సత్కరించారు. గ్రంథాలయ అధికారిగా ఓ.శ్రీనివాసరావు చేసిన సేవలను, విధి నిర్వహణలో అంకితభావాన్ని మండల విద్యాశాఖ అధికారులు పడాల దాసు, వి.ఉషారాణి కొనియాడారు. మాజీ ఎంపిపి కిలపర్తి రాజేశ్వరి, స్థానిక వ్యాపార వేత్త ఎల్లేటి కరుణాకర్ రావు, గ్రామ సర్పంచ్ పెంటమ్మ, గ్రంథాలయ అభివృద్ధికి శ్రీనివాస రావు చేసిన సేవలను ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో గుల్లిపల్లి సన్యాసినాయుడు, మురళీ, సిపిఎం నాయకులు డి.వెంకన్న, గండిపడాల అప్పలరాజు, ఎల్‌ఐసి రమణ, అల్లు మూర్తి, ఇన్చార్జి గ్రంథపాలకురాలు ఎం.పద్మావతి, గ్రంథాలయ ఉద్యోగులు వి.ఆనంద్, పివి.నూకరాజు, వి.అజయ్ కుమార్, పివి.రమణ, బి.సూర్యకళ, వికె.శిరీష, జోగేశ్వరి, జి.తిరుమలకుమారి, వెంకటేశ్వర్లు, నరసింహం, మహేష్, లక్ష్మణరావు, పైడిరాజు, శకుంతల, గోవింద్ మల్లికార్జున, సుబ్బారావు సందీప్, ప్రభాకర్, సత్తిబాబు, కాటపల్లి సన్యాసిరావు, మంగ, కాశీపురం సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు కొట్టాన రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఒబిలి శ్రీనివాసరావు దంపతులను సత్కరిస్తున్న దృశ్యం

కెల్లర్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న అసోసియేషన్ నేతలు

హెలెన్ కెల్లర్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

ప్రజాశక్తి-అనకాపల్లి

హెలెన్ కెల్లర్‌ను ఆదర్శంగా తీసుకోవాలని పలువురు వక్తలు అన్నారు. స్థానిక కోడిగంటి గోవిందరావు భవనంలో ఆదివారం హెలెన్ కెల్లర్ 144వ జయంతి నిర్వహించారు. విజువల్లీ ఛాలెంజ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు కొర్రప్రోలు వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ అతి చిన్న వయస్సులో భయంకర స్కార్లెట్ వ్యాధి కారణంగా వినికిడి, దృష్టిని కోల్పోయి మాట్లాడలేని స్థితి నుంచి ప్రపంచానికి మార్గదర్శకంగా హెలెన్ కెల్లర్ ఎదిగారని పేర్కొన్నారు. ఆయన జీవిత గాధ ఈనాటి యువతరానికి ఎంతో స్ఫూర్తినిస్తుందన్నారు. అనంతరం స్థానిక అంధులు, బధిరులు, వికలాంగులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రా బ్యాంకు రిటైర్ట్ సీనియర్ జనరల్ మేనేజర్ భాస్కర్ పట్నాయక్, విజువల్లీ చాలెంజ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ బమ్మిడి రమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి పి పోతురాజు, కోశాధికారి కె.వి రమణ, ఉత్తరాంధ్ర ఏపీ ఫెడరేషన్ ఫర్ ద బ్లైండ్ అధ్యక్షులు ఎస్ అర్జున్ రావు, మామిడిపాలెం ప్రధానోపాధ్యాయులు హెచ్‌బి శ్రీధర్, సంఘ సభ్యులు 100 మంది పాల్గొన్నారు.

నేడు డయేరియా నియంత్రణపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి -అనకాపల్లి

ప్రభుత్వం చేపట్టిన స్టాప్ డయేరియా కార్యక్రమంలో భాగంగా సోమవారం డయేరియా నియంత్రణపై అవగాహన ర్యాలీ నిర్వహించినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బాలాజీ తెలిపారు. ఉదయం 10 గంటలకు ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రి నుంచి ఈ ర్యాలీ ప్రారంభమై నెహ్రూ చౌక్ జంక్షన్‌కు చేరుకుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది పాల్గొంటారని వెల్లడించారు.

అనారోగ్యంతో బాధపడుతున్న స్నేహితునికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - పరవాడ

మండలంలోని కలపాక పంచాయతీ పెద్ద స్వయంవరం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న ఇందల ప్రకాశరావుకు తనతో పరవాడ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1992 -93లో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆర్థిక సాయం అందజేశారు. ప్రకాశరావు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న వారు ఆదివారం ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించి, మనోధైర్యం చెప్పారు. వైద్య ఖర్చుల నిమిత్తం రూ.32 వేలు సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వెన్నెలపాలెం ఉప సర్పంచ్ వెన్నెల సన్యాసిరావు, కలపాక మాజీ ఎంపీటీసీ ఎస్.వెంకునాయుడు, జివన్ నాయుడు, గండి లోకేష్, ఎం.ఆనంద్, ఎం.రాజు, బొండా భరత్, ఏడుకొండలు, జివిఎల్.నారాయణ తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

రాజ్యాంగం, లౌకికతత్వం అవసరం

ప్రజాశక్తి-అనకాపల్లి

రాజ్యాంగం, లౌకిక భావజాలమే భారతదేశానికి అవసరమని కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ ఐఆర్.గంగాధర్ అన్నారు. అనకాపల్లి రైల్వే స్టేషన్ రోడ్‌లో గల కాంగ్రెస్ ఎన్నికల కార్యాలయంలో ఆదివారం జరిగిన అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని మార్చేస్తామని విర్రవీగిన బిజెపి మతోన్మాదులకు ఇటీవల జరిగిన ఎన్నికల్లో దేశ ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని తెలిపారు. దేశంలో మతం, రాముడు పేరుతో రాజకీయాలు చేయడానికి ప్రయత్నించిన బిజెపికి అయోధ్యలోనే పరాభవం తప్పలేదని గుర్తు చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం బలహీనంగా ఉందని, ఈ పరిస్థితుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రధాని మోడీ మెడలు వంచి రాష్ట్రానికి ప్రత్యేక హోదాతో పాటు విభజన హామీలు అమలుపరిచే విధంగా కృషి చేయాలని కోరారు. లేకుంటే రాష్ట్ర ప్రజలు కూటమిని క్షమించరని, తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. దేశభక్తి, సేవభావం, సెక్యులర్ భావజాలం ఉన్న వ్యక్తులే కాంగ్రెస్ పార్టీలో అగ్రస్థానానికి చేరుకుంటారని తెలిపారు. సంస్థాగతంగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయటానికి రాష్ట్రంలో ఉన్న అన్ని కాంగ్రెస్ కమిటీలను రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రద్దు చేసినట్టు చెప్పారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో ప్రతి కార్యకర్త సైనికుల్లె పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు దాసరి సంతోష్, సనేడ గజాలు, యగ్గాడ భాస్కరరావు, కొల్లి సత్యారావు, వి.రాంప్రసాద్, పీలా జగ్గప్పారావు, ఏడువాకల దేవుడమ్మ, బెజవాడ గోవింద్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కాంగ్రెస్ నియోజకవర్గం ఇన్‌ఛార్జి ఐఆర్.గంగాధర్

ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న అధ్యక్షులు తదితరులు

పాల సొసైటీ అధ్యక్షునిగా కాశీ ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి -అనకాపల్లి

అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, టిడిపి అనకాపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ పీలా గోవింద సత్యనారాయణ సహాయ సహకారాలతో ఆదివారం తుమ్మపాల పాల సొసైటీ అధ్యక్షులుగా చదరం కాశీ విశ్వేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం, బిజెపి, జనసేన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని చదరం కాశీ విశ్వేశ్వరరావుకి పూలదండలు, బొకేలు, దుస్సాలువలు వేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో తుమ్మపాల మాజీ సర్పంచ్ కర్రి వెంకట సన్యాసినాయుడు (బాబి), కొణతాల శ్రీనివాసరావు, ఎంపిటీసీ సభ్యుడు చదరం నాగేశ్వరరావు, దొడ్డి సత్య అప్పారావు, నడిపల్లి గణేశ్వరరావు, రాపేటి రామ్‌కుమార్, పీలా విశ్వేశ్వరరావు, ఆడారి గోవిందరావు, చదరం నరసింగరావు, నడిపల్లి బోసు బాబు, బొడ్డపాటి రాజారావు, కోయిలాడ ఆదినారాయణ, సందిన సునీల్, చదరం రమణ, పీలా తాత నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వర్షంతో సీలేరు సంతకు అంతరాయం

ప్రజాశక్తి -సీలేరు : వర్షం కారణంగా ఆదివారం సీలేరు వారపు సంతకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. జీకే వీధి మండలం సీలేరులో ఆదివారం ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు వర్షం కురిసింది. దీంతో దూర ప్రాంతాల నుంచి గిరిజనులు వారపు సంతకు రావడానికి అనేక ఇబ్బందులు పడ్డారు. వర్షం కారణంగా సంతలో వ్యాపారాలు ఆశించిన స్థాయిలో జరగలేదు. సీలేరు పరిసర ప్రాంతాల నుంచి గిరిజనులు తీసుకొచ్చిన కూరగాయలు విక్రయించేందుకు నానా అవస్థలు పడ్డారు. కూనవరం, ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు, వివిధ ప్రాంతాల నుంచి కూరగాయలు సీలేరు సంతకు తీసుకొచ్చారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వర్షం తెరిపివ్వకుండా కురవడంతో ప్రజలు సరుకులు కొనుగోలు చేయడం వీలుకాలేదు. దీంతో వ్యాపారాలు డీలపడ్డాయి. వారపు సంత బోసిపోయింది.

కల్వర్టుకు మరమ్మతులు

ప్రజాశక్తి- అనకాపల్లి

జీవీఎంసీ 84వ వార్డు పరిధిలో లక్ష్మీనారాయణ నగర్ నుండి గొల్లవీధి, పిళ్లావారి వీధికి వెళ్లే మార్గంలో కల్వర్టు శిథిలావస్థకు చేరుకోవడంతో ఆదివారం మరమ్మతులు చేపట్టారు. కల్వర్టు శిథిల విషయమై టిడిపి నాయకులు జివిఎంసి 84వ వార్డు టిడిపి ఇన్చార్జ్ మాదంశెట్టి నీలబాబు దృష్టికి తీసుకొచ్చారు. దీంతో కార్పొరేటర్ చిన్నతల్లి స్పందించి జీవీఎంసీ కమిషనర్‌తో మాట్లాడి కల్వర్టుపై పలకలు వేయించి ఎవరికి ఇబ్బంది లేకుండా చేయాలని కోరారు. ఇంజనీరింగ్ అధికారులు జెసిబిని పంపించారని దగ్గర ఉండి పనులను పరివేక్షించామని కల్వర్టుపై సిమెంట్ దిమ్మలు వేసి ప్రజల సౌకర్యం ఉంచామని నీలబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కప్పిలి జగన్, పిల్లా తారకేశ్, కొణతాల అప్పారావు, కాండ్రేగుల జగదీష్, లగుడు రాజేష్, కప్పిలి వెంకటేష్, కసిరెడ్డి మురళి, కామిరెడ్డి భారత్, సచివాలయ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

కల్వర్టుకు మరమ్మతులు చేస్తున్న దృశ్యం

నాక్ అక్రిడిటేషన్‌కు కృషి

ప్రజాశక్తి-అనకాపల్లి

స్థానిక ఏఎంఎఎల్ కళాశాలకు నాక్ అక్రిడిటేషన్ వచ్చేందుకు అన్ని విధాల కృషి చేయనున్నట్టు ఆ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. స్థానిక జార్జి క్లబ్లో ఆదివారం సంఘ అధ్యక్షులు బొడ్డేడ అప్పారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ కళాశాలను త్వరలో జాతీయ అక్రిడిటేషన్ బృందం సందర్శించనున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో చదివి ఉన్నత స్థానాల్లో ఉన్న వారితోపాటు అధిక సంఖ్యలో పూర్వ విద్యార్థులను త్వరలో జరగబోయే సర్వసభ్య సమావేశానికి ఆహ్వానించనున్నట్టు పేర్కొన్నారు. ఇప్పటికే తమ సంఘం ఆధ్వర్యంలో కళాశాలకు సోలార్ ప్లాంటు, డైనింగ్ హాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. సమావేశంలో ప్రిన్సిపల్ డాక్టర్ జయబాబు, సూపరింటెండెంట్ అనురాధ, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ కెఎస్ నాయుడు, సంఘ కార్యదర్శి కృష్ణంరాజు, కోశాధికారి జగదీశ్వరరావు, జార్జి క్లబ్ కార్యదర్శి బుద్ధ కాశీవిశ్వేశ్వరరావు, రిటైర్డ్ ప్రిన్సిపల్ దుద్దు శ్రీనివాసరావు, డాక్టర్ ఎస్ నూకరాజు, విశ్రాంత క్రీడా అధికారి కెఎన్‌వి సత్యనారాయణ, రాజేశ్వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చెర్లోపాలెం పాల సంఘం అధ్యక్షునిగా మాణిక్యం

పాల సంఘం నూతన డైరెక్టర్లు, అధ్యక్షులు మాణిక్యం, సభ్యులు

ప్రజాశక్తి- మునగపాక

మండలంలోని చెర్లోపాలెం విశాఖ డెయిరీ పాల సంఘం అధ్యక్షునిగా జనసేన పార్టీకి చెందిన అప్పికొండ మాణిక్యం ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆదివారం జరిగిన సంఘ సమావేశంలో సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డైరెక్టర్లుగా అప్పికొండ వరలక్ష్మి, కాయలు చిన్నమ్మలు, పి.అప్పలకొండ, డి అప్పలరాజు, కె.చిన్న రమణ, కాండ్రేగుల చిన్న వెంకటి, అప్పికొండ అప్పలరాజు, డి.రమణమ్మ, బోడా నూకరాజు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన పాల సంఘం అధ్యక్షులు అప్పికొండ మాణిక్యాన్ని స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాయలు ప్రకాష్, కాయల శ్రీనివాసరావు, డి వెంకటరమణ, కిలాడి సూరిబాబు పాల్గొన్నారు.

టూరిజం ప్రాంతాలు మరింత అభివృద్ధి

రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి దుర్గేష్

బోటులో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి దుర్గేష్

ప్రజాశక్తి -దేవీపట్నం : రాష్ట్రంలోని టూరిజం ప్రాంతాలను మరింత అభివృద్ధి చేస్తామని ఎపి పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. మండలంలోని పోచమ్మ గండి వద్ద పాపికొండల పర్యటన బోట్లను ఆదివారం సాయంత్రం ఆయన పరిశీలించారు. పాపి కొండలు వెళ్లి వచ్చిన పర్యాటకులతో మాట్లాడి బోటులో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఫిట్‌నెస్ లేని బోటుపై ఆరా తీశారు. అధికారులతో కలిసి నది పరీవాహక ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం గండి పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యాటక శాఖ అధికారులు, ప్రయివేట్ బోటు యజమానులతో చర్చించి టూరిజాన్ని మరింత పెంచుతామని చెప్పారు. నదిపై పాపికొండలు పర్యటన చేసే వాళ్లకు అవసరమైన అన్ని సేవలను అందుబాటులో ఉంచుతామని పేర్కొన్నారు. బోటు పాయింట్ వద్ద కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, పర్యాటకులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని తెలిపారు. పోలవరం ప్రాజెక్టును సందర్శించేలా చర్యలు తీసుకుంటామన్నారు. రంపచోడవరం పర్యాటక ప్రాంతాల్లో గుడిసె, పాపికొండల విహార యాత్రను మరింత అభివృద్ధి చేస్తామని, పర్యాటకులు రద్దీ పెరిగితే బోట్లను పెంచుతామని చెప్పారు. ఏజెన్సీ ప్రాంతంలో పుష్ప సినిమా షూటింగ్ స్పాట్‌లను పర్యాటకులను ఆకర్షించేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

నేటి పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యేలు

ప్రజాశక్తి- పరవాడ

జూలై 1న సోమవారం సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటి పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్‌బాబు పాల్గొంటున్నట్లు ఎన్‌డిఏ కూటమి కార్యాలయం ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొంది. సోమవారం ఉదయం 6 గంటలకు జీవీఎంసీ 93వ వార్డులోనూ, 6.30 గంటలకు 94వ వార్డులో, 7 గంటలకు 95వ వార్డులో, 7.30 గంటలకు 97వ వార్డులో, 8 గంటలకు 96వ వార్డులో, 8.15 గంటలకు పెందుర్తి మండలం సరిపల్లి గ్రామంలో, 8.30 గంటలకు రాంపురం గ్రామంలో, 9 గంటలకు సబ్బవరం మండలం సబ్బవరం గ్రామంలో, 9.30 గంటలకు అసకపల్లి గ్రామంలో, 10 గంటలకు పరవాడ మండలం పరవాడ గ్రామంలో, 10.30 గంటలకు జీవీఎంసీ 79వ వార్డు దేశ పాత్రునిపాలెంలో పింఛన్ల పంపిణీలో పాల్గొంటారని వెల్లడించారు.

యలమంచిలి : సోమవారం జరిగే పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ పాల్గొంటారని పట్టణ తెలుగు దేశం అధ్యక్షులు గొర్లె నానాజీ, జనసేన అధ్యక్షులు బొద్దపు శ్రీను ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు 4వ వార్డు పాతవీధి సుబ్రమణ్యస్వామి గుడి దగ్గర, మధ్యాహ్నం 2 గంటలకు గొల్లకొండ సమీపంలోనూ లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేస్తారని వారు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

మొక్కల పంపిణీ

ప్రజాశక్తి - యలమంచిలి

స్థానిక కూరగాయల వ్యాపారి శ్రీనివాస బుజ్జి ఆధ్వర్యాన ఫారెస్టు రేంజ్ ఆఫీసు ఎదురుగా ఆదివారం మొక్కల పంపిణీ చేశారు. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎంపీ పప్పల చలపతిరావు పలువురికి మొక్కలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏటా మొక్కుబడిగా సాగించే ఫారెస్టు డిపార్టుమెంటు వనమహోత్సవ కార్యక్రమాన్ని తలదన్నే రీతిలో చేపట్టిన మొక్కల పంపిణీ కార్యక్రమం ఆదర్శంగా నిలుస్తుందని చెప్పారు. తూర్పుగోదావరి జిల్లా తేటగుంట సమీపంలోని స్వచ్ఛందసేవా సంస్థ 'అఖిల హరిత సంకల్పం' నేతృత్వంలో యలమంచిలిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కడియం నుండి తెచ్చిన 1000 మొక్కల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. మట్టి, మొక్క మనిషికి జీవనాధారం అన్న నినాదంతో భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని హరిత సంకల్పం నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం నియోజకవర్గం ఇన్‌ఛార్జి ప్రగడ నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు నానాజీ, సాంబ, జనసేన నాయకులు బొద్దపు శ్రీను, ఎంపిపి బోదెపు గోవింద్, బొద్దపు ఎర్రయ్యదొర, హరిత సంకల్పం అధ్యక్షులు నరహరశెట్టి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు పంపిణీ చేస్తున్న మాజీ ఎంపీ చలపతిరావు

పాడైన రోడ్లతో పరేషాన్!

● పెద్దగోతుల్లో నీరు నిలవడంతో ఇబ్బందులు

● ప్రమాదాలు జరుగుతున్నా పట్టని అధికారులు

ప్రజాశక్తి -గొలుగొండ: మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే తారురోడ్లుపై గోతులు ఏర్పడడంతో కొద్దిపాటి వర్షం కురిసినా, నీరు చేరి చెరువులు తలపిస్తూ ప్రమాద భరితంగా మారుతున్నాయనే ఆందోళన వ్యక్తమౌతోంది. నర్సీపట్నం ఏలేశ్వరం బిటిరోడ్‌లో కృష్ణదేవి పేట వద్ద గోతులు ఏర్పడిన ప్రమాదాలను ఆహ్వానించేదిగా ఉందని స్థానికులతోపాటు వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. ఇక్కడ ఏ మాత్రం వర్షం కురిసినా, పై ప్రాంతం నుంచి వచ్చిన వర్షపు నీరంతా అక్కడ ఉన్న కల్వర్ట్ నుండి వెళ్లడానికి అవకాశం లేకపోవడంతో రోడ్డుపైన నిలిచిపోయి చెరువును తలపిస్తున్నది. దీంతో

గోతులమయంగా చోద్యం, బాలారం రోడ్డు

వర్షం కురిసినప్పుడు ద్విచక్రవాహనదారులు, ఆటోలు ప్రయాణం చేసే సమయంలో గోతులు కనపడక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు పలుమార్లు ఈ ప్రాంతంలో ప్రమాదాలు కూడా చోటుచేసుకున్నాయి. ఇక్కడ ఉన్న కల్వర్టును వెంటనే మరమ్మతులు చేసి నీరు దిగువ ప్రాంతంలో ఉన్న చెరువులోనికి పోయే విధంగా చర్యలు చేపట్టాలని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు.

అలాగే నర్సీపట్నం, కెడిపేట బిటి రోడ్డులో చోద్యం జంక్షన్ నుండి బాలారం వెళ్లే రహదారి పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. చోద్యం గ్రామం వద్ద రోడ్డుపై పెద్ద గోతులు ఏర్పడడంతో, చిన్నపాటి వర్షం కురిసినా, వర్షపు నీరుతో గోతులు నిండిపోయి రోడ్డులో గోతులు ఎక్కడ ఉన్నాయో, ఎంత పెద్దగోతులున్నాయో తెలియని పరిస్థితి ఉంది. చోద్యం ప్రధాన జంక్షన్ కావడంతో ఇక్కడ నిత్యం అనేక వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. . రోడ్డునిండా గోతులు కావడం, వాటిల్లో నీరు చేరడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు . వర్షం కురిసినప్పుడుగానీ, చీకట్లో కాని ప్రయాణం చేయవలసి వస్తే కచ్చితంగా గోతుల్లో పడి, ప్రమాదం బారిన పడకతప్పని పరిస్థితి ఇక్కడ ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, ముందుగా రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టడంతోపాటు, రహదారుల్లోని భారీ గోతులను తక్షణం పూడ్చేయడం ద్వారా ప్రమాదాలకు ఆస్కారం లేకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

కృష్ణదేవిపేట వద్ద చెరువును తలపిస్తున్న ప్రధాన రోడ్డు

ఇప్పటివరకు రోడ్ల నిర్వహణపై ఉన్న నిర్లక్ష్యాన్ని అధికారులు, నేతలు విడనాడి, ప్రజలకు రవాణాయోగ్యంగా రోడ్లను తీర్చిదిద్దాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

తక్షణం మరమ్మతులు చేపట్టాలి

అనకాపల్లి, కెడి,పేట రోడ్డులో గొలుగొండ, లింగంపేట, కెడిపేటల వద్ద రోడ్డులో ఏర్పడిన గోతులు ప్రమాద భరితంగా ఉన్నాయి. వాటికి తక్షణ మరమ్మతులు చేపట్టాలి. కెడిపేట వద్ద మరమ్మతుకు గురై, వర్షపునీరు నిలిచి పోవడంతో ఇబ్బంది కరంగా మారిన కల్వర్టు వద్దనీరు మళ్లింపు చర్యలు చేపట్టాలి. రోడ్డుపక్కనున్న నివాసితులు కాలువలను పూడ్చేయడం వల్ల తలెత్తే సమస్యను పరిష్కరించాలి.

- మేకా భాస్కరరావు, సిపిఐ మండల కార్యదర్శి.

మత్స్యకార సొసైటీ ఎన్నికలను బ్యాలెట్ పద్ధతిలో నిర్వహించాలి

లేఖ చూపిస్తున్న మత్స్యకార జెఎసి నేతలు

ప్రజాశక్తి -నక్కపల్లి : మత్స్యకార సొసైటీ ఎన్నికల్లో చేతులెత్తే ఓటింగ్ పద్ధతిని రద్దుచేసి, బ్యాలెట్ నమూనా ద్వారా ఎన్నికలు నిర్వహించాలని మత్స్యకార జెఎసి రాష్ట్ర జనరల్ సెక్రటరీ పిక్కి కోదండరాం కోరారు. ఆదివారం మాట్లాడుతూ మత్స్యకార సొసైటీ ఎన్నికలు చేతులెత్తే ఓటింగ్ విధానం ద్వారా జరపడం వలన అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు.ఈ విధానం వలన సొసైటీ ఎన్నికల్లో పాల్గొనేందుకు మత్స్యకారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.చేతులెత్తే విధానం ఓటింగ్ వలన ఎవరు, ఎవరికి ఓటేస్తున్నారో బహిర్గతం అవుతుందని , దీనివల్ల మత్స్యకార కుటుంబాల్లో గొడవలు చోటు చేసుకుంటున్నా యన్నారు .ఇప్పటికే ఆయా గ్రామాల్లో జరిగిన గొడవలు పడ్డ మత్స్యకారులు కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని గుర్తు చేశారు. గ్రామాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగే పరిస్థితులు నెలకుంటున్నాయన్నారు. చేతులెత్తే ఓటింగ్ విధానాన్ని రద్దుచేసి, బ్యాలెట్ ఓటింగ్ ద్వారా ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ రాష్ట్ర మత్స్యకార సహకార శాఖ ఎన్నికల అధికారికి లేఖ రాశామన్నారు. కార్యక్రమంలో మత్స్యకార జెఎసి ఉమ్మడి విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు అర్జల్లి శ్రీను, నక్కపల్లి మండల యూత్ కార్యదర్శి గరికిన జగదీష్ పాల్గొన్నారు.

రిటైర్డు ఎంఇఒకు ఘన సత్కారం

అమృతకుమార్‌ను సత్కరిస్తున్న స్థానికులు

ప్రజాశక్తి - నాతవరం : స్థానిక మండల విద్యాశాఖ అధికారిగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేస్తున్న అమృత్ కుమార్‌ను ఆదివారం స్థానికులు ఘనంఆ సత్కరించారు. మేళతాళాలుతో ఊరేగించి, సన్మానించారు. నాతవరం మండలం గుమ్మడికొండ గ్రామానికి చెందిన అమృతకుమార్ 1980లో ఉపాధ్యాయునిగా ఉద్యోగ జీవితం ప్రారంభించి, మండల విద్యాశాఖ అధికారి స్థాయి వరకు ఎదిగి, 44 ఏళ్లపాటు అంకితభావంతో సేవలందించి ఉద్యోగ విరమణ చేశారన్నారు.

విధి నిర్వహణతో పాటు సామాజిక సేవలోనూ ముందుండి, 15 మంది పేద విద్యార్థులకు చదివించి ప్రయోజకులుగా తీర్చిదిద్దారు. కోవిడ్ సమయంలో ప్రైవేటు పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఎంఇఒ అమృతకుమార్ సేవలను పలువురు కొనియాడారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, ఉపాధ్యాయులు, ప్రజా నాయకులు పాల్గొన్నారు.

సిఎం సందేశాన్ని చేరవేయండి

ప్రజాశక్తి -నక్కపల్లి: లబ్ధిదారులకు పెన్షన్ నగదుతో పాటు ,ముఖ్యమంత్రి సందేశ కరపత్రాలను కూడా పంపిణీ చేయాలని ఎంపిడిఒ శ్రీనివాస్ సచివాలయ ఉద్యోగులకు సూచించారు. ఆదివారం మండల పరిషత్ కార్యాలయంలో పెన్షన్ పంపిణీ చేయనున్న సచివాలయ ఉద్యోగులకు ముఖ్యమంత్రి సందేశ కరపత్రాలను అందజేసారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలోని 22 సచివాలయ పరిధిలోని గ్రామాల్లో పింఛన్ లబ్ధిదారులకు సోమవారం ఉదయం 6 గంటల నుంచే పింఛన్ నగదు పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామన్నారు. సచివాలయ ఉద్యోగులు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్‌తో పాటు, ముఖ్యమంత్రి సందేశ కరపత్రం కూడా అందజేయాలని సూచించారు.

ఓటమి నుంచి తేరుకోని వైసిపి నేతలు!

ప్రజాశక్తి -కోటవురట్ల : ఎన్నికల ప్రక్రియ ముగిసి దాదాపు నెల రోజులు కావస్తున్నా మండల వైసిపి నాయకులు ఇంకా తేరుకున్నట్లు కనిపించలేదు, ఎన్నికల కోడ్ ముగిసినా, ఇక్కడ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి వేసిన ముసుగు నేటికీ తొలిగించకపోగా, దాన్ని ఆ పార్టీ శ్రేణులు పట్టించుకోకపోవడం విశేషం.

ముసుగుతోనే ఉన్న వైఎస్ఆర్ విగ్రహం

రాష్ట్రంలోనూ, స్థానికంగా గతంలో ఎన్నడూ లేనివిధంగా టిడిపి మెజార్టీ ఓట్లు సాధించడంతో మండల, గ్రామస్థాయి నాయకులు మండల కేంద్రం వైపు కన్నెత్తి చూడడం మరిచారు. మండల కేడర్‌ను కూడా పట్టించుకోవడం లేదు. పార్టీ ఓటమికి కారణాలపై అంతర్మథనం చెందుతున్నారనే అభిప్రాయం వ్యక్తమౌతోంది. మండలంలోని 25 గ్రామపంచాయతీలకు గాను మూడు పంచాయతీలు మినహా 22 గ్రామపంచాయతీలో కూడా కూటమికి ఆధిక్యత రావడం వైసిపికి కోలుకొని దెబ్బగా భావిస్తున్నారు. ఇటీవల వైసిపి పాయకరావుపేట అభ్యర్థి కంబాల జోగులు స్థానిక నాయకులతో నిర్వహించిన సమావేశంలో పలువురు మండలంలో ఓటమికి ప్రధానంగా జల్లూరు వంతెన, శిథిలమైన అడ్డురోడ్డు రహదారి, ఇతరత్రా సమస్యలపై గత ఎమ్మెల్యే గొల్ల బాబురావు పట్టించుకోకపోవడం ప్రధాన కారణంగా స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా , పలు గ్రామాలలో రోడ్లు ఛిద్రమైనా పట్టించుకోకపోవడం, గిరిజన గ్రామాల రహదారి నిర్మాణాలు అసంపూర్తిగా వదిలివేయడం కారణమని పలువురు నాయకులు ఆవేదన సైతం వ్యక్తం చేశారని సమాచారం. దీంతో మండల వైసిపి నేతల్లో నిర్వేదం స్పష్టంగా కనిపిస్తోంది, ఓటమిని జీర్ణించుకోలేక బయటకు కనిపించడం లేదని స్పష్టమౌతోంది. ఇటీవల ప్రభుత్వం వరి విత్తనాల పంపిణీకి వైసిపి నాయకులకు అధికారులు, సమాచారం ఇచ్చినా, ఎంపిపితోసహా ఎవరూ హాజరు కాకపోవడాన్ని బట్టి, వైసిపి కేడర్ ఎంత నిస్తేజంగా ఉందో స్పష్టమౌతోందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో దంపతులకు గాయాలు

ప్రజాశక్తి -నక్కపల్లి : నక్కపల్లి జాతీయ రహదారిపై ఉపమాక జంక్షన్ వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో దంపతులు తీవ్రంగా గాయపడ్డారు. నక్కపల్లికి చెందిన దంపతులు లోడ సూర్యారావు, అచ్చియమ్మ బైక్ పై తుని వెళ్లి తిరిగి వస్తుండగా. ఉపమాక ఆర్చి జంక్షన్ వద్ద మలుపు తిరుగు తుండగా తుని నుంచి వైజాగ్ వైపు వెళుతున్న కారు ఢీకొంది .ఈ ప్రమాదం లో ఇద్దరు తీవ్రంగా గాయపడడంతో స్థానిక సిహెచ్‌సి లో ప్రథమ చికిత్స అందించి అనకాపల్లి ఎన్‌టిఆర్ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన కారు పరారవ్వడంతో దాని కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-కోటవురట్ల: మండల కేంద్రంలో ఈనెల ఒకటిన సోమవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని స్థానిక విద్యుత్ శాఖ అధికారి మహేష్ వెల్లడించారు. విద్యుత్ సబ్‌స్టేషన్, ఫీడర్‌లో మరమ్మతులు, విద్యుత్ లైన్ల నిర్వహణ, జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టాల్సి ఉన్నందున విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రజలు, వినియోగదారులు సహకరించాలని కోరారు.

ప్రమాదాలకు నెలవుగా స్పీడ్ బ్రేకర్!

● అవస్థలు పడుతున్న వాహనదారులు ● పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి- కోటవురట్ల: వాహనాల వేగాన్ని నియంత్రించి, ప్రమాదాలు జరగకుండా అడ్డుకోవాల్సి స్పీడ్ బ్రేకర్ల వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవ్వడమే కాకుండా, ప్రమాదాలు జరిగే పరిస్థితులు నెలకొనడంపై ఆందోళన వ్యక్తమౌతోంది. అంతేకాక దీని వల్ల వాహనాలు మరమ్మతులకు గురవుతున్నాయని వాహనదారులు వాపోతున్నారు.

స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రధాన రహదారిలో ఏర్పాటుచేసిన స్పీడ్ బ్రేకర్లతో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా భారీ ఎత్తున స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటు న్నాయి స్పీడ్ బ్రేకర్ వద్ద రోడ్డుపై కంకర, మట్టి, ఇసుక వంటివి పేరుకుపడడంతో అటుగా వచ్చిన వాహనాలు అదుపుతప్పి ప్రమాదాల బారిన పడుతున్నామని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాక భారీఎత్తుతో ఇక్కడ ఏర్పాటుచేసిన స్పీడ్ బ్రేకర్ వద్ద వర్షం

స్పీడ్ బ్రేకర్ వద్ద పేరుకుపోయిన మట్టి, ఇసుక, కంకర

స్పీడ్ బ్రేకర్ కనిపించకుండా రోడ్డుపై నిలిచిన నీరు

వస్తే నీరు నిలబడి మరింత ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది, గ్రామ పంచాయతీ, మండల స్థాయి అధికారులతోపాటు సంబంధిత,రహదారులు భవనాల శాఖ అధికారులు కూడా పట్టించుకోకపోవడం లేదనే విమర్శలున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి, స్పీడ్‌బ్రేకర్ ఏర్పాటుతో కొత్తగా తలెత్తిన సమస్యను పరిష్కరించాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.

ప్రజాశక్తి - గీతం ఆసుపత్రి

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

● భారీగా తరలివచ్చిన ఫకీర్‌తక్యా, సమీప ప్రాంత ప్రజలు

వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న అజశర్మ

డాక్టర్స్‌డే ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న రమణారావు, అజశర్మ, వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - గాజువాక : ప్రజాశక్తి సాహితీ సంస్థ ఆధ్వర్యంలో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ సౌజన్యంతో డాక్టర్స్ డేను పురస్కరించుకుని జివిఎంసి 86వ వార్డు పరిధి ఫకీర్ తక్యా మసీదుకు సమీపంలోని కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం తలపెట్టిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. సుమారు 250 మంది శిబిరానికి తరలివచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వారికి వైద్యులు ఉచితంగా మందులు అందజేశారు. ఈ వైద్య శిబిరంలో నిష్ణాతులైన వైద్యులు డాక్టర్ రమణారావు, దశరథ్‌రామ్, ప్రశాంత్, సాకేత్, జోయ్, స్వప్నప్రియ, పవన్, అరవింద్, జయశ్రీ, మృదుల సేవలందించారు. రోగులను ఆత్మీయంగా పలకరించి వారి ఆరోగ్య సమస్య లను తెలుసుకుని పరిష్కార మార్గాలను తెలిపారు. పిఆర్‌ఒ రాజశేఖర్, అసిస్టెంట్ పిఆర్‌ఒ శ్రీను పాల్గొన్నారు.

అందరికీ వైద్యం అందాలి : అజశర్మ

తొలుత ఈ వైద్య శిబిరాన్ని ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి ఎ.అజశర్మ ప్రారంభించారు. అనంతరం డాక్టర్స్ డే సందర్భంగా ప్రజాశక్తి ముద్రించిన ప్రత్యేక సంచికను గీతం మెడికల్ కాలేజీ వైస్ ప్రిన్సిపల్, ప్రొఫెసర్ డాక్టర్ రమణారావు ఆవిష్కరించారు. అక్కడ నిర్వహించిన సభలో ఎ.అజశర్మ మాట్లాడుతూ ఉచితంగా విద్య, వైద్యాన్ని అందివ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. కానీ పాలకుల తీరుతో లక్ష్యం నెరవేరడం లేదన్నారు. పెద్ద జబ్బులకు మాత్రమే ఆరోగ్యశ్రీ వర్తిస్తుండటంతో సాధారణ రోగాలతో బాధ పడుతున్న వారిపై ఆర్థిక భారం పడుతోందన్నారు. చైనా వంటి దేశాల్లో అనారోగ్యంతో మనిషి చనిపోకూడదన్నది నినాదంగా ఉందన్నారు. కమ్యూనిస్టు దేశాలన్నింటిలో వైద్యానికి అధిక ప్రాధాన్యత దక్కుతోందన్నారు. స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లయినా దేశంలో వైద్యం అందక చనిపోతున్నవారు కోకొల్లలుగా ఉన్నారన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో మరణాలు అధికంగా సంభవిస్తున్నాయన్నారు.

ప్రజాశక్తి సేవలు అభినందనీయం : డాక్టర్ రమణారావు

ప్రజల కోసం ప్రజాశక్తి దినపత్రిక అందిస్తున్న సేవలు అభినందనీయమని గీతం మెడికల్ కాలేజ్ వైస్ ప్రిన్సిపల్, ప్రొఫెసర్ డాక్టర్ రమణారావు అన్నారు. సమాజానికి ఉపయోగపడాలన్న తలంపుతో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. గీతం ఆసుపత్రి మెరుగైన వైద్య సేవలు అందిస్తోందన్నారు. ప్రజాశక్తితో కలిసి భవిష్యత్తులో మరిన్ని ఉపయుక్త కార్యక్రమాలు చేపడతామన్నారు. ప్రజాశక్తి జనరల్ మేనేజర్ ఎం.వెంకటేశ్వర రావు మాట్లాడుతూ జులై 1న ప్రజాశక్తి సాహితీ సంస్థ పూర్వ ఛైర్మన్ కొరటాల సత్యనారాయణ వర్ధంతి, సుప్రసిద్ధ వైద్యులు బిసి.రాయ్ జయంతి, వర్ధంతిని పురస్కరిం చుకుని ఈ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశామన్నారు. ప్రజాశక్తి సేవా కార్యక్రమాలను తెలియజేశారు. ప్రజాశక్తి బ్యూరో చీఫ్ ఎం.మధుసూదనరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం పెద్దలు ఇమామ్ హుస్సేన్, మారన్, స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శి యు.రామస్వామి, ప్రజాశక్తి సిబ్బంది పాల్గొన్నారు.

రోగులకు వైద్యసేవలు అందిస్తున్న గీతం వైద్యులు, సిబ్బంది

కొరటాల, రాయ్‌లకు ఘన నివాళి

శిబిరం ప్రారంభానికి ముందు సుప్రసిద్ధ వైద్యులు బిసి. రాయ్, ప్రజాశక్తి సాహితీసంస్థ పూర్వ ఛైర్మన్ కొరటాల సత్యనారాయణ చిత్రపటాలకు అతిథులు పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. వారి సేవలను గుర్తుచేశారు.

శిబిరానికి భారీగా హాజరైన రోగులు

టీమిండియా విజయంతో సంబరాలు

స్వీట్లు పంచుకుంటున్న క్రికెట్ అభిమానులు

ప్రజాశక్తి - నక్కపల్లి : నక్కపల్లిలో క్రికెట్ అభిమానులు సందడి చేశారు . ఐసిసి టి20 ప్రపంచ కప్ టోర్నీలో విజేతగా నిలిచి, టీం ఇండియా టైటిల్ సాధించడంతో క్రికెట్ అభిమానుల్లో సందడి నెలకొంది. దక్షిణాఫ్రికాపై భారత జట్టు సంచలన విజయంతో క్రికెట్ అభిమానులు ఒకరికొకరు స్వీట్లు పంచుకుంటూ ఆనందాన్ని వ్యక్తం చేశారు.కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ , బిజెపి మండల శాఖ అధ్యక్షులు కోసూరి శ్రీనివాసరావు,మాజీ వైస్ ఎంపీపీ వైబోయిన రమణ,నాయకులు దార్ల కష్ణ, మీసాల బాబులు, జి.రమేష్, రాంబాబు, పెద్దిరెడ్డి రమేష్, దేవరపు లోవరాజు, సురేంద్ర, అప్పన్న పాల్గొన్నారు.

దోమల నివారణకు ఫాగింగ్

గ్రామాల్లో ఫాగింగ్ చేస్తున్న పంచాయతీ సిబ్బంది

ప్రజాశక్తి -గొలుగొండ: దోమల నివారణకు మండలంలో పలు గ్రామాల్లో ఆయా పంచాయతీల సిబ్బంది ఫాగింగ్ నిర్వహించారు. పప్పుశెట్టిపాలెం పంచాయతీలో పలు గ్రామాల్లో మాకిరెడ్డి విజయలక్ష్మి , పంచాయతీ కార్యదర్శి శ్యామలాదేవి ఆధ్వర్యంలో పంచాయతీ పారిశుధ్య కార్మికులు అన్ని వీధుల్లోను ఫాగింగ్ చేశారు. మండలంలో ఉన్న అన్ని పంచాయతీల్లో దోమల నివారణ ఫాగింగ్ చేయిస్తామని మండల పరిషత్ అధికారులు తెలిపారు. వైసిపి మండల యూత్ అధ్యక్షులు మాకిరెడ్డి రామకృష్ణ నాయుడు పాల్గొన్నారు.

యోగాతో జ్ఞాపకశక్తి

.పిల్లలకు శిక్షణ ఇస్తున్న యోగా ట్రైనర్ రాంబాబు

ప్రజాశక్తి -నక్కపల్లి : విద్యార్థులు యోగా చేయడం వలన జ్ఞాపకశక్తి పెంపొందుతుందని వేంపాడు ఆయుర్వేద డిస్పెన్సరీ యోగా ట్రైనర్ దవరసింగి రాంబాబు అన్నా రు. ఆదివారం మండలం లోని చిన దొడ్డిగల్లులో పలువురు బాల బాలికలకు యోగాసనాలు, ఆదిత్య హృదయం పఠనం, సూర్య నమస్కారాలపై శిక్షణ నిచ్చారు. నిత్యం వీటిని ఆచరించడం వల్ల పిల్లల్లో ఏకాగ్రత, మానసిక ఉత్తేజం, ఆరోగ్యం లభిస్తుందని సూచించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారు .

ఎంహెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు-2024

ఎంట్రీలకు ఆహ్వానం

ప్రియమైన మిత్రులారా!

ప్రజాశక్తి దిన పత్రిక వ్యవస్థాపక సంపాదకులు మోటూరు హనుమంతరావు స్మృత్యర్థం పాత్రికేయ రంగంలో ఉత్తమ కృషి చేసిన జర్నలిస్టులను సత్కరించేందుకు ఎంహెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డును నెలకొల్పి రెండు దశాబ్దాలు దాటింది. కోవిడ్ కాలం మినహా ప్రతి యేటా క్రమం తప్పకుండా ఈ పురస్కారాన్ని ప్రజాశక్తి సాహితీ సంస్థ అందజేస్తూ వస్తున్నది. 2024 సంవత్సరానికి ఉత్తమ జర్నలిస్టు అవార్డు కోసం ఎంట్రీలను ఆహ్వానిస్తున్నది. సీనియర్ పాత్రికేయులు తెలకపల్లి రవి అధ్యక్షతన నాగార్జున యూనివర్సిటీ జర్నలిజం విభాగం అధిపతి ప్రొఫెసర్ జి అనిత, సీనియర్ జర్నలిస్టు నల్లి ధర్మారావుతో కూడిన త్రిసభ్య కమిటీ ఈ ఏడాది అవార్డు కోసం ఏదేని అంశంపై మానవాసక్తికర వార్తా కథనాలను ఎంట్రీలుగా ఆహ్వానించాలని నిర్ణయించింది. 2023 మే 1నుంచి 2024 జూన్ 18వ తేదీ వరకు తెలుగు దిన పత్రికల్లో ప్రచురితమైన మానవాసక్తికర కథనాలను మాత్రమే పంపాలి. ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన జర్నలిస్టులు ఎంట్రీలు పంపవచ్చు. ఎంట్రీతోపాటు ఇది నా సొంత రచన, ఎవరినీ అనుకరించినది కాదు అని స్వీయ ధ్రువీకరణ పత్రం జతచేసి పంపాలి. ఒక వ్యక్తి రెండు కథనాలకు మించి పంపకూడదు. తమ దృష్టికి వచ్చిన ఇతరుల కథనాలను ఎవరైనా సూచించవచ్చు కూడా. ప్రజాశక్తి సంస్థ జర్నలిస్టులు ఈ విభాగంలో పంపనవసరం లేదు. ఎంట్రీలు 2024 జులై 18 నాటికల్లా మాకు అందేట్లు చూడాలి. కవర్‌పై 'ఎం హెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు-2024 కోసం' అని స్పష్టంగా పేర్కొనాలి. ఇ-మెయిల్ ద్వారా కూడా పంపవచ్చు. అవార్డు విజేతకు 2024 ఆగస్టులో జరిగే ఎంహెచ్ స్మారకోపన్యాస సభలో జ్ఞాపిక, రూ.10 వేలు నగదు ఇచ్చి సముచిత రీతిలో సత్కరించడం జరుగుతుంది.

ఎంట్రీలు పంపాల్సిన చిరునామా

ప్రజాశక్తి సాహితీ సంస్థ,
ప్రజాశక్తి భవనం, అమరారెడ్డి కాలనీ,
తాడేపల్లి, గుంటూరు జిల్లా,
పిన్‌కోడ్-522501, ఇ మెయిల్
అడ్రస్: psmhaward@gmail.com

కార్యదర్శి
(ఎంవిఎస్ శర్మ)
ప్రజాశక్తి సాహితీ సంస్థ

డాక్టర్స్‌డే సందర్భంగా సహ వైద్యులకు, సిబ్బందికి, ప్రజలకు, మిత్రులకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలతో...
SANJEEVANI
సంజీవని
మల్టీస్పెషాలిటి హాస్పిటల్
కార్పోరేట్ హాస్పిటల్‌కి ధీటుగా నాణ్యమైన వైద్య సదుపాయం
అన్ని రకముల రక్త పరీక్షలు చేయబడును
అపాయింట్‌మెంట్ కొరకు : 9492783012
పాత శ్రీ వెంకటేశ్వర హాస్పిటల్ నందు
కె.కోటపాడు 3 రోడ్ల జంక్షన్
మా బ్రాంచ్‌లు : కె.కోటపాడు, చోడవరం, కొత్తవలస, ఎస్.కోట

శంకర్ నేత్రాలయ
ప్రాథమిక కంటి ఆసుపత్రి
కంప్యూటర్ పై కంటి పరీక్షలు & కాంటాక్ట్‌లెన్స్ క్లీనిక్

ప్రతిరోజు కంప్యూటర్ పై కంటి పరీక్షలు చేయబడును
డా॥ కె.రమేష్ Phd
డాక్టర్ ఆఫ్ ఆప్టోమేటర్
రైతుబజారు ఎదురుగా, కోటవురట్ల రోడ్డు పెద్దబొడ్డేపల్లి, నర్సీపట్నం, అనకాపల్లి జిల్లా.
సెల్: 7036332336
తలనొప్పి, మెడ నరాల నొప్పులు, కంటి మసకలు, చత్వారము, కంటి దురదలు, కంటి మంటలు, కంటి నుండి నీరు కారుట మొదలగు కంటి వ్యాధులకు కంప్యూటర్ ద్వారా కంటి పరీక్షలు చేయబడును మరియు కళ్ళ జోళ్ళు ఇవ్వబడును.
చిన్న పిల్లల దృష్టి లోపాలకు ప్రత్యేక కంటి పరీక్షలు నిర్వహించుట, నివారణ మార్గాలు తెలియపర్చుట
సంప్రదించు వేళలు: ప్రతి రోజు ఉ॥ 9.00 గం॥ల నుండి రాత్రి 7.00 వరకు.

Happy Doctors' Day!
JYOTHI HOSPITALS
Three Lamps Junction, Vizianagaram
Ph : 08922 - 225102, Cell : 81214 95999
Dr. P.GOPALA RAO M.B.B.S, DLO
ENT Specialist
Dr. P.SUNITHA
M.B.B.S, DCH, DMCH, PGPN
Mother & Child Specialist (Gold Medialist)
Dr. S.UDAY SHANKAR
M.D., FPCC, DAA, PGPN
Child & Asthma Specialist (Gold Medialist)
Pediatric Critical Care Specialists
Dr. P.DIVYA M.D.,
Consultant Pathologist (Gold Medialist)

కురిమిన రామస్వామినాయుడు
RMP వైద్యులు
అయినాడ,
పద్మనాభం మండలం,
విశాఖపట్నం.
సెల్ : 9959969911

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
(SANTHI NURSING HOME)
KHAN HOSPITAL

మా ప్రత్యేకతలు:
పైల్స్, ఫిస్టులా, ఫిషర్, భగందరములు చికిత్స చేయబడును.

Dr. P.M. GAFOOR KHAN
B.A.M.S.
Regd. No. 1433/A/2019
Dr. P.MAJJI SUBHANBEE
M.B.B.S. Regd. No. 45535
Medical Officer, Anrak
WE ARE SERVING MANKIND SINCE 50 YEARS
స్త్రీలకు ప్రత్యేకంగా మహిళ డాక్టర్లులో చికిత్సను అందించే సౌకర్యం కలదు.
ఆర్.టి.సి.కాంప్లెక్స్ దగ్గర, పూడిమడక రోడ్, అనకాపల్లి, విశాఖ జిల్లా. సెల్ : 7995106204

ప్రజాశక్తి
తెలుగు దినపత్రిక
Advt. Feature

భారతరత్న
డా॥ బి.సి.రాయ్

డాక్టర్స్ డే

ప్రత్యేక అనుబంధం

అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లా. సోమవారం 01-07-2024 12 పేజీలు

ప్రాణదాతలు.. వైద్యులు

- విశిష్ట సేవకులుగా సమాజంలో గుర్తింపు
- నేడు డాక్టర్స్ డే

ప్రజాశక్తి - అనకాపల్లి

సమాజంలో వైద్యులు అందిస్తున్న సేవలు అమోఘం. చిరస్మరణీయం. ప్రపంచమంతా నాలుగేళ్ల క్రితం కోవిడ్ మహమ్మారితో వణుకుతున్న క్రమంలో ప్రాణాలకు తెగించి వ్యాధి నివారణకు వైద్య బృందాలు చేసిన కృషి అభినందనీయం. సమాజంలో వైద్యుల బాధ్యత అత్యంత పెద్దది. కష్టకాలంలో ఈ సమస్త ప్రజానికానికీ వారే ప్రాణ రక్షకులు. కుటుంబాలకు దూరంగా ఉంటూ విధి నిర్వహణలో వైద్యులు చూపుతున్న అంకితభావం ఇంతా అంతా కాదు. అందుకే వారిని ఆరోగ్య పరిరక్షకులుగా, ప్రాణదాతలుగా, సమాజ సేవకులుగా సమాజం గుర్తించింది. మానవాళి ఆరోగ్యానికి అవసరమైన సూచనలు, సలహాలిస్తూ సమాజంలో వారు కీలకపాత్ర పోషిస్తున్నారు. అటువంటి సేవకులకు కూడా వృత్తిలో అనేక ఆటుపోట్లు ఎదురౌతున్నాయి. వాటిని ఎదుర్కొంటూ.. సవాళ్లను అధిగమించేందుకు వారంతా నిరంతరం శ్రమిస్తున్నారు. ఆరోగ్యకర సమాజాన్ని అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. అలా శ్రమిస్తున్న వైద్యులందరికీ జేజేలు. వైద్య వృత్తిలో విశిష్ట సేవలందించిన డాక్టర్ బిదన్ చంద్రరాయ్ పుట్టిన తేదీ, మరణించిన తేదీ జూలై 1. ఆయన గుర్తుగా ఏటా ఆ రోజున డాక్టర్స్ డే నిర్వహిస్తున్నారు. వృత్తిలో ఎదురౌతున్న ఇబ్బందులను సమిష్టిగా చర్చించుకుని, వాటి పరిష్కార మార్గాలు వెతుక్కునేందుకు డాక్టర్స్ డే తోడ్పడుతోంది. ఈ క్రమంలో వైద్యుల సేవలను తెలుపుతూ, ఆరోగ్యకర సమాజానికి వారిచ్చే సలహాలు, సూచనలను తెలియపరుస్తూ 'ప్రజాశక్తి' ఈ ప్రత్యేక సంచికను తీసుకొస్తోంది.

విధి నిర్వహణలో వైద్యులు ఎన్నో కష్టనష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. మనిషి ప్రాణం కాపాడడమే వైద్యుల పని. ఇందుకు ఎంతో నేర్పు, ఓర్పు అవసరం. నిర్ధిష్టమైన సమయంలో పని పూర్తి చేయకపోయినా, ఏమరుపాటు వహించినా ప్రాణానికే ముప్పు వాటిల్లుతుంది. కొన్ని సందర్భాల్లో ఎంత కష్టపడినా రోగికి ప్రాణాపాయం వాటిల్లుతుంది. ఇటువంటి సందర్భాల్లో రోగుల బంధువులు వైద్యులపై దాడి చేసిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఆయా సమయాల్లో రోగి బంధువులకు ఆసుపత్రి యాజమాన్యం కన్నా వైద్యులే జవాబుదారీగా వ్యవహరిస్తారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం అధునాతన వైద్యసేవలు అందుబాటులోకి వచ్చాయి. ముఖ్యంగా వైద్య రంగంలో ప్రయివేటు సేవలు విస్తరించాయి. పాత కాలంలో వైద్య పరీక్షలు, శస్త్రచికిత్సలు చేయించుకునేందుకు చాలామంది వెనుకడుగు వేసేవారు. ఆధునిక వైద్య పరికరాలు, టెక్నాలజీ అందుబాటులోకి రావడంతో ప్రస్తుతం ఆ పరిస్థితి మారింది. కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్య ఖర్చులు అధికంగా ఉన్నప్పటికీ ఆధునిక వైద్యం అందుబాటులోకి వచ్చింది. కొన్ని ఆసుపత్రులు సామాజిక దృక్పథంలో పేదలకు రాయితీలు ఇస్తున్నాయి. వీటిని మిగిలిన ఆసుపత్రులు ఆదర్శంగా తీసుకోవాల్సివుంది.

మెడికల్ హబ్‌గా ఉమ్మడి విశాఖ

ఉమ్మడి విశాఖ వైద్యపరంగా రాష్ట్రంలోనే ఎంతో ఉన్నతమైనదిగా ఎదుగుతోంది. రాష్ట్రానికి తలమానికమైన కెజిహెచ్ దేశానికి స్వాతంత్ర్యం రాకపూర్వం నుంచే విశిష్టమైన వైద్యసేవలను అందిస్తోంది. ప్రభుత్వ రంగంలో అరడజనుకు పైగా అతిపెద్ద ఆసుపత్రులు విశాఖలోనే ఉన్నాయి. అపోలో, కేర్, సెవెన్‌హిల్స్, ఎన్‌ఆర్ఐ, ఇండస్, పినాకిల్, మెడికవర్ వంటి ప్రయివేటు ఆసుపత్రులు కూడా ఉన్నాయి. ఇవి కాకుండా అమెరికన్ ఆసుపత్రి, కనక దుర్గానర్సింగ్ హోం, సిడిఆర్, సింహాద్రి, అపూర్వ, విజేత, సురక్ష, ఉజ్వల్, ఆర్‌కె, కళా హాస్పిటల్, కిమ్స్ ఐకాన్ వంటి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు సుమారు 600 వరకు ఉన్నాయి. జిల్లా విడువడిన తరువాత అనకాపల్లి, అల్లూరి జిల్లాల్లోనూ పలు ఆసుపత్రులు ఏర్పాటయ్యాయి. పాడేరులో మెడికల్ కళాశాల నిర్మాణ పనులు తుదిదశకు చేరుకున్నాయి.

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు, సిబ్బందికి, ఏజెంట్లకు, మిత్రులకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలతో...
Happy National Doctor's Day! July-1

డా॥ శ్రీమన్నారాయణ
M.S. (AIMS-New Delhi)
Regd. No. 13841
డా॥ ఎన్.రామ్‌దేవ్ B.H.M.S.
ఫిజిషియన్ Regd. No. 6012
శ్రీ గాయత్రి హాస్పిటల్
ఆర్ అండ్ బి ఆఫీస్ ప్రక్కన, కొత్తూరు జంక్షన్, చోడవరం మండలం. సెల్ : 9440113276

HAPPY DOCTORS' DAY
డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు, సిబ్బందికి, డాక్టర్స్‌డే శుభాకాంక్షలతో...

డా॥ తమర్భ విశ్వేశ్వరనాయుడు
Deputy DM & HO
పాడేరు, అల్లూరి జిల్లా.

Dr.M.V.BENERJE
M.S. General Surgeon
Doctors Day Greetings
ICU CONSULTANT SERVICES
CARDIOLOGY / గుండె సంబంధించిన చికిత్స
DERMATOLOGY / చర్మవ్యాధుల చికిత్స
GENERAL MEDICINE
ONCOLOGY / కేన్సర్ చికిత్స
PULMONOLOGY / శ్వాసకోశ వ్యాధులకు చికిత్స
NEUROLOGY / నాడీ వ్యవస్థ చికిత్స
UROLOGY / మూత్ర వ్యవస్థ వ్యాధుల చికిత్స
GASTROENTEROLOGY / ప్రేగు వ్యాధుల చికిత్స
PSYCHIATRI / మానసిక వ్యాధుల చికిత్స

Emergency Services & Critical Services
DR.BENERJE'S MEDIKON HOSPITALS
Pudimadaka Road, Anakapalle
Cell : 9705629699, 8500786389, 08924-295389

డా॥ మల్లిక్ సుర్ల
వైద్యులకు, సిబ్బందికి, ప్రజలకు, మిత్రులకు, డాక్టర్స్ డే శుభాకాంక్షలు
అ క్ష య హాస్పిటల్
అక్షయ హాస్పిటల్స్
ఆరోగ్యశ్రీ ద్వారా పూర్తి ఉచిత వైద్య సేవలు
❖ ఆర్థోపెడిక్స్ ❖ జనరల్ సర్జరీ ❖ పాలీట్రామా
గత రెండు సంవత్సరాలుగా ఆరోగ్య శ్రీ సేవల్లో నర్సీపట్నంలో నెంబర్ వన్ హాస్పిటల్
పెదబొడ్డేపల్లి జంక్షన్, చోడవరం రోడ్, నర్సీపట్నం.
ఫోన్ : 08932-224009, సెల్ : 98492 13676

వైద్య వృత్తికి అంకితం.. బిసి.రాయ్

ప్రజాశక్తి - కలెక్టరేట్ : వైద్యోనారాయణ హరి అనేది నానుడి. తల్లి జన్మనిస్తే, తర్వాత పునర్జన్మనివ్వ గలిగిన సత్తా ఉన్నది వైద్యుడికి మాత్రమే. ఈ రోజున వైద్యులు చేయలేనిది లేదు. మానవ శరీరంలోని అన్ని అవయవాలనూ మారుస్తున్నారు. మృత్యువు అంచులలోకి వెళ్లిన వారికి కూడా చికిత్స చేసి మరో జన్మను ప్రసాదిస్తున్నారు.



ఇలాంటి వైద్యులకు సంవత్సరానికి ఒకసారైనా కృతజ్ఞతలు తెలియజేసేందుకే 1991 నుంచి మన దేశంలో జులై 1న జాతీయ వైద్యుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. డాక్టర్స్‌డే సందర్భంగా ప్రత్యేక కథనం.

◆ జులై1న ఆ మహనీయుని జయంతి, వర్థంతి

◆ జాతీయ వైద్యుల దినోత్సవం

జులై 1న బిసి రాయ్ జయంతి, వర్థంతి

సుప్రసిద్ధ వైద్యులు డాక్టర్ బిదాన్ చంద్రరాయ్ (బిసి రాయ్) జయంతి, వర్థంతి రోజైన జులై 1న, ఆయనకు నివాళిగానే భారత ప్రభుత్వం జాతీయ వైద్యుల దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. వైద్యునిగా, స్వాతంత్ర్య సమరయోధునిగా, ముఖ్యమంత్రి (పశ్చిమబెంగాల్)గా రాయ్ తన సర్వస్వాన్ని సమాజాభ్యున్నతికి వెచ్చించారు. ప్రజలకు విశేష సేవలందించి దేశంలోని వైద్యులందరికీ ఆదర్శప్రాయంగా నిలిచారు. వైద్య వృత్తి పట్ల నిబద్ధత, సేవానిరతి, నిరాడంబరత, నిజాయతీ బిసి రాయ్‌లోని అద్వితీయ గుణాలు. డాక్టర్ రాయ్ 1882 జులై 1న పాట్నాలో జన్మించారు. 1929లో అఖిల భారత వైద్య సదస్సుకు అధ్యక్షులయ్యారు. 1942లో కొల్‌కతా విశ్వవిద్యాలయ ఉపకులపతిగా పని చేశారు. 1943లో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడిగా, 1957లో ఇండియన్ సైన్సు కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1961లో ఆయనకు భారతరత్న పురస్కారం లభించింది. 1962 జూలై 1వ తేదీన 80 ఏళ్ల వయస్సులో భౌతికంగా దూరమయ్యారు.

ప్రస్తుతం వైద్యం వ్యాపారమయం

నాడు వైద్యుడంటే దేవుడితో సమానం. రోగి ఆర్థిక పరిస్థితితో సంబంధం లేకుండా, రోగాన్ని నయం చేయడంపైనే వైద్యులు దృష్టి సారించారు. కానీ నేడు నగదు ఉంటేనే నాడి పడుతున్నారు. వైద్యం వ్యాపారమై పోయింది. వైద్యుడు-రోగి సంబంధం వాణిజ్య అంశంగా మారింది. డాక్టర్ రాయ్‌ను వైద్యులు ఆదర్శంగా తీసుకుని వైద్య వృత్తిని సేవా దృక్పథంతో, నిబద్ధతతో, అంకితభావంతో నిర్వర్తించడానికి కృషి చేయాలి. జీవితంలో ఎంత సంపద ఉన్నా ఆరోగ్యం బాగా లేకపోతే అన్నీ వృథానే. ఆరోగ్య పరిరక్షణ పట్ల ఆధునిక సమాజంలో చైతన్యం పెరుగుతోంది. అందుకే మనిషి దైనందిన జీవితంలో ఆరోగ్య పరిరక్షణ కోసం ఖర్చు చేయడంలోనూ, సమయాన్ని వెచ్చించడంలోనూ పెద్దపీట వేస్తున్నాడు. ఆధునిక టెక్నాలజీ వైద్య రంగం స్వరూపాన్నే సమూలంగా మార్చేసింది. శరీరంలోని ప్రతి అవయవాన్నీ, ప్రతి భాగాన్నీ శోధించి రోగానికి కారణమేమిటో కచ్చితంగా కనిపెట్టగలిగే యంత్ర పరికరాలు వచ్చేశాయి. దీంతో, వైద్యుని పాత్ర కూడా వేగంగా మారింది. స్పెషలైజేషన్ బాగా పెరిగింది. మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులు పెరుగుతున్నాయి.

ఆస్పత్రిలో చేరిన రోగి ఆరోగ్యంగా తిరిగి వెళ్లే పరిస్థితులు మెరుగుపడ్డాయి. మరో వైపు కుటుంబ వైద్యులు కనుమరుగ వుతున్నారు. రోగికీ, వైద్యునికీ మధ్య అంతరం పెరుగుతోంది. వైద్యంలో ఆధునీకరణ ఫలితాలు సామాన్యులకు అందడం లేదు. ప్రపంచీకరణ విధానాలు వైద్య రంగాన్ని బాగా దెబ్బ తీశాయి. ప్రభుత్వ వైద్యాన్ని పాలకులే నాశనం చేస్తున్నారు.

ఈ రంగంలో ప్రయివేటీకరణ, కార్పొరేటీకరణ వేగంగా అభివృద్ధి అవుతోంది. వైద్య విద్యాభ్యాసం దగ్గర నుండే ఇది ప్రారంభమవు తోంది. రోగ నివారణా చర్యలకు ప్రభుత్వాలు మంగళం పాడాయి. నివారణ కన్నా చికిత్సకు ప్రాధాన్యత పెరిగింది. అనేక సమస్యలు కూడా వైద్య రంగాన్ని పట్టి పీడిస్తున్నాయి. వైద్య రంగంలో అభివృద్ధిని రెండు పార్శ్వాలుగా చూడొచ్చు. మంచి చెడూ రెండూ ఉన్నాయి. వాటిపై సమాజంలో చర్చ జరగాల్సిన అవసరం ఉంది.

గ్రామగ్రామానా

మలేరియా నివారణ చర్యలు

డాక్టర్ నిఖిల్

ప్రజాశక్తి - పెదబయలు

ప్రజల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా పనిచేస్తున్నట్టు పెదబయలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నిఖిల్ తెలిపారు. డాక్టర్స్ డేను పురస్కరించుకుని ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడారు. మలేరియా నియంత్రణకు గ్రామగ్రామానా చర్యలు చేపట్టినట్టు తెలిపారు. అందుకు తగిన ప్రణాళిక రూపొందించామన్నారు. అవసరమైన వారికి సికిల్ సెల్ టెస్టులు చేసి తగిన జాగ్రతలు తెలియజేస్తున్నామన్నారు.

డయేరియా ప్రబలకుండా ముందుజాగ్రత్త చర్యలను తెలియజేస్తున్నామని తెలిపారు. ఒఆర్ఎస్ ద్రావణం అందించడం, పంచాయతీల ద్వారా క్లోరినేషన్ అండ్ శానిటేషన్ చేయించడం, నీటిలో ఉన్న పిహెచ్ స్థాయిని కనుక్కోవడం తదితర చర్యలు ద్వారా కలుషితం లేనటువంటి నీటివాడకంపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. మలేరియా, డెంగీ, టిబి, ఫైలేరియా, సికిల్‌సెల్, డయేరియా వంటి అన్ని జాతీయ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ప్రసవాలు ఆసుపత్రిలో చేయించి తల్లీ బిడ్డ క్షేమం గురించి చెబుతున్నామన్నారు. ఇంటిలో ప్రసవాలను అరికట్టే చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి పాఠశాలలో స్కూల్ హెల్త్ కార్యక్రమం చేపట్టి పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ పెడుతున్నామన్నారు. గ్రామస్థాయిలో ప్రస్తుతం టిబి ప్రబలకుండా వ్యాక్సినేషన్ చేపడుతున్నట్టు తెలిపారు. 2 నుంచి 40 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ సికిల్ సెల్ టెస్టులు ఉచితంగా చేస్తుమన్నారు.

గర్భిణులకు ఎప్పటికప్పుడు తగు సలహాలు, సూచనలు అందిస్తున్నట్టు తెలిపారు. దోమ తెరల ప్రాధాన్యతను తెలియజేస్తున్నామన్నారు. దోమల నియంత్రణకు రెండో విడత పిచికారీ చర్యలు చేపట్టామన్నారు.

Doctor's Day Greetings
REGD.NO. : 19250
Dr. G.VENKATESHWARA RAO,
M.B.B.S., D.O.,
Physician, Sugeon & Eye Specialist
SRI VENKATESWARA NURSING HOME & EYE CLINIC
STD : 08924 : 248231 (NH),
PH: 248371 (RES.), CELL: 9885248371,
SABBAVARAM-531035

విద్యార్థిగా రండి! ఉద్యోగిగా వెళ్లండి!
Qualification Inter Pass
క్లినికల్ ట్రైనింగ్ : డా॥ ఎన్.టి.ఆర్. హాస్పిటల్, అనకాపల్లి
హాస్టల్ సదుపాయం కలదు
B.Sc Nursing 4 Years | GNM Staff Nurse 3 Years | B.Sc MLT 3 Years | DMLT 2 Years | DMPHA(M) Health Assistant 2 Years
DOA 2 Years | DMIT 2 Years | MPHW(F) 2 Years | MLT 2 Years | 100% JOB GUARANTEE
శ్రీ వెంకటేశ్వర స్కూల్ ఆఫ్ నర్సింగ్
ఆర్.టి.సి. కాంప్లెక్స్ ఎదురుగా, అనకాపల్లి
Ph: 9848687733, 7648989895

డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు, ఏజెంట్లకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు, డాక్టర్లుకు హృదయపూర్వక శుభాకాంక్షలు
డా॥ నాగిరెడ్డి వెంకటరమణ
M.B.B.S., D.C.H
ఫిజీషియన్ అండ్ సర్జన్
చిన్నపిల్లల వైద్య నిపుణులు
తల్లీ పిల్లల ఆసుపత్రి
చోడవరం రోడ్, సబ్బవరం, విశాఖజిల్లా

డాక్టర్స్‌డే సందర్భంగా సహ వైద్యులకు, సిబ్బందికి, ప్రజలకు, మిత్రులకు,
డాక్టర్స్‌డే శుభాకాంక్షలు
డా॥ కె.గున్నేశ్వరసాయి
M.S.(Ortho), D.N.B.
Consultant Orthopedic Surgeon,
Formerly Clincial Registrar, NMS, HYD
ఎముకల వ్యాధుల స్పెషలిస్టు
రాజా థియేటర్ వెనుక, న్యూకోలనీ,
అనకాపల్లి. సెల్ : 99631 68672

డాక్టర్స్‌డే సందర్భంగా సహ వైద్యులకు, సిబ్బందికి, ప్రజలకు, ఏజెంట్లకు, మిత్రులకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలతో...
Dr. Jagan Mohan Rao
Skin Specialist
Kranti Nagar, Anakapalli

డాక్టర్స్‌డే శుభాకాంక్షలు
SRI AMRUTA HOSPITAL
Dr.SHANMUKH
MD,Dip.Diab
Regd : 100581
General Physician & Diabetologist
Ph : +91 9666900083
Sriamrutahospital@gmail.com
Main Road, 3 roads Jn.,
Sabbavaram,
Anakapalli Dist-531035

డాక్టర్స్‌డే సందర్భంగా సహ వైద్యులకు, సిబ్బందికి, ప్రజలకు, మిత్రులకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలతో...
శ్రీ గణేష్ స్కాన్ & డయాగ్నస్టిక్స్
బాలాజీ నిహార్ భవన్, డా॥ఖాన్ హాస్పిటల్ లే-అవుట్,
ఆర్టీసీ కాంప్లెక్స్ ఇన్‌గేట్ ఎదురుగా, అనకాపల్లి-531 001
ఫోన్స్ : 08924 - 221717, 230319

సీజనల్ వ్యాధుల కట్టడికి పటిష్ట చర్యలు

అనకాపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎంఎస్‌వికె.బాలాజీ

ప్రజాశక్తి - అనకాపల్లి

సీజనల్ వ్యాధుల కట్టడికి పటిష్ట చర్యలు చేపట్టామని అనకాపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎంఎస్‌వికె.బాలాజీ చెప్పారు. డాక్టర్ డే సందర్భంగా ప్రజాశక్తికి చెప్పిన వివరాలు ఆయన మాటల్లోనే....

జిల్లా ప్రజలకు ఎటువంటి వైద్య సహాయం అందిస్తున్నారు ?

అనకాపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో 45 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 9 పట్టణ కుటుంబ ఆరోగ్య కేంద్రాలు, ఆరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి, అనకాపల్లి ఎన్‌టిఆర్ జిల్లా ఆసుపత్రి ద్వారా వైద్య సేవలను అందిస్తున్నాం. అనకాపల్లి జిల్లా ఆసుపత్రి పరిధిలో జాతీయ రహదారి, తీర ప్రాంతం కూడా ఉండడంతో వైద్య సిబ్బంది నిరంతరం అప్రమత్తతో ఉండి రోగులకు వైద్య సేవలను అందిస్తున్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గ్రామ ఆరోగ్య కేంద్రాలు రోగులకు సేవలందించడంలో ప్రధాన భూమిక పోషిస్తున్నాయి.

సీజనల్ వ్యాధుల వ్యాప్తిని అరికట్టడంలో ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు ?

సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు ఏటా జూన్ నుంచి ఆగస్టు వరకు ఆరోగ్యశాఖ పలు చర్యలు చేపడుతోంది. 0 నుంచి 5 సంవత్సరాల పిల్లలు డయేరియాతో 5.8 శాతం మరణిస్తున్నట్టు గుర్తించి ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం. రాష్ట్ర ప్రభుత్వం స్టాప్ డయేరియా క్యాంపెయిన్ నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా జూన్ 15 నుంచి జులై 1వ తేదీ వరకు 0 నుంచి 5 సంవత్సరాల పిల్లల డేటా ఇంటింటి సర్వే ద్వారా సేకరించాం. అన్ని ప్రాంతాలను అప్రమత్తం చేయడం, వారికి కావలసిన మందులు సేకరించడం జరిగింది.

సీజనల్ వ్యాధులు అరికట్టడంలో లోతట్టు ప్రాంతాల్లో, తీర ప్రాంతాల్లో తీసుకుంటున్న చర్యలు వివరించండి ?

జిల్లాలో 17 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 58 సచివాలయాల పరిధిలో 89 లోతట్టు ప్రాంతాలను గుర్తించాం. తీర ప్రాంతంలో 9 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 20 సచివాలయాల పరిధిలో 35 లోతట్టు ప్రాంతాలను గుర్తించాం. ఆయా ప్రాంతాల్లో పరిసరాల పరిశుభ్రత, తాగునీటి పైపుల లీకేజీ, వాటర్ కంటామినేషన్ పరీక్షలు, వాటర్ ట్యాంకుల క్లీనింగ్, క్లోరినేషన్, నీరు నిల్వ ప్రదేశాలను గుర్తించాం.

ఏయే శాఖల సహకారాన్ని తీసుకుంటున్నారు ?

డయేరియాను అరికట్టేందుకు జివిఎంసి గ్రామీణాభివృద్ధి, పట్టణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, విద్యా శాఖల అధికారులతో ఆయా పరిధిలోని ఎంపిడిఒలు ద్వారా సమన్వయం చేసుకొని చర్యలు తీసుకుంటున్నాం. ప్రతి మూడు రోజులకొకసారి సమావేశాల ద్వారా ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తున్నాం. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యాధికారులు, వెల్నెస్ సెంటర్లలో సిహెచ్ఒ/ ఎమ్ఎల్‌హెచ్‌పి ల ద్వారా వైద్యం అందిస్తున్నాం.

ప్రయివేటు ఆసుపత్రుల సహకారం తీసుకుంటున్నారా ?

డయేరియా ఇతర సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు ప్రభుత్వ వైద్య శాఖ అధికారులతో పాటు ప్రయివేటు ఆసుపత్రుల ద్వారా ట్రీట్మెంట్ పొందిన రోగుల వివరాలు, వారి ప్రాంతాలను గుర్తిస్తున్నాం. దీనికోసం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఎపిడిమిక్ సెల్ ఏర్పాటు చేశాం. ఏ ప్రాంతంలోనైనా సీజనల్ వ్యాధులు, డయేరియా వంటి వ్యాధులు గుర్తిస్తే వెంటనే 9985247229 నంబరుకు తెలియపరచాలి. గత ఏడాది మొత్తం 251 డయేరియా కేసులు నమోదయ్యాయి. ఒకే ప్రాంతంలో ఐదు కేసులు వస్తే ప్రత్యేక శిబిరాలు ఏర్పాటుచేసి నివారణ చర్యలు చేపడుతున్నాం.

జులై 11న ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా వేసక్టమి, ట్యూబెక్టమీ కేసులను గుర్తించి రివ్యూ ఆఫ్ పాపులేషన్ కంట్రోల్ మెసర్స్ చర్యలు తీసుకుంటున్నాం. దీనికోసం జులై 1వ తేదీ నుంచి వివరాలు సేకరించడం, వారికి కావలసిన మందులు సర్జికల్స్ ఏర్పాటు చేస్తున్నాం.భారత ప్రభుత్వం 2047 నాటికి సికిల్‌సెల్ ఎనీమియా వ్యాధి నిర్మూలన మిషన్‌లో భాగంగా ప్రజల్లో రక్తహీనతను గుర్తించడం, ఈ వ్యాధి లక్షణాలపై ప్రజలకు అవగాహన కల్పించడం, పరీక్షలు నివారణ చర్యలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.

డాక్టర్స్‌డే శుభాకాంక్షలు
డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు, సహాయకులకు, ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు డాక్టర్స్‌డే శుభాకాంక్షలు
డా॥ యు.ఎస్.బి.ప్రదీప్ MBBS మెడికల్ ఆఫీసర్
డా॥ ఎం.భారతి MBBS
మరియు గవరవరం పి.హెచ్.సి. సిబ్బంది
పి.హెచ్.సి. గవరవరం
చోడవరం మండలం, అనకాపల్లి జిల్లా.

డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు, మెడికల్ సిబ్బందికి, ప్రజలకు, తోటి మిత్రులకు, అధికారులకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలు
CH. VENU
Civil Defency
Basic Training
Dr. P.S.Srinivas M.S.
General Surgeon
Consultation
Sunday Morning
SRI SAI LAXMI FIRST AID CENTER
జోడుగుళ్ళ జంక్షన్, సబ్బవరం మండలం, అనకాపల్లి జిల్లా.

డాక్టర్స్‌డే శుభాకాంక్షలు
డా॥ శరత్‌చంద్ర M.D.
బి.పి. షుగర్, గ్యాస్ట్రిక్, అస్తమా మొ॥ వ్యాధులకు చూడబడును.
ప్రతి ఆదివారం ఉదయం 10.00 గం॥ల నుండి మధ్యాహ్నం 12.00 గం॥ల వరకు
డా॥ హేమాకాంత్ M.D.DVL చర్మవ్యాధుల వైద్య నిపుణులు
ప్రతి సోమవారం ఉదయం 11.00 గం॥ల నుండి మధ్యాహ్నం 01.00 గం॥ల వరకు
డా॥ జి.సరిత M.S.DGO General Surgeon (GND) Gynecologist
ప్రతి మంగళవారం సాయంత్రం 3.00 గం॥ల నుండి 5.00 గం॥ల వరకు
డా॥ జి.ఎస్.పి.కృష్ణమూర్తి M.S. (ENT) ENT Head & Neck Specialist
ప్రతి బుధవారం మధ్యాహ్నం 1.00 గం॥ల నుండి 2.00 గం॥ వరకు.
డా॥ యమ్.రామచంద్రుడు M.S. (Ortho)
ప్రతి శుక్రవారం సాయంత్రం 4.00 గం॥ల నుండి 5.00 గం॥ల వరకు.
డా॥ జి.హైమావతి BDS దంత వైద్య నిపుణులు
ఉదయం 10.00 గం॥ల నుండి సాయంత్రం 6.00 గం॥ల వరకు.
ప్రొప్రైటర్ : జి.శ్రీరామ్మూర్తి
సాంబశివ మెడికల్స్ & జనరల్ స్టోర్స్
ఆదివారం సంత ప్రక్కన, సబ్బవరం, సెల్ : 9985522507, 9603240386

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
నారాయణి ఉమెన్స్ సెంటర్
సంతాన సాఫల్య కేంద్రం
మా ప్రత్యేకతలు
• IUI • IVF • Normal Delivery
• C-Section • Hysterectomy
• Laparoscopy • Hysteroscopy
డా॥ డి.హారిక, MBBS., D.G.O., F.R.M (సంతాన సాఫల్య నిపుణురాలు)
TOTAL CARE FOR WOMEN UNDER ONE ROOF
Varun Bajaj Show Room Back Side, Narayani Women Center Line, Pudimadaka Raod, Anakapalli
80740 47799 (M), 91001 58102 (OP)

శ్రీ ఖ్యాతి డెంటల్ & కాస్మెటిక్ కేర్
డా॥ కొణతాల అర్చన
BDS, MPh (Australia),
Fellowship in Facial Aestheics
మా వద్ద అన్ని రకముల దంత, జుట్టు మరియు ముఖం (ఫేస్) కి సంబంధించిన సమస్యలు పరిష్కరించబడును
Botox & Fillers Treatment | Wart Removal | Gummy Smile Correction | Chemical Peel | PRP, PRF Injections for Hair
Our Treatments
Any Dental Problems | Dental Implants & Braces | Facial Fractures | Glowing Skin | Uneven Skin Tone
Botox Fillers | PRP, PRF Injections for Hair | Wart Removal | Chemical Peels | Acne, Spots / Scars Reduction
Beside Vikram Hospital, Satya Sai Baba Mandiram Road, Opp. Complex out Gate, Anakapalli
Cell : 79930 66369

Doctors Day Greetings
SRI AADHYA
MULTI SPECIALITY HOSPITAL
PARAWADA
ALL HEALTH INSURANCE PLANS ARE AVAILABLE
CONTACT : 9030481466, 9346788147
ICU OPERATION THEATRES ULTRASOUND
Dr. B.BALAKRSHNA MBBS MS (Ortho) FIJR
Dr. A.SRAVANTHI MBBS MD (General Medicine) Dr.NB (Neuology)
Dr. B. Leela MS (OBSTETRICS & GYNIC)
Dr. Dharmireddi Venkat MBBS DCH (PAEDIATRICS)
Dr. B.Hema Sundar MS (GENERAL SURGEON)
Dr. S. Madhu MD (PAEDIATRICS)

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
Dr. Y.L. NARASINGA RAO
MD (OBG),
Former Professor, HOD Gynecology AMC, KGH
Specialist in
Gynecology, Infertility and Laproscopy
ప్రతి గురువారం
మధ్యాహ్నం 2 గంటల తరువాత
Jagannadha Medicals,
Opposite RTC In Gate, Anakapalli.
Appointment No : 6303664288

డాక్టర్స్‌డే సందర్భంగా సహ వైద్యులకు, సిబ్బందికి, ప్రజలకు, మిత్రులకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలతో...
Dr.Naveen Kolati M.D., (Paed) Consultant Paediatrician
Dr.D.Prasanna Lakshmi M.B.B.S: D.G.O: DNB Obsetrician & Gynasecologist
YASHASVINI NURSING HOME
Anakapalli Road. Cell : 99480 17754

డాక్టర్స్‌డే శుభాకాంక్షలు
డాక్టర్స్ డే సందర్భంగా సహచరవైద్యులకు, మెడికల్ సిబ్బందికి, ప్రజలకు, తోటి మిత్రులకు, అధికారులకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలు
డా॥ యు.రమేష్
వైద్య అధికారి, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం
తాళ్ళపాలెం, కశింకోట మండలం, అనకాపల్లి జిల్లా.

HAPPY DOCTORS' DAY
డాక్టర్స్‌డే సందర్భంగా సహ వైద్యులకు, సిబ్బందికి, ప్రజలకు, ఏజెంట్లకు, మిత్రులకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలు
డా॥ ఎస్.తిరుపతిరావు
వైద్యాధికారి
ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం
కశింకోట మండలం, అనకాపల్లి జిల్లా.

ఎన్‌టిఆర్ ఆసుపత్రిలో మెరుగైన సేవలు

ప్రజాశక్తి- అనకాపల్లి

అనకాపల్లి జిల్లా కేంద్రంలోని ఎన్‌టిఆర్ ఆసుపత్రిలో మెరుగైన వైద్యసేవలందుతున్నాయి. దీంతో ప్రతిరోజూ 1000 నుంచి 1200 మంది ఓపీ రోగులు వస్తుంటారు. వీరికి ఆసుపత్రిలో ఏడు విభాగాల ద్వారా వైద్య సేవలందిస్తున్నారు. గత ఏడాది వరకు సిబ్బంది కొరత వేధించేది. గత ఏడాది గైనిక్, ఆర్థో, ఇఎన్‌టి, ఆప్తాలమిక్, డెర్మటాలజీ విభాగాల్లో స్పెషలిస్టులను నియమించారు. పీడియాట్రిక్, జనరల్ సర్జన్ విభాగాలకు వైద్యులను నియమించాల్సి ఉంది. 15 మంది స్టాఫ్ నర్స్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఆసుపత్రికి మూడు అంబులెన్స్‌లు ఉన్నా ఒకరే డ్రైవర్ ఉన్నారు. దీని వల్ల వాహనాలు ఉన్నా ఒకరే డ్రైవరు కావడంతో అత్యవసర సమయాల్లో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. డ్రైవర్ పోస్టులను భర్తీచేయాల్సి ఉంది.

ఆసుపత్రిలో సుమారు రూ.1.80 కోట్లతో సిటీ స్కాన్‌ను ఏర్పాటుచేశారు. దానికి సంబంధించిన తగిన సిబ్బంది లేకపోవడంతో సిటీ స్కాన్ నిరుపయోగంగా మారింది. దీనికి స్టాఫ్ ఉండాలంటే ఎనిమిది మందిని నియమించాల్సి ఉంది. వీరి కోసం ప్రతినెలా రూ.1,50,000 వరకు జీతాలు చెల్లించాల్సి ఉంటుంది. స్థానిక ప్రజా ప్రతినిధులు, హెల్త్ సెక్రటరీ స్థాయి అధికారులు దీనిపై దృష్టి సారించాల్సి ఉంది. పిపిపి ద్వారా గాని, ప్రభుత్వం నేరుగా సిబ్బందిని నియమించడం ద్వారా ఈ సమస్యను అధిగమించాల్సి ఉంది.

ఇప్పటికే జిల్లా బాలల సత్వర చికిత్స కేంద్రం ద్వారా ముందుగా పుట్టిన పిల్లలకు వైద్య సేవలను అందిస్తున్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం రూ.22 కోట్లతో క్రిటికల్ కేర్ బ్లాక్ 50 పడకల విభాగాన్ని నిర్మిస్తోంది. డిసెంబర్ కల్లా పూర్తిచేసి మరిన్ని అత్యవసర సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

అనకాపల్లి జిల్లాగా ఏర్పడిన నేపథ్యంలో ఆసుపత్రిలో సిబ్బంది పెరగడంతో పాటు రోగుల సంఖ్య నానాటికి పెరుగుతోంది. ఆ మేరకు మందులు కొరత తలెత్తుతోంది. జిల్లా కలెక్టర్ సహకారంతో ఆసుపత్రి అభివృద్ధి నిధులతో అత్యవసర సర్జికల్స్, మందులను కొనుగోలు చేస్తున్నారు. ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సేవలందిస్తున్నారు.

ఓపీ చీటీల కోసం వేచి ఉన్న రోగులు

నొప్పి మాత్రలు అతిగా వాడితే ప్రమాదం

కిడ్నీ వ్యాధులకు అవకాశం

ప్రజాశక్తి -కొత్తకోట

గ్రామీణ ప్రాంతాలలో మోకాళ్ల నొప్పులకు తాళలేక పలువురు రోగులు వైద్యుల సలహా లేకుండానే నొప్పి మాత్రలను విరివిగా వాడుతున్నారని, దీని వల్ల కిడ్నీ వ్యాధులకు గురవుతున్నారని రావికమతం రూరల్ మెడికల్ ప్రాక్టీస్‌నర్ అమర్‌నాథ్ తెలిపారు. దీనిని నివారించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. డాక్టర్ డే సందర్భంగా ప్రజాశక్తితో ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో 30 ఏళ్ల పైబడిన గ్రామీణ ప్రాంత వాసులు మోకాళ్ళ, కీళ్ల వ్యాధులతో సతమతమవుతున్నారని తెలిపారు. ఆ నొప్పులను తట్టుకోలేక స్థానిక మందుల దుకాణాలతో పాటు చిన్న చిన్న పచారీ దుకాణాలలో నొప్పి మాత్రలు కొనుగోలు చేసి వాడుతున్నారని తెలిపారు. వైద్యుల సూచన మేరకు కాకుండా సొంతంగా వాడిన కారణంగా వాటి దుష్ప్రభావల వల్ల కిడ్నీ, మూత్ర సంబంధిత వ్యాధులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కిడ్నీ సంబంధిత వ్యాధులతో నర్సీపట్నం ఏరియా

ఆసుపత్రికి డయాలసిస్ రోగులు వందల సంఖ్యలో హాజరవుతున్నారని చెప్పారు. డైక్లోఫినక్స్ సోడియం, నిమ్స్‌లేడ్, డెక్షమిత్సోన్, ప్రిడ్నిసోలిన్ వంటి స్టెరాయిడ్ మందులను అడ్డూ అదుపు లేకుండా విక్రయాలు చేయడం, వాటిని వాడటం వల్ల మోకాళ్ల నొప్పుల నుంచి కిడ్నీ వ్యాధి గ్రస్తులుగా రోగులు మారుతున్నారని వాపోయారు. ప్రభుత్వం స్పందించి రోగులకు అవగాహన కల్పించాలని అమర్‌నాధ్ కోరారు.

కలుషిత నీటితో ప్రమాదం

కశింకోట వైద్యాధికారి తిరుపతిరావు

ప్రజాశక్తి -కశింకోట

కలుషిత నీటితో ప్రమాదమని, అటువంటి నీటివల్ల 80 శాతం వ్యాధులు వస్తున్నాయని కశింకోట వైద్యాధికారి డాక్టర్ తిరుపతిరావు తెలిపారు. డాక్టర్ డే సందర్భంగా ప్రజాశక్తితో ఆయన పలు వ్యాధుల గురించి వివరించారు. ప్రధానంగా సీజనల్ వ్యాధులపై ముందుగా అవగాహన ఉండాలన్నారు. నిల్వ ఉంచిన ఆహారం తీసుకోవడం, కలుషిత నీరు తాగడం అతిసార వ్యాధికి కారణమవుతాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మలేరియా, డెంగీ జ్వరాలు ఎక్కువగా వస్తున్నాయని, వీటిపై అశ్రద్ధ చేయకుండా సమీపంలోని ఆరోగ్య కేంద్రాలను సంప్రదించాలని

సూచించారు. ప్రధానంగా వర్షాకాలంలో గోరు వెచ్చగా ఉండే నీరు తాగడం వల్ల శరీరంలో బ్యాక్టీరియా చేరదని తెలిపారు. నివసించే పరిసరాల్లో మురుగు నీరు లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

పేదల వైద్యానికి గొప్ప భరోసా కెజిహెచ్

- ఉత్తరాంధ్ర ఆరోగ్య ప్రదాయినిగా గుర్తింపు
- రూ.కోట్ల ప్రభుత్వ, సిఎస్‌ఆర్ నిధులతో అధునాతన సౌకర్యాలు

ప్రఖ్యాతిగాంచిన కెజిహెచ్

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్: ఉత్తరాంధ్ర జిల్లాల పేదల ఆరోగ్య ప్రదాయినిగా పేరుపొందిన కెజిహెచ్‌లో పేదల వైద్యానికి భరోసా ఇచ్చే విధంగాకొన్నాళ్ళుగా అనేక అభివద్ధి పనులను ప్రభుత్వం చేపట్టింది. ప్రభుత్వ నిధులతో పాటు, సిఎస్‌ఆర్ నిధులతో వీటిని అభివద్ధి చేశారు. ఈసరికే అనేక సేవలు అందుబాటులోకి రాగా, మరికొన్ని సేవలు త్వరలోనే అందుబాటులోకి వచ్చే విధంగా చురుకుగా నిర్మాణ పనులు జరుగుతున్నాయి. రూ.11 కోట్లతో అత్యంత ఖరీదైన ఎంఆర్‌ఐ స్కాన్ యంత్రాన్ని ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు ఎంఆర్‌ఐ స్కానింగ్ కెజిహెచ్‌లో అందుబాటులో లేకపోవడంతో అవసరమైన రోగులు ప్రైవేట్‌గా వేలాది రూపాయలు ఖర్చు చేసి ఎంఆర్‌ఐ స్కానింగ్ చేయించుకునే పరిస్థితి ఉండేది. ఇప్పుడు ఆ అవసరం లేకుండా పోయింది.

సిఎస్‌ఆర్ నిధులతో మెరుగైన సౌకర్యాల కల్పన

కెజిహెచ్‌లో జిల్లా పరిధిలోని పలు ప్రభుత్వ రంగ సంస్థల నుంచి సిఎస్‌ఆర్ నిధులు భారీ ఎత్తున సమీకరించి, ఐదు అంతస్తులతో, ఆధునిక వసతులు కల్పించి ప్రత్యేకంగా ఒక సిఎస్‌ఆర్ బ్లాక్‌ను నిర్మించారు. దీంతో ఈ బ్లాక్‌లోకి కొన్ని విభాగాలను మార్పు చేశారు. ఇదే క్రమంలో కార్డియాలజీ కోసం ప్రత్యేకంగా ఒక బ్లాక్‌ను కేటాయించారు. దీనిని అనుగుణంగా మార్పులు చేస్తూ నిర్మాణ పనులు ప్రస్తుతం సాగుతున్నాయి. త్వరలోనే కార్డియాలజీ విభాగం ఇందులోకి మారనుంది. మరికొన్ని విభాగాలను కూడా ఈ బ్లాక్‌లోకి మార్చే ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిసింది.

చిన్నపిల్లలకు వైద్య సేవలు మరింత చక్కగా అందే విధంగా, ఆధునిక సౌకర్యాలతో చిల్డ్రన్స్ వార్డును కొద్ది మాసాల క్రితం అభివద్ధి చేశారు. ఇందులో భాగంగా ఎన్‌ఐసియు, ఎస్‌ఎన్‌సియు వంటి అత్యంత ఆధునిక వైద్య సదుపాయాలను కల్పించారు. ఈ వార్డులో ప్రాణాపాయ స్థితిలో ఉన్న పిల్లల ప్రాణాలను రక్షించడం కోసం, సరైన వైద్యం అందే విధంగా ఆధునిక వసతులు ఎంతగానో దోహదపడుతున్నాయి. ఎస్‌బిఐ అందించిన సి ఎస్ ఆర్ నిధులు రూ.50 లక్షలతో ఓపి విభాగంలో ప్రత్యేకంగా ఒక మిషన్ ఏర్పాటు చేశారు. ఈ మిషన్‌లో రోగికి సంబంధించిన అన్ని రకాల రిపోర్టులు నిక్షిప్తం అవుతాయి. ఇందువల్ల రోగి వైద్యం కోసం సంబంధిత డాక్టర్ వద్దకు వెళ్లే సమయంలో ఈ వార్డు నుంచి రిపోర్టులను ప్రత్యేకంగా తీసుకు వెళ్ళవలసిన అవసరం ఉండదు. వైద్యుని వద్దనే అందుకు సంబంధించిన వివరాలు కంప్యూటర్‌లో స్పష్టంగా, వివరంగా కనిపిస్తాయి. వాటిని పరిశీలించడం ద్వారా రోగికి సరైన వైద్యం అందించడానికి వీలు కలుగుతుంది. వ్యాధి నిర్ధారణకు రక్తపరీక్షలు పాత పద్ధతిలో కాకుండా, ఆధునిక పద్ధతిలో నిర్వహించే ప్రత్యేక సదుపాయం కల్పించారు .అంకోనా ఆర్థిక సాయంతో ఈ సదుపాయం లభించింది. ఇందువల్ల క్యాన్సర్ గుర్తింపు, క్యాన్సర్ పరిస్థితి, గర్భిణులకు అవసరమైన రక్తనమూనాల పరీక్షలను ఆధునిక పద్ధతిలో నిర్వహించే అవకాశం లభించింది. కెజిహెచ్‌లో వైద్య సేవలు పొందడం కోసం, ముందుగా ఒపి టిక్కెట్ తీసుకోవాల్సి ఉంటుంది. ప్రతిరోజు కనిష్టంగా 500 మంది, గరిష్టంగా 1000 మంది వరకు అవుట్‌పేషెంట్లు ఇక్కడ వైద్యసేవలకు వస్తుంటారు. అయితే వీరందరికీ ఇంతవరకు ఒకే కౌంటర్ ఉంది. అది కూడా స్త్రీ, పురుషులకు కలిపి ఉండేది. ఇందువల్ల ఓపిలో నిత్యం రద్దీ ఉండడం, మహిళలు ఇబ్బందులకు గురికావడం జరిగేది. దీనిని గుర్తించి, అదనంగా మరొక కౌంటర్‌ను ఏర్పాటు చేశారు. అదనపు సిబ్బందిని నియమించారు. ఇందులో మహిళల కోసం ప్రత్యేకంగా ఒక కౌంటర్ కేటాయించారు. ఓపి వద్ద వాహనాల పార్కింగ్‌కు ఉన్న అవరోధాన్ని తొలగించారు.

మందులకు తగిన నిధులు

కెజిహెచ్‌లో తరచూ మందుల కొరత ఉండేది. అయితే ఇందుకోసం బడ్జెట్ పెంపుదల చేసి, అవసరానికి సరిపడే విధంగా మందులను సమకూర్చారు. మందుల కొరత అనే సమస్య తలెత్తకుండా ఏర్పాటు చేశారు. క్యాజువాలిటీలో మరికొన్ని సౌకర్యాలు కల్పించడంతోపాటు, అదనంగా బెడ్స్ ఏర్పాటు చేశారు.

పూర్వవిద్యార్థుల సహకారంతో ఎంఎంసికి కొత్త భవనాలు

కెజిహెచ్ ఆవరణలోనే ఆంధ్ర మెడికల్ కళాశాల ఉన్న సంగతి తెలిసిందే. వందేళ్ళ క్రితం ఏర్పాటైన మెడికల్ కళాశాల భవనం చాలా పాత పడింది. కొత్త భవనం నిర్మాణం కోసం చాలా కాలంగా ప్రయత్నిస్తూ వచ్చారు. ఈ నేపథ్యంలో ఇదే కళాశాలలో చదువుకొని, ఇతర దేశాలలో వైద్యులుగా రాణించిన అనేకమంది వైద్యులు, అలాగే విశాఖ తో పాటు దేశంలో మరికొన్ని రాష్ట్రాలలో స్థిరపడ్డ ఈ కాలేజీ పూర్వ విద్యార్థులైన డాక్టర్లు కలిసి పెద్ద మొత్తంలో నిధులు సమకూర్చారు. మెడికల్ కాలేజీ సెంటినరీ ఉత్సవాల సందర్భంగా, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ ఇచ్చిన పిలుపుమేరకు వారంతా స్పందించి నిధులు ఇవ్వడంతో, బహుళ అంతస్తుల కొత్త భవనం నిర్మాణం మెడికల్ కాలేజీ కోసం జరుగుతోంది.

అన్ని వార్డుల్లోనూ తాగునీటికి ఆర్‌ఒ ప్లాంట్‌లు

అన్ని ఆధునిక సౌకర్యాలతో నిర్మిస్తున్న ఈ భవనం త్వరలోనే అందుబాటులోకి రానుంది.అన్ని వార్డులలో మంచినీటి సమస్యను అధిగమించడంతోపాటు, స్వచ్ఛమైన మంచినీటిని అందివ్వడం కోసం ప్రతి వార్డులో ఆర్‌ఓ మిషన్లను ఏర్పాటు చేశారు. రోగులకు అందిస్తున్న భోజనం బడ్జెట్‌ను రూ.40 నుంచి ఒకేసారి రెట్టింపు చేసి రూ.80 అందిస్తున్నారు. గర్భిణులకు కేజీహెచ్ అందించే పౌష్టికాహారానికి ఇంత వరకు ఉన్న బడ్జెట్‌కు మరో రూ.100 మంచి పౌష్టికాహారం అందిస్తున్నారు.

రోగుల సహాయకుల కోసం వసతి

టి.సుబ్బరామిరెడ్డి పార్లమెంట్ సభ్యునిగా ఉన్న సందర్భంలో, ఆయన సమకూర్చిన నిధులతో ప్రత్యేకంగా రోగుల సహాయకుల కోసం ఒక భవనాన్ని నిర్మించారు. కొంతకాలం ఈ భవనంలోనే రోగుల సహాయకులు ఉండేవారు. తర్వాత అది పాడవడం, నిరుపయోగంగా ఉండడంతో, దానిని మళ్లీ ఆధునికరించి, రోగుల సహాయకులకు అన్ని సౌకర్యాలు కల్పించి తిరిగి అందుబాటులోకి తెచ్చారు .ఇందు కోసం కెజిహెచ్ నిధులు ఖర్చు చేశారు.

ఎంఎంసి నిధులతో ప్రవేశ మార్గాల అభివృద్ధి

మెడికల్ కాలేజీ సెంటినరీ ఉత్సవాలలో భాగంగా,కెజిహెచ్ ఇన్ గేట్, అవుట్ గెట్ ప్రవేశ మార్గాలను అద్భుతంగా పూర్తిగా మార్పు చేశారు. కెజిహెచ్‌కు గతంలో వచ్చి, మరోసారి కొత్తగా వచ్చిన వారికి ఈ ప్రవేశ మార్గాలు చూస్తే ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురికాక తప్పదు. అంత అందంగా వీటిని నిర్మించారు .ఆంధ్ర మెడికల్ కాలేజీకి వెళ్లాలన్నా,తిరిగి వెలుపలకు రావాలన్నా ఈ మార్గాలనే వినియోగించుకోవలసి ఉంటుంది.అందుకే వీటి ఖర్చును ఆంధ్ర మెడికల్ కాలేజీ నుంచి భరించారు.

పూర్వ కలెక్టర్ కృషితో మెరుగైన సౌకర్యాలు

కెజిహెచ్‌లో ఇన్ని అభివద్ధి పనులు జరగడానికి ప్రభుత్వం కృషి మాత్రమే కాకుండా, మొన్నటి వరకూ జిల్లా కలెక్టర్‌గా పని చేసిన డాక్టర్ ఎ.మల్లికార్జున చేసిన కృషి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ఆయన కెజిహెచ్ అభివద్ధి కమిటీ చైర్మన్‌గా కూడా ఉండటంతో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని సౌకర్యాలను మెరుగుపరచడంతోపాటు అవసరమైన ఆధునిక సౌకర్యాలను అందుబాటులోకి వచ్చేందుకు విశేషంగా కృషి చేశారని చెప్పక తప్పదు. ఎప్పటికప్పుడు సమీక్షలు జరుపుతూ అభివృద్ధి పనులను పరుగులు పెట్టించారు

ఆసుపత్రిలోని అధునాతన ఆపరేషన్ థియేటర్

డాక్టర్స్ డే సందర్భంగా
వైద్యులకు,
సిబ్బందికి, ఏజెంట్లకు,
మిత్రులకు,
డాక్టర్స్‌డే
శుభాకాంక్షలు
డా॥ సిహెచ్.అప్పారావు
రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్
డా॥ సిహెచ్.వి.ఎల్. స్రవంతి
BDS
స్రవంతి క్లినిక్
మెయిన్‌రోడ్డు, రావికమతం, అనకాపల్లి జిల్లా

డాక్టర్స్ డే సందర్భంగా
వైద్యులకు, సిబ్బందికి,
ప్రజలకు, ఏజెంట్లకు, మిత్రులకు,
డాక్టర్స్‌డే శుభాకాంక్షలతో...
డాక్టర్ బి.శ్రీరామమూర్తి
(BSC, LA, MS)
శ్రీ కనకమహాలక్ష్మి క్లినిక్ రిజిష్టర్డ్ నెం. 4764
వడ్డాది, బుచ్చెయ్యపేట మండలం. సెల్ : 9491551592
బావిశెట్టి రమణబాబు కాంపౌండర్

డాక్టర్స్‌డే శుభాకాంక్షలు
డాక్టర్స్‌డే సందర్భంగా సహ వైద్యులకు, సిబ్బందికి,
ప్రజలకు, మిత్రులకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలతో...
DR. SHALINI'S
: 8688351244
పూర్ణ డెంటల్ కేర్
దృఢమైన పళ్ళు - అందమైన చిరునవ్వు మా బాధ్యత....
ఫిక్స్‌డ్ పళ్ళు అమర్చబడును * రూట్ కెనల్ ట్రీట్‌మెంట్ * ఇంప్లాంట్ పళ్ళు * ఎత్తు & వంకర పళ్ళు సరిచేయుట * జ్ఞానదంతం సర్జరీలు
శ్రీకన్య థియేటర్ డౌన్, నర్సీపట్నం
అడ్డురోడ్డు, ఎస్.రాయవరం మండలం

HAPPY DOCTORS' DAY
డాక్టర్స్ డే సందర్భంగా
వైద్యులకు, సిబ్బందికి,
డాక్టర్స్‌డే
శుభాకాంక్షలతో...
ప్రజాశక్తి అభిమాని-కొయ్యూరు
కొయ్యూరు మండలం,
అల్లూరి జిల్లా.

HAPPY DOCTORS' DAY
SRI LALITHA NURSING HOME
CHOOSE SAFE & BE SAFE
SRI LALITHA MULTI-SPECIALITY HOSPITAL
K.P.Peta Road, Narsipatnam, Ph : 08932-235210,
Cell : 9618551521, E-Mail : srilathanursinghome@gmail.com
Dr. A.Suryanarayan
MBBS MS (Gen.Surgery)
37 Years of Experience in Treating Medical and Surgical Diseases
Dr. A.Sree Devi
MBBS MD
35 Years of Experience in Treating General and Gynaecology Diseases
Dr. A.Sruthi
MBBS MD (DVL)
Fellowship in Cosmetology Laser & Hair Rejunlivatior Specialised in Treating
Dr. A.Hanu Tej
MBBS MS (Ortho)
Fellowship in Arthoscopy and Sports Medicine Specialized in treating Accident and Sports Injuries

మహనీయుడు కొరటాల

నేడు ఆయన వర్ధంతి

కామ్రేడ్ కొరటాల తొలి తరానికి చెందిన కమ్యూనిస్టు. స్వాతంత్ర్యానికి ముందే విద్యార్థి ఉద్యమాల్లో చురుగ్గా ఉంటూ తదనంతరం కమ్యూనిస్టు పార్టీలోకి వచ్చారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శిగా, పొలిట్‌బ్యూరో సభ్యునిగా బాధ్యతలు నిర్వహించిన కొరటాల వ్యవసాయ కార్మిక, రైతు ఉద్యమాల్లో గణతికెక్కారు. వృత్తిదారుల సమస్యలపై అవిరళ కృషి జరపడం ఆయనలోని ప్రత్యేకత. ఏ సమస్యనైనా లోతుగా అధ్యయనం చేసి, డిమాండ్లు రూపొందించి, వాటి సాధనకు పోరాట, ఆందోళనా కార్యక్రమాలు చేపట్టేవారు. తద్వారా ఆయా వర్గ ప్రజల మన్ననలను చూరగొనేవారు. చేనేత సమస్యలను చేపట్టి వారిలో ఒకరిగా మారిపోయారు. గీత కార్మికుల సమస్యలపైనా ఆయనకు సమగ్ర అవగాహన ఉంది. జులై 1న ఆయన వర్ధంతి. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు.. ఆయనతో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు.

రాష్ట్ర యువజన సంఘం (డివైఎఫ్ఐ) బాధ్యతలు చేపట్టడానికి 1984లో నేను నాటి రాష్ట్ర కేంద్రమైన విజయవాడ వచ్చినప్పటి నుంచి కొరటాలతో ప్రత్యక్ష సంబంధాలు ఏర్పడ్డాయి. పార్టీ తరపున ఆయన యువజనోద్యమాన్ని గైడ్ చేసేవారు. ఆయనిచ్చిన ప్రోత్సాహంతోనే బహుముఖ కార్యక్రమాలు చేపట్టి డివైఎఫ్ఐని చురుకైన రాష్ట్రవ్యాపిత సంఘంగా రూపొందించగలిగాం. సంక్రాంతి ఆటల పోటీలను రాష్ట్రవ్యాపిత ఉద్యమంగా మార్చడంలో ఆయన పాత్ర చాలా ఉంది. నిరుద్యోగ సమస్యపై వినూత్నంగా అంచెలంచెల ఉద్యమం చేపట్టాం. దాని కొనసాగింపుగా చలో హైదరాబాద్‌కి వేలాది మందిని కదిలించి ఆఖరికి ప్రభుత్వోద్యోగాలపై అప్పటి వరకున్న నిషేధాన్ని తొలగింపు చేసుకోగలిగాం. యువజనోద్యమ చరిత్రలో నిలిచిపోయే విధంగా రెండుసార్లు ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర యువజనోత్సవాలు నిర్వహించాం. కామ్రేడ్ కొరటాల ప్రోద్బలంతో అంతర్జాతీయ యువజన సంవత్సరాన్ని దీనికి ఆలంబనగా చేసుకున్నాం. తుపాను, వరదలు, కరువు వంటి ప్రకృతి బీభత్సాలు జరిగినప్పుడు వెనువెంటనే రంగంలోకి దిగి సహాయ కార్యక్రమాలు అందించే విధంగా యువజన సంఘాన్ని ఆయన గైడ్ చేశారు. ఇలాంటి సహాయ కార్యక్రమాల నిమిత్తమే మావోయిస్టుల నిర్బంధం దారుణంగా ఉన్నప్పుడు భద్రాచలం డివిజన్ చింతూరు ప్రాంతంలో వరద సహాయ కార్యక్రమాల్లో అమరజీవి కామ్రేడ్ శ్యామల వెంకటరెడ్డితో కలసి ప్రత్యక్షంగా 20 రోజులు పాల్గొన్నాను. అదొక మరుపురాని అనుభవం. మహబూబ్‌నగర్ జిల్లాలో ఆకలి చావులు సంభవించినప్పుడు కూడా ఇలాగే యువజన సంఘం కార్యకర్తలను అంబలి కేంద్రాల నిర్వహణకు ఆయన సూచన మేరకే పంపాం. యువజనోద్యమంలో పని చేసిన కాలంలో ఇలాంటి అనుభవాలెన్నో కామ్రేడ్ కొరటాలతో కలసి పెనవేసుకుపోతాయి.

ఆ తర్వాత యువజన సంఘం నుంచి రైతు సంఘానికి మారాక కామ్రేడ్ కొరటాలతో కలసి ప్రత్యక్షంగా పనిచేసే అవకాశం వచ్చింది. అప్పుడే ఆయన పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. అప్పటి వరకు ఆయనే రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి. యువజన సంఘంలో ఉండగానే రైతాంగానికి సంబంధించిన అనేక సమస్యలపై మమ్ములను కూడా భాగస్వాములను చేసేవారు. ప్రకాశం జిల్లా రైతుల ఆత్మహత్యలను వెలుగులోకి తెచ్చి దానిపై నాటి ఎన్‌టిఆర్ ప్రభుత్వం కదిలేలా ఉద్యమం చేపట్టారు. అందులో ఆయన ప్రత్యక్ష పాత్రధారి. గ్రామ గ్రామాన జాతాలు నిర్వహించి ఆ సమస్యకు ప్రాధాన్యతను కల్పించారు. మొదట అంగీకరించక పోయినా తదుపరి ప్రభుత్వం దిగొచ్చింది. నాటి జిల్లా కలెక్టర్ జయప్రకాశ్ నారాయణ దీనిపై ప్రభుత్వానికి నివేదిక పంపారు. తర్వాత నీటి వనరుల కల్పనకు అనేక ఎత్తిపోతల పథకాలను చేపట్టడంతో రైతాంగానికి కొంత ఊరట లభించింది. ఇలాంటి ఉద్యమాల ఫలితంగానే నాటి విపి సింగ్ ప్రభుత్వం వామపక్షాల మద్దతుతో రుణమాఫీ పథకం ప్రకటించింది. దీన్ని అమలు చేయించడంలో కొరటాల తీవ్రంగా ప్రయత్నించారు. 1991లో పివి.నరసింహారావు సంస్కరణలను ఆరంభించి రైతాంగంపై అనేక భారాలు మోపారు. ప్రకాశం జిల్లాలో ఆరంభమైన ఆత్మహత్యలు తదనంతరం రాష్ట్రవ్యాపితమయ్యాయి. సంస్కరణల మొదటి దెబ్బ రైతాంగంపైనే పడింది. ఎరువులపై సబ్సిడీ తగ్గించి రేట్లు పెంచారు. అవీ దొరక్క రైతాంగం ఆందోళనకు దిగితే చిలకలూరిపేటలో కాల్పులు జరిగి ఇద్దరు రైతులు మరణించారు. అవే సంస్కరణలను మరింత వేగంగా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయ్యాక కొనసాగించారు. వాటి ఆరంభమూ రైతాంగంపైనే పడింది. 1997లో విద్యుత్, నీటితీరువా రేట్లు పెంచారు. నాడు పశ్చిమగోదావరి జిల్లా కాల్దారిలో కాల్పులు జరిగి ముగ్గురు రైతులు ప్రాణాలు కోల్పోయారు. కొరటాల సూచనపై కామ్రేడ్ బోడేపూడితో కలసి వెంటనే దుర్ఘటన స్థలానికి చేరుకొని రైతులకు సంఘీభావంగా నిలబడ్డాం. ఇలాంటి సందర్భాలలో రైతాంగాన్ని కదిలించి రాష్ట్రవ్యాపితంగా నిరసన ప్రదర్శనలు నిర్వహించాం. అన్ని రైతు సంఘాల్లా కాకుండా మన రైతు సంఘం పేద రైతుల సమస్యలపై ప్రత్యేక కృషి చేయాలనేవారు. అందులో భాగంగానే కౌల్దార్ల సమస్యలు, పాల రైతుల, కూరగాయల రైతుల సమస్యలు తీసుకొని కృషి చేయాలనుకున్నాం. ఇలా రైతాంగ సమస్యలను అధ్యయనం చేయడంలో, వాటికి పరిష్కారాలు చూపించడంలో ఆయనకు ఆయనే సాటి. ప్రజలు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పట్టీ పట్టనట్లు వ్యవహరించేవారిని సున్నితంగా మందలించి కార్యరంగంలోకి దించడానికి సహనంతో ప్రయత్నించేవారు. రైతు సంఘ నిర్మాణాన్ని విస్తరింప చేసుకోవాలంటే దానికి ప్రత్యేకంగా కేడర్ కావాలి. వారిని రోజువారీ పనిలో భాగస్వాముల్ని చేయాలి. నిర్మాణంలో ఇముడ్చుకోవాలి. ఈ కృషిలో కొరటాల తోడ్పాటు అద్భుతం.

2000 సంవత్సరంలో రైతు సంఘం నుండి ప్రజాశక్తి బాధ్యతల్లోకి మారాను. అప్పుడు కూడా ఆయనతో సన్నిహితంగా మెలిగే అవకాశం వచ్చింది. నాడు ఆయన ప్రజాశక్తి సాహితీ సంస్థకు ఛైర్మన్‌గా ఉండేవారు. చాలా చురుగ్గా ఉండేవారు. రాజకీయ కార్యకలాపాలతో ఎంత బిజీగా ఉన్నా ప్రజాశక్తికి తగినంత సమయం కేటాయించేవారు. పత్రిక అభివృద్ధిలో ఆయన పాత్ర ఎన్నదగింది. సుందరయ్య, మోటూరు హనుమంతరావుల తర్వాత ప్రజాశక్తి పెరుగుదలలో కొరటాల పాత్రనే చెప్పుకోవాలి. కొత్త ఎడిషన్లు, జిల్లా టాబ్లాయిడ్స్, సబ్ సెంటర్లు పెట్టడంలో ఆయన పాత్ర చాలా ముఖ్యమైంది. సర్క్యులేషన్ పెంపుదలకు నిరంతరాయంగా తపన పడేవారు. ప్రజాశక్తి ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోకుండా నిలదొక్కుకోవడంలో ఆయన పాత్రను విశేషంగా చెప్పుకోవాలి. ఇలా ఆయన ఏ రంగంలో ఉన్నా ఇది తన పని, ఇది తన పని కాదు అనుకుంటూ యాంత్రికంగా వ్యవహరించేవారు కాదు. ఎక్కడ తన అవసరం ఉన్నా అక్కడ ఆయనుండేవారు.

కామ్రేడ్ కొరటాల ఎమ్మెల్యేగా చేశారు. సీనియర్ రాజకీయ నాయకుడు. అనేక మంది ఉన్నతాధికారులతో, రాజకీయవేత్తలతో మంచి సంబంధాలుండేవి. అనేక మంది ముఖ్యమంత్రులు ఆయనకు బాగా తెలుసు. కానీ అహంకారం ఆయన దరిదాపుల్లోకి కూడా రాలేదు. ఎప్పుడూ నవ్వుతూ, స్నేహంగా ఉండేవారు. చాలా మంది తమకన్నా జూనియర్లతో స్నేహంగా ఉండలేరు. కాని కొరటాలకు వయసుతో నిమిత్తం లేదు. ఎంత చిన్న పిల్లలైనా భుజంపై చేయేసి ఏరా బాబూ అంటూ పలకరించేవారు. అవతలవారు పులకరించి పోయేవారు. ఆయన చిన్నవాళ్లను ఏరా అంటే ఎవరూ అమర్యాదగా తీసుకునేవారు కాదు. అలా పిలవకపోతేనే బాధపడేవారు. అదే ఆయనలోని ప్రత్యేకత. అందరితో వ్యక్తిగతంగా మంచి సంబంధాలుండేవి. కలివిడిగా ఉండేవారు. కార్యకర్తల పట్ల ఆపేక్ష ప్రదర్శించేవారు.

ఎవరికైనా ఏదైనా సమస్య వస్తే కొరటాల దగ్గర స్వేచ్ఛగా చెప్పుకోవచ్చనే భరోసా ఉండేది. అలాంటి చనువును ఆయనిచ్చేవారు. అదే సమయంలో నిర్మాణ చట్రాన్ని దాటేవారు కాదు. తప్పు చేసిన వారిని ఓపిగ్గా సరిదిద్దడానికి ప్రయత్నించేవారు. ఎవరు ఇబ్బంది పడుతున్నా –అది ఆర్థిక సమస్యే కావచ్చు లేదా వ్యక్తిగత, కుటుంబపరమైన సమస్య కావచ్చు– వాటిని పరిష్కరించడానికి తోడ్పడేవారు. కార్యకర్తలతో అలాంటి సన్నిహిత సంబంధాలు చాలా తక్కువ మంది నాయకుల్లోనే చూస్తాం. ఇది కొరటాలలోని ప్రత్యేక కళ.

నిరంతరాయంగా ప్రజల మధ్యనే ఉండటం, వారి గురించే ఆలోచించడం, వారి సమస్యలు తెలుసుకోవడం, వాటికి పరిష్కారాలు వెతకడం కొరటాల నిత్యకృత్యం. అందుకే ఆయన్ను ప్రజల మనిషి అనొచ్చు. పదవున్నా లేకున్నా ఆయన వైఖరిలో ఎలాంటి మార్పూ ఉండేది కాదు. పదవుల కోసం ఏనాడూ తపన పడలేదు. కార్యకర్తలతో సన్నిహితంగా మెలగడం, వారు చెప్పే విషయాలు వినడం, పరిష్కారాలు సూచించడం కమ్యూనిస్టుగా ఆయనలోని ఒక ప్రత్యేకత. ఇన్ని సుగుణాలున్న కామ్రేడ్ కొరటాల సత్యనారాయణ పేరు విశాఖ ఎడిషన్ భవనానికి పెట్టడం శుభపరిణామం. జులై 1న ఆయన వర్ధంతి సందర్భంగా ప్రజాశక్తి విశాఖ ఎడిషన్ ప్రతి ఏటా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది.

డాక్టర్స్‌డే శుభాకాంక్షలు

కృష్ణ ప్రథమ చికిత్స కేంద్రం
ఎల్.రామకృష్ణ, R.M.P
రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్
సెల్ : 9441019907
సంప్రదించు వేళలు
ఉ॥ 9గం॥ల నుండి మ॥ 2గం॥ల వరకు
సా॥ 4గం॥ల నుండి రాత్రి 8గం॥ల వరకు
పాత బస్టాండ్ దేవితల్లి గుడి దగ్గర, చోడవరం

డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు, ఏజెంట్లకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు, డాక్టర్లుకు హృదయపూర్వక శుభాకాంక్షలు
డా॥ డి.నిర్మల MBBS
మరియు పి.హెచ్.సి. సిబ్బంది
చోడువాడ
కె.కోటపాడు మండలం, అనకాపల్లి జిల్లా.

డాక్టర్స్‌డే శుభాకాంక్షలు
డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు, సిబ్బందికి, ప్రజలకు, ఏజెంట్లకు, మిత్రులకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలు
పి.త్రినాధరావు
శ్రీ మారుతి గణేష్ మెడికల్స్ & జనరల్ స్టోర్స్
మెయిన్‌రోడ్, ఎ.కోడూరు జంక్షన్, కె.కోటపాడు మండలం, అనకాపల్లి జిల్లా.
ఫోన్: 242353, సెల్: 99899 113500

డాక్టర్స్‌డే శుభాకాంక్షలు

ఆర్.గోవిందరావు, R.M.P. DOCTOR
శ్రీ శ్రీనివాస పద్మావతి మెడికల్స్ & జనరల్ స్టోర్స్
మెయిన్‌రోడ్, వెంకన్నపాలెం, చోడవరం మండలం.
సెల్ : 9959793598

డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు, మెడికల్ సిబ్బందికి, ప్రజలకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలు

డా॥ డి.సంధ్యారాణి M.B.B.S.
మెడికల్ ఆఫీసర్, తురకలపూడి
మరియు పి.హెచ్.సి. సిబ్బంది - తురకలపూడి
బుచ్చయ్యపేట మండలం, అనకాపల్లి జిల్లా.

డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు, సిబ్బందికి, ప్రజలకు, ఏజెంట్లకు, మిత్రులకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలు

డాక్టర్ వి.చంద్రశేఖరరావు M.B.S.
శ్రీ మహేశ్వరి క్లినిక్
Regd. No. 4647 Cell : 9908342876
సాయి మెడికల్స్
ప్రొ॥ వి.వెంకటరమణ B.Sc., D.Pham.,
వడ్డాది గ్రామం, బుచ్చయ్యపేట మండలం

డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు, మెడికల్ సిబ్బందికి, ప్రజలకు, అధికారులకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలు

సిహెచ్.వి.రమణ, R.M.P DOCTOR
Cell : 9966398443

హనుమాన్ క్లినిక్
ఫస్ట్ ఎయిడ్ సెంటర్
బుక్కా వీధి, చోడవరం

డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు, సిబ్బందికి, ప్రజలకు, ఏజెంట్లకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలు
SR డయగ్నోస్టిక్ సెంటర్
కంప్యూటర్ రైజ్‌డ్
ఇచ్చట అన్ని రక్త పరీక్షలు చేయబడును.
ECG సౌకర్యం కలదు.
షుగర్, కిడ్నీ, లివర్, కామేర్లు, థైరాయిడ్, కొలెస్ట్రాల్, ప్రెగ్నెన్సీ, మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ మొదలగు అన్ని రకముల రక్త పరీక్షలు చేయబడును.
ఫోన్ : 9550077781
ఆనందపురం గ్రామం, కె.కోటపాడు మండలం, అనకాపల్లి జిల్లా.

డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు, మెడికల్ సిబ్బందికి, ప్రజలకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలు

ఎస్.రమేష్ R.M.P. DOCTOR
సప్తగిరి మెడికల్స్
వెంకన్నపాలెం, చోడవరం మండలం
సెల్: 8790647887

డాక్టర్స్‌డే శుభాకాంక్షలు

డాక్టర్ కె.సునీల్ M.S.
Consultant General Surgeon
లత హాస్పిటల్
Cell : 7799303531 8978984444
ప్రభాకర్‌పాన్‌షాపు దగ్గర కో-ఆపరేటివ్ కోలనీ, పార్క్ గ్రంథాలయం దగ్గర చోడవరం, అనకాపల్లి జిల్లా.

ఫిట్స్‌పై అపోహలొద్దు

సకాలంలో వైద్యం అందిస్తే తగ్గించొచ్చు - అభయ ఆరోగ్య హాస్పిటల్ వైద్యులు డాక్టర్ హరిబాబు

ప్రజాశక్తి-చోడవరం రూరల్

ఫిట్స్ (మూర్ఛ) వ్యాధిపై ప్రజలకు సరైన అవగాహన లేక తగ్గని రోగంగా అపోహపడుతున్నారని అభయ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ఎల్.హరిబాబు చెప్పారు. డాక్టర్స్ డే సందర్భంగా ప్రజాశక్తితో ఫిట్స్ వ్యాధిపై ఆయన పలు విషయాలు పంచుకున్నారు. ఫిట్స్ వ్యాధి వస్తే జీవితాంతం ఉంటుందని, వాళ్లు ఏ పనీ చేసుకోలేరని, పెళ్లి, సంసార జీవితానికి పనికిరారని అపోహ ఉందని తెలిపారు. ఫిట్స్ వచ్చిన వారికి ఇనుపరాడ్డుతో వాతలు పెట్టడం, చెప్పుతో కొట్టడం, తాళాల గుత్తి చేతిలో పెట్టడం, దెయ్యం పట్టింది అని చెప్పి పూజలు, తాయత్తులు కట్టడం వంటి ఎన్నో మూఢనమ్మకాలు ఉన్నాయని చెప్పారు.

భారతదేశంలోని ప్రతి ప్రాంతంలోనూ ఫిట్స్ వ్యాధిగ్రస్తులు ఉన్నారని, ప్రతి 1000 మందిలో ఐదు నుంచి ఆరు మంది ఈ వ్యాధితో బాధపడుతున్నారని తెలిపారు. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ (డబ్ల్యుహెచ్ఒ) నివేదిక ప్రకారం భారతదేశంలో 1.20 కోట్ల మంది ఈ వ్యాధితో బాధపడుతున్నారని పేర్కొన్నారు. ఒకప్పటి రోజులు మాదిరి కాకుండా ఇప్పుడు ఫిట్స్‌కు సరైన ట్రీట్మెంట్ అందుబాటులో ఉందని తెలిపారు. సకాలంలో ఈ వ్యాధిని గుర్తించి సరైన ట్రీట్మెంట్ ఇస్తే ఫిట్స్ రోగుల సంఖ్య తగ్గించొచ్చని చెప్పారు.

ఫిట్స్ వ్యాధి కనబడిన వెంటనే హాస్పిటల్‌లో చూపిస్తే సరైన ట్రీట్మెంట్ అందించి నూటికి 90 శాతం తగ్గించే అవకాశముందని వివరించారు. చాలామందికి సరైన అవగాహన లేక ఫిట్స్ మందులను సంవత్సరాల తరబడి వాడుతున్నారన్నారు. దీనివల్ల సైడ్ ఎఫెక్ట్స్ వస్తున్నాయని తెలిపారు. అనుభవజ్ఞులైన డాక్టర్లను సంప్రదిస్తే వారికి ఫిట్స్‌కు సంబంధించిన రక్త పరీక్షలు, ఇఇజి, సీటీ స్కాన్ లేదా తలకు ఎంఆర్ఐ చేయించి, వాటిని పేషెంట్ క్లినికల్ హిస్టరీతో జతపరిచి ఫిట్స్ వ్యాధి రకాన్ని నిర్ధారిస్తారని వివరించారు. ఆ వ్యాధి రకాన్ని బట్టి సరియైన మందులు ఇవ్వడం వల్ల ఫిట్స్‌ను నివారించవచ్చని తెలిపారు. గతంలో మాదిరిగా కాకుండా ఇప్పుడు రెండేళ్లు మందులు వాడితే ఫిట్స్ పూర్తిగా నయం అవుతుందని చెప్పారు. ఒకవేళ మందులు వాడినా వ్యాధి నయం కాకుంటే సర్జరీ ద్వారా కంట్రోల్ చేయవచ్చని వివరించారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

డాక్టర్ అయ్యప్ప, చిన్న పిల్లల వైద్య నిపుణులు

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ : సీజన్ నుంచి మరో సీజన్‌లోకి ప్రవేశించే ముందు రకరకాల ఇన్‌ఫెక్షన్లు దాడి చేస్తాయి, చల్లని వాతావరణం వైరస్‌ల పెరుగుదలకు అనుకూలంగా ఉంటుంది. అందువల్ల ప్రస్తుత సీజన్‌లో వైరల్ ఇన్‌ఫెక్షన్లు, జ్వరాల ప్రభావం తీవ్రంగా ఉంటుంది. ప్రతి పది మందిలో ముగ్గురు లేదా నలుగురికి జలుబు, ఇద్దరు లేదా ముగ్గురికి జ్వరంతో కూడిన వైరల్ ఇన్ఫెక్షన్లు సాదారణంగా వస్తుంటాయి. ఈ నేపథ్యంలో సీజన్ మార్పులో వచ్చే వ్యాధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ అయ్యప్ప డాక్టర్స్ డే సందర్భంగా ముచ్చటించి పలు సూచనలు చేశారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే...

వైరల్ ఫీవర్స్ ఎందుకు వస్తాయి ?

వైరల్ ఫీవర్ గాలి ద్వారా ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందుతుంది. కొన్నిసార్లు శ్వాసనాళాల ద్వారా కూడా వ్యాపిస్తుంది. కలుషిత నీరు, ఆహారం తీసుకున్నప్పుడు కూడా వైరల్ ఫీవర్స్ విజృంభిస్తాయి. రక్తంలో ఉండే తెల్లరక్త కణాల సంఖ్య క్రమంగా తగ్గడంతో శరీరంలో వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోతుంది. ఈ ఇన్‌ఫెక్షన్లు, జ్వరాలు, పిల్లల్లో చాలా త్వరగా వ్యాప్తి చెందుతాయి. జన సముదాయం ఎక్కువగా ఉన్నచోట వైరస్ ఎక్కువగా ఎదుర్కోవాల్సి వస్తుంది. అందుకే జ్వరాలు పిల్లల్లో త్వరగా వ్యాప్తి చెందుతాయి.

వైరల్ ఫీవర్ లక్షణాలు ఏమిటి?

వైరల్ ఫీవర్ సోకితే ఒళ్లు నొప్పులు, జ్వరం, నీరసం, నిస్సత్తువ, స్కిన్ రాషెస్, వికారం, తలనొప్పి, ఆకలి మందగించడం, గొంతునొప్పి, ముక్కు కారడం, దగ్గు, గొంతు నొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి. లక్షణాల తీవ్రత తగ్గడానికి వ్యాధి నుంచి ఉపశమనం కలగడానికి మాత్రమే మందులు ఉపకరిస్తాయి.

వైరల్ ఫీవర్‌కు ప్రథమ చికిత్స ఏమిటి?

వైరల్ ఫీవర్ లక్షణాలలో రెండు మూడు కనిపించినా ఎక్కువగా నీళు తాగించాలి. దీని వల్లన శరీరం డిహైడ్రాషన్‌కు గురికాకుండా ఉంటుంది. త్వరవాత తగినంత విశ్రాంతి ఇవ్వాలి. తేలికపాటి ఆహారం ఇవ్వాలి. తాజా మెంతి వాటర్ తాగించాలి. దీంతో వైరస్ నాశనం (మిగతా 8లో..)



గ్రామీణ రోగులకు అభయం అక్షయ

ప్రజాశక్తి -నర్సీపట్నంటౌన్: నర్సీపట్నం పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంత రోగులకు వైద్యసేవల పరంగా భరోసాగా ఉంటూ అక్షయ ఆసుపత్రి మెరుగైన, నాణ్యమైన వైద్యసేవలను అందిస్తోంది. నర్సీపట్నం పెద్ద బొడ్డేపల్లిలో సువిశాలమైన ప్రాంగణంలో అక్షయ హాస్పిటల్ నిర్మించారు. కీళ్ళ వ్యాధులతో బాధపడుతున్న రోగులకు నర్సీపట్నంలోనే మొట్టమొదటిసారిగా డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా నిబంధనల ప్రకారం వైద్య సేవలు అందిస్తోంది అక్షయ ఆసుపత్రి. ఆరోగ్యశ్రీ ద్వారా ఎటువంటి ఖర్చు లేకుండా అనేక సేవలు అందిస్తున్నారు. ప్రత్యేకంగా జనరల్, సర్జికల్ విభాగాలను పురుషులు, మహిళలకు వేర్వేరుగా ఏర్పరిచి ఆరోగ్యశ్రీలో అర్హులైన వ్యాధిగ్రస్తులకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారు.

అక్షయ హాస్పిటల్ నర్సీపట్నంలోని మహోన్నత మెడికల్ హబ్‌గా వెలుగొందుతోంది. ప్రత్యేకమైన వార్డులలో రోగులకు వసతి సౌకర్యాలను కల్పించడంతో పాటు నిరంతర వైద్యులు, సిబ్బంది పర్యవేక్షణలో రోగులకు అక్షయ ఆసుపత్రిలో మెరుగైన సేవలను అందిస్తున్నారు. పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించడమే లక్ష్యంగా ఎంతో కృషి తో అక్షయ ఆస్పత్రి నిర్మించినట్లు అక్షయ ఆస్పత్రి ఫౌండర్ మల్లిక్ సుర్ల తెలియజేశారు. థైరాయిడ్, ఆర్థోపెడిక్ సేవలు, ఎముకల గాయాలతో బాధపడే రోగులకు సిమెంట్ కట్లు, ఇంప్లాంట్, రిమూవల్ ఆర్థ్రోపెడిక్, అపెండిక్స్, హెర్నియా, హైడ్రోసెల్, వివిధ రోగులకు సంబంధించి జనరల్ సర్జరీ సేవలను అందిస్తున్నటు డాక్టర్ మల్లిక్ సుర్ల వెల్లడించారు. జనరల్, సర్జరీ విభాగాలలో వైద్య సేవలు అందిస్తున్నామని, గతంలో ఆరోగ్యశ్రీలో వివిధ రోగాలకు ఉచిత శస్త్రచికిత్సకు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఒడిదొడుకులకు లోనయ్యే ప్రజలు ఇబ్బంది పడుతుండటం చూసి అక్షయ ఆసుపత్రి నిర్మాణం చేపట్టామన్నారు.గతకాలంలో ఆర్థోపెడిక్ సర్జరీలకు విశాఖపట్నం కాకినాడ తదితర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేది. అటువంటిది ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్యం అందించాలనే లక్ష్యంతో అక్షయ ఆసుపత్రిని నిర్మించినట్లు డాక్టర్ మల్లిక్ సుర్ల తెలిపారు. గత తొమ్మిది సంవత్సరాల నుండి పేద ప్రజలకు కీళ్ళ వ్యాధిగ్రస్తులకు వైద్యసేవలు అందిస్తున్నామన్నారు. సుదూర ప్రాంతాలకు వెళ్లి వైద్యం చేయించుకునే పనిలేదన్నారు. ఇప్పుడు మన నర్సీపట్నం అక్షయ ఆసుపత్రిలోనే వైద్యసేవలు అందిస్తున్నట్లు తెలిపారు. జనరల్ విభాగంలో నర్సీపట్నం ప్రాంత ప్రజలకు ఆరోగ్యశ్రీ ద్వారా సేవలందిస్తున్నారు. ఆరోగ్యశ్రీ విషయంలో ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాలను అమలు చేస్తూ ఫలితాలు పొందేలా ప్రజలకు సేవలు అందిస్తున్నామన్నారు. ఈ ఆసుపత్రిలో పూర్తి సౌకర్యాలతో సేవాభావంతో రోగులకు వైద్య సేవలు అందిస్తున్నామని, నిరంతరం ఇన్, అవుట్‌పేషెంట్ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లలో కీళ్ల వ్యాధులకు చికిత్స అందిస్తున్నారు.

అక్షయ హాస్పిటల్

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

(7వ పేజీ తరువాయి..) అవుతుంది. ఇది వైరస్‌ను ఎక్కువ కాలం బతకనివ్వదు.

ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

వైరల్ ఫీవర్ ఇన్ఫెక్షన్ చాలా త్వరగా వ్యాప్తి చెందుతుంది. కాబట్టి ఆహారం షేర్ చేసుకోవద్దు. సాధారణ వైరల్ ఫీవర్ తొమ్మిది రోజులపాటు ప్రభావం చూపిస్తుంది. చల్లదనానికి సూక్ష్మక్రిముల బారి నుండి కాపాడే శరీరభాగాలు శక్తీహీనంగా మారి సూక్ష్మక్రిములు సులువుగా శరీరంలోకి ప్రవేశిస్తాయి.

కాబట్టి చల్లదనం బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. వర్షంలో వెళ్తే గొడుగు, రెయిన్ కోట్స్ తప్పనిసరిగా వాడాలి. కాచి చల్లార్చిన నీటిని తాగాలి. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వకుండా చూసుకోవాలి. పిల్లల లంచ్ బాక్స్‌లో పండ్లు ఎక్కువగా పెట్టాలి. నూనె పదార్థాలు తక్కువగా ఇవ్వాలి. వర్షంలో తడిసినప్పుడు జలుబు చేస్తే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి, సాధారణంగా ఈ కాలంలో కనిపించే 'గొంతు నొప్పి'కి 90శాతం వైరస్‌లే కారణం, కాబట్టి దానిని తగ్గించేందుకు గోరు వెచ్చటి నీటిలో ఉప్పు వేసుకొని తరుచుగా పుక్కిట పట్టటం, లేదా మార్కెట్లో లభించే యాంటీసెప్టిక్ లోషన్లు నీటిలో వేసుకొని పుక్కిట పట్టడం మంచిది. కొద్దిమందికి స్ట్రెప్టోకాకల్ వంటి బ్యాక్టీరియా వల్ల గొంతునొప్పి రావచ్చు. గొంతు నొప్పి, తగ్గకున్నా, తెల్లటి చీము పొక్కుల వంటివి కనబడుతున్న వైద్యులను సంప్రదించాలి.

రోగ నిరోధక శక్తిని పెంచుకోవడం ఎలా ?

వ్యాధి నిరోధక శక్తిని మెరుగ్గా ఉంచడంలో మనం తీసుకునే ఆహారం ఎంతో ప్రధానం. పిల్లలకు చాయ్, బిస్కెట్, సమోసా వంటివి అలవాటు చేయొద్దు. స్నాక్స్ బదులుగా పండ్లు తినిపిస్తే వ్యాధి నిరోధకశక్తి పెరుగుతుంది. నిమ్మ, నారింజ వంటి సిట్రస్ జాతి ఫలాలను ఇవ్వడం వల్ల ఇన్ఫెక్షన్లను నివారించవచ్చు.

ఆరోగ్యంపై అవగాహన అవసరం

తాళ్లపాలెం పిహెచ్‌సి వైద్యాధికారి రమేష్

ప్రజాశక్తి - కశింకోట

ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవాలని తాళ్లపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ యు.రమేష్ చెప్పారు. డాక్టర్ డే సందర్భంగా ప్రజాశక్తితో ఆయన పలు విషయాలను పంచుకున్నారు. జ్వరం వచ్చి మూడు రోజులు దాటినా తగ్గకుంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని చెప్పారు. తనకు తానుగా మాత్రలు కొని వేసుకోవడం వల్ల ఇబ్బందులు వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. చేతులను

ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని చెప్పారు. డెంగీ, మలేరియా వ్యాధులు దోమల ద్వారా వస్తాయని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే అటువంటి రోగులకు దూరంగా ఉండవచ్చని వివరించారు. మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రం చేసుకోవాలని సూచించారు. 'ఆరోగ్యం మహాభాగ్యం' అన్న నినాదాన్ని అందరూ గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు.

డాక్టర్స్‌డే సందర్భంగా సహ వైద్యులకు, సిబ్బందికి, ప్రజలకు, మిత్రులకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలతో...

B.Biswas (RMP)
మెయిన్ రోడ్, సంతబల్లు
డుంబ్రిగుడ (మం), అల్లూరి జిల్లా

డాక్టర్స్‌డే సందర్భంగా సహ వైద్యులకు, సిబ్బందికి, ప్రజలకు, మిత్రులకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలతో...

పరశురాం (ఎస్ఈఎస్)
పశువైద్యశాఖ,
డుంబ్రిగుడ మండలం

డాక్టర్స్‌డే సందర్భంగా సహ వైద్యులకు, సిబ్బందికి, ప్రజలకు, ఏజెంట్లకు, మిత్రులకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలు

డా॥ జి.శ్రీనివాస్ పట్నాయక్
ఆర్ఎంపి, లక్ష్మి క్లినిక్, పాతబస్టాండు వద్ద మెయిన్‌రోడ్డు, పాడేరు
సెల్ : 94416 62835

డాక్టర్స్‌డే సందర్భంగా వైద్యులకు, సిబ్బందికి, ప్రజలకు, ఏజెంట్లకు, మిత్రులకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలు

ప్రో॥ రవి
శ్రీలక్ష్మి మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్
పాత ఏరియా హాస్పిటల్ ఎదురుగా విశాఖరోడ్, పాడేరు.
సెల్ : 9441584880

డాక్టర్స్‌డే సందర్భంగా సహ వైద్యులకు, సిబ్బందికి, ప్రజలకు, ఏజెంట్లకు, మిత్రులకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలు

డి.రాజేశ్వరరావు
శ్రీ కిరణ్ సాయి ఫస్ట్ ఎయిడ్ క్లినిక్
చింతపల్లి, అల్లూరిజిల్లా.

డాక్టర్స్‌డే సందర్భంగా సహ వైద్యులకు, సిబ్బందికి, ప్రజలకు, ఏజెంట్లకు, మిత్రులకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలు

ఎన్.సూర్యనారాయణ
ఆర్ఎంపి, సూర్యసాయి క్లీనిక్
గొడవాడ, పాడేరు
సెల్ : 9490451634

డాక్టర్స్‌డే సందర్భంగా సహ వైద్యులకు, సిబ్బందికి, ప్రజలకు, ఏజెంట్లకు, మిత్రులకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలు

డా॥ డి.ప్రసాద్
శ్రీ మోదమహాలక్ష్మీ క్లినిక్
శ్రీనివాస్‌లాడ్జి మరియు ఎస్.బి.ఐ.ప్రక్కన విశాఖరోడ్, పాడేరు. సెల్ :9491073599

డాక్టర్స్‌డే సందర్భంగా సహ వైద్యులకు, సిబ్బందికి, ప్రజలకు, ఏజెంట్లకు, మిత్రులకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలు

డా॥ సుబ్రమణ్యం
లక్ష్మి ప్రసన్న క్లినిక్
పాత ఏరియా హాస్పిటల్ ఎదురుగా, మెయిన్‌బజార్, విశాఖరోడ్, పాడేరు

పాడేరు వైద్య కళాశాల ప్రారంభమైతే...

మన్యానికి మహత్తర సేవలు

శరవేగంగా మెడికల్ కాలేజీ పనులు

వసతి భవనాలు సిద్ధం - ఫ్యాకల్టీ నియామకానికి చర్యలు

నిర్మాణంలో ఉన్న పాడేరు వైద్య కళాశాల

ప్రజాశక్తి - పాడేరు : అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో రూ.500 కోట్లతో తలపెట్టిన ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనులు యుద్ధప్రాతిపదికన సాగుతున్నాయి. ఈ కళాశాల ప్రారంభమైతే మన్యవాసులకు మహత్తర సేవలు అందనున్నాయి. ఒకప్పుడు ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్ ఉండటమే గగనమైన స్థితి నుంచి నేడు వైద్య కళాశాల, దానికి అనుబంధంగా పలు సేవలు అందించే స్థితికి రావడం శుభపరిణామం. రాష్ట్రంలో కొత్తగా మంజూరై నిర్మాణం జరుగుతున్న ఐదు ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఈ ఏడాది ఆగస్టు నుంచి ఎంబిబిఎస్ మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభించేందుకు ప్రభుత్వం సన్నాహాలను విస్తృతం చేసింది. అందులో భాగంగా పాడేరు ఏజెన్సీలోని వైద్య కళాశాలలో కూడా తరగతులు ప్రారంభించడానికి అనువైన సౌకర్యాల పరిశీలన నిమిత్తం ఇటీవలే నేషనల్ మెడికల్ కౌన్సిల్ బృందం వచ్చి వెళ్లింది. ఈ వైద్య కళాశాలలో ప్రవేశించే విద్యార్థులు, సిబ్బంది కోసం ఇప్పటికే వసతి సౌకర్యాలు ఓ కొలిక్కివచ్చాయి. వైద్య కళాశాల తరగతులు ప్రారంభించేందుకు ప్రధానంగా అవసరమైన ఫ్యాకల్టీ నియామకం 75 శాతం వరకూ పూర్తయిందని వైద్య కళాశాల ప్రిన్సిపాల్ హేమలత 'ప్రజాశక్తి'కి తెలిపారు.

మోకాలి సమస్యలకు ఆధునిక వైద్యం

డాక్టర్ హనుతేజ్, ఆర్థోపెడిషియన్

ప్రజాశక్తి - నర్సీపట్నం టౌన్ : మోకాలి మార్పిడికి ప్రత్యామ్నాయంగా అధునాతన చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. అవి ప్లేట్‌లెట్-రిచ్ ప్లాస్మా (పిఆర్‌పి), స్టెమ్ సెల్ థెరపీ ద్వారా చికిత్స చేస్తారు. మోకాళ్ల నొప్పులు 45 ఏళ్లు పైబడిన మగ, ఆడ ఇద్దరిలోనూ వచ్చే చాలా సాధారణ సమస్య. మోకాలి ఆర్థరైటిస్ నాలుగు దశల్లో పురోగమిస్తుంది. దశను బట్టి, వ్యాధి మరింత పురోగతిని ఆపడం లేదా తగ్గించడం సాధ్యమవుతుంది. ప్లేట్‌లెట్-రిచ్ ప్లాస్మా (పిఆర్‌పి) థెరపీ అనేది ఇతర ఇన్వాసివ్ పద్ధతులతో పోలిస్తే తక్కువ దుష్ప్రభావాలతో కూడిన సురక్షితమైన, నొప్పి లేకుండా ఉండే ప్రక్రియ. ఈ ప్రక్రియలో రోగి స్వంత రక్తం నుండి అవసరమైన ప్లాస్మా కణాలను సంగ్రహిస్తారు. ఇవి మధులాస్థి పునరుత్పత్తికి ప్రయోజనకరంగా ఉంటాయి.

అప్పుడు ప్లాస్మా కణాలు ప్రభావిత జాయింట్‌లోకి ఇంజెక్ట్ చేయబడతాయి. వ్యాధి అధునాతన దశలకు స్టెమ్ సెల్ థెరపీ ఒక అద్భుతమైన ప్రత్యా మ్నాయం. దెబ్బతిన్న మృదులాస్థిని తొలగించడానికి, మృదులాస్థి పెరుగుదలను పెంచే కొండ్రాల్ పిక్ అని పిలవబడే ప్రక్రియను నిర్వహించడానికి ఉమ్మడిగా ఒక చిన్న కెమెరాను ప్రవేశపెట్టి చికిత్స చేస్తారు. ఇది డే కేర్ విధానం. రోగులు 2-4 రోజులలో నడక ప్రారంభించవచ్చు. జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జరీ చేయించుకోవడానికి ఇష్టపడని వ్యక్తులకు ఇది ఒక ఆచరణీయ ఎంపిక. రోగి కీళ్లను రక్షించడానికి, తగిన చికిత్స ఎంపికలను అన్వేషించడానికి కీళ్లనొప్పుల దశను తెలుసుకోవడం చాలా ముఖ్యం.

మానవ సేవయే మాధవ సేవ
డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు, సహాయకులకు, ప్రజలకు, మిత్రులకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలు
సర్వీస్ ఓరియంటెడ్
ప్రసాద్ గార్డెన్ & రిసార్ట్స్
బొర్రా జంక్షన్, పులిగూడ
అనంతగిరి మండలం, అల్లూరి జిల్లా.

HAPPY DOCTOR'S DAY
డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు, సిబ్బందికి, ప్రజలకు, ఏజెంట్లకు, మిత్రులకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలతో...
Dr. K.KRISHNA RAO MS., DLO
District Co-Ordinator for Hospital Services,
అల్లూరి సీతారామరాజు జిల్లా.

HAPPY DOCTORS' DAY
డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు, సిబ్బందికి, డాక్టర్స్‌డే శుభాకాంక్షలతో...
డా॥ పాంగి రాంబాబు, MBBS
మెడికల్ ఆఫీసర్
ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (PHC)
డుంబ్రిగుడ, డుంబ్రిగుడ (మం), అల్లూరి జిల్లా

HAPPY DOCTORS' DAY
డాక్టర్స్‌డే సందర్భంగా సహ వైద్యులకు, సిబ్బందికి, ప్రజలకు, ఏజెంట్లకు, మిత్రులకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలు
డా॥ సి.జమాల్ భాషా
DM & HO
జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి
అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు.

డాక్టర్స్‌డే సందర్భంగా సహ వైద్యులకు, సిబ్బందికి, ప్రజలకు, మిత్రులకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలతో...
అభినవ్ నర్సింగ్ హోమ్
డా॥ టి.పద్మిని, MBBS, DGO
ప్రసూతి మరియు స్త్రీలవైద్య నిపుణులు
PH: 7416921256, 08932 294094
గ్రామీణ వికాస బ్యాంక్ ఎదురుగా, రామారావుపేట,
నర్సీపట్నం, విశాఖపట్నం జిల్లా-531116

డాక్టర్స్‌డే శుభాకాంక్షలు
డాక్టర్స్‌డే సందర్భంగా సహ వైద్యులకు, సిబ్బందికి, మిత్రులకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలతో...
డా॥ గొర్లె నిఖిల్ (వైద్యాధికారి)
డా॥ పసుమర్తిసత్యశ్రీ (వైద్యాధికారి)
ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (PHC)
పెదబయలు (మం), అల్లూరి జిల్లా

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు, సిబ్బందికి, ప్రజలకు, ఏజెంట్లకు, మిత్రులకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలతో...
డా॥ నీలి నారాయణరావు
వైద్యాధికారి (రిటైర్డ్ పార మెడికల్ ఆఫీసర్)
లైఫ్‌లైన్ జీవనరేఖ హాస్పిటల్
మెయిన్‌రోడ్, అరుకు సంతబయలు
అరుకువేలి మండలం, అల్లూరి జిల్లా.

సుఖ ప్రసవాలకు చిరునామా.. డుంబ్రిగుడ పిహెచ్‌సి

ప్రజాశక్తి - డుంబ్రిగుడ : గర్భిణీల సురక్షిత ప్రసవాలకు నిలయంగా స్థానిక డుబ్రిగుడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిలిచింది. ఈ ఆరోగ్య కేంద్రంలో నిత్యం గర్భిణీల ప్రసవాలు జరుగుతున్నాయి. ప్రసవాలు చేయడానికి ప్రభుత్వం కొన్ని సౌకర్యాలు కల్పించడంతో ఇక్కడి వైద్య సిబ్బంది గర్భిణీలకు సురక్షిత ప్రస్తావాలను చేస్తున్నారు. క్రిటికల్ పొజిషన్‌లో ఉన్న అత్యవసర ప్రసవాలను మాత్రమే ఇక్కడ చేయకుండా అరకులోయ ఏరియా హాస్పిటల్‌కు, పాడేరు జిల్లా హాస్పిటల్‌కు పంపిస్తున్నారు. ఎటువంటి క్రిటికల్ లేకుండా సాధారణంగా జరిగే ప్రసవాలను మాత్రం ఇక్కడ సురక్షితంగా వైద్య సిబ్బంది చేస్తున్నారు. సురక్షిత ప్రసవాలు ఇక్కడ జరుగుతుండటంతో ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి నుంచి గర్భిణీలు ఇక్కడకు నిత్యం ప్రసవాలకు వస్తుంటారు. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 10 పంచాయతీల గ్రామాలు ఉన్నాయి. ఆశ కార్యకర్తలు గర్భిణీలకు సురక్షిత ప్రసవాలపై అవగాహన పరుస్తూ స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు తీసుకువస్తున్నారు. ఇక్కడ ఎక్కువగా ప్రసవాలు జరుగుతుండటంతో ఉన్నతాధికారులు గుర్తించి గర్భిణీలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు గాను బర్త్ వెయిటింగ్ హోమ్ ను ప్రత్యేకంగా నిర్మించి సౌకర్యాలు కల్పించారు. అందులో ప్రసవించిన గర్భిణీలకు ప్రత్యేక గదితో పాటు బాత్రూం సౌకర్యం కల్పించారు. దీంతో మారుమూల గ్రామాల నుంచి సురక్షిత ప్రసవాలు చేయించుకోవడానికి గర్భిణీలు వస్తున్నారు. గర్భిణీలకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు ఉన్నాయి.:



ప్రసవాలపై అవగాహన కల్పిస్తున్నాం

ప్రసవాలకు వచ్చిన గర్భిణీలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక బర్త్ వెయిటింగ్ హోమ్ తో పాటు హాస్పిటల్ లో కూడా ప్రత్యేక బెడ్స్ సౌకర్యం కల్పించడం జరిగింది. భోజన సౌకర్యాలు కూడా కల్పిస్తున్నాం. ఆశ కార్యకర్తలు, వైద్య సిబ్బందితో గ్రామాల్లో సురక్షిత ప్రసవాలపై గర్భిణీలకు అవగాహనపరిచి హాస్పిటల్ కు తీసుకువచ్చి సురక్షిత ప్రసవాలను చేయిస్తున్నాం. క్రిటికల్ గా ఉన్న వారిని అరకులోయ, పాడేరు హాస్పిటల్స్ కు రిఫర్ చేస్తున్నాం. ప్రసవం అయిన తర్వాత తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ అంబులెన్సు ద్వారా సురక్షితంగా మళ్లీ వారి స్వగ్రామాలకు తీసుకెళ్లి దిగబెడుతున్నాం.

- పాంగి రాంబాబు,
వైద్యాధికారి,
డుంబ్రిగుడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

24 గంటలు చూడబడును.
డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు, ఏజెంట్లకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలు
డా॥ ఎ.శంకరరావు
M.D.
AMMA HOSPITAL
Near By Union Bank Upstair
Old Busstand, Paderu, Alluri Dist.

డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు, సిబ్బందికి, ప్రజలకు, ఏజెంట్లకు, మిత్రులకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలతో...
కె.రామకృష్ణ
శ్రీరామకృష్ణ మెడికల్స్
మెయిన్‌రోడ్, చింతపల్లి, అల్లూరి జిల్లా.

డాక్టర్స్‌డే సందర్భంగా సహ వైద్యులకు, సిబ్బందికి, ప్రజలకు, మిత్రులకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలతో...
Dr P. SATYA RAO
MEDICAL OFFICER
PHC RUDAKOTA
Dr B. KISHORE
MEDICAL OFFICER
PHC RUDAKOTA
రూడకోట, పెదబయలు మండలం, అల్లూరి జిల్లా.

డాక్టర్స్‌డే శుభాకాంక్షలు
డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు, సిబ్బందికి, ఏజెంట్లకు, మిత్రులకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలతో...
Happy National Doctor's Day! July-1
డా॥ గణేశ్వరరావు సాగరి
వైద్యాధికారి
పశువైద్యశాల, కాశీపట్నం.
డా॥ సందీప్
వైద్యాధికారి
పశువైద్యశాల, అనంతగిరి
అనంతగిరి మండలం, అల్లూరి జిల్లా.

డాక్టర్స్‌డే సందర్భంగా సహ వైద్యులకు, సిబ్బందికి, ప్రజలకు, ఏజెంట్లకు, మిత్రులకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలు
ప్రొ॥నానిబాబు
శ్రీ సాయికృష్ణ మెడికల్ & జనరల్ స్టోర్స్
మెయిన్ రోడ్ - పాడేరు
సెల్: 9490594938

డాక్టర్స్‌డే శుభాకాంక్షలు
Proprietary
Kasi Viswararao
Lab Technician
RANA DHEER CLINICALLABORATORY
రణధీర్ క్లినికల్ లేబొరేటరీ
ఫారెస్ట్ ఆఫీసు ఎదురుగా, బివిఆర్ కాంప్లెక్స్,
మెయిన్‌రోడ్డు, పాడేరు, సెల్ : 9492409008

డాక్టర్స్‌డే సందర్భంగా సహ వైద్యులకు, సిబ్బందికి, ప్రజలకు, మిత్రులకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలతో...
Dr.Biswas Alip (RMP)
గౌరి క్లీనిక్
మెయిన్ రోడ్, పెదబయలు మండలం, అల్లూరి జిల్లా

పాల డబ్బాలు పంపిణీ చేస్తున్న గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేంద్ర, నిర్వాహకులు

పేద విద్యార్థులకు అండగా...

యూనిటీ ఫర్ చారిటీ ట్రస్టు సేవలు

ప్రజాశక్తి-డుంబ్రిగుడ: మండలంలోని అరకు లో యూనిటీ ఫర్ చారిటీ ట్రస్టు ఆర్థికంగా వెనుకబడిన నిరుపేద పివిటిజి విద్యార్థినీ, విద్యార్థులకు ఆసరా కల్పిస్తుంది. ఆ ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న సుమారు 50 మంది పివిటిజి విద్యార్థులకు ఉచితంగా ట్యూషన్ ఫీజులను చెల్లించడంతో పాటు పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలను అందిస్తున్నారు. అరకులోయలోని సెయింట్ జోసెఫ్ కాన్వెంట్ స్కూల్, శారదా నికేతన్, పబ్లిక్ స్కూల్‌తో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులు చదువుతుండగా వారికి ఈ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫీజులను ఉచితంగా చెల్లిస్తున్నారు.

డుంబ్రిగుడ మండలంతో పాటు అరుకు, అనంతగిరి మండలాల నుంచి పివిటిజి నిరుపేద విద్యార్థులు చదువుకోవడానికి ఆసక్తి కలిగి ఆర్థిక స్తోమత లేని వారిని గుర్తించి వారికి ట్యూషన్ ఫీజులు చెల్లిస్తూ ఆర్థికంగా భరోసా కల్పిస్తూ చదువుకోడానికి యూనిటీ ఫర్ చారిటీ ట్రస్ట్ ప్రోత్సాహం కల్పిస్తుంది. ఈ ట్రస్ట్ ఆధ్వర్యంలో చదివిన అనేక మంది విద్యార్థులు ఉన్నత స్థాయి విద్యాభ్యాసం చేస్తున్నారు. ఆదివాసి గిరిజన ప్రాంతంలో వెనుకబడిన విద్యార్థులకు ఈ విధంగా భరోసా కల్పిస్తూ చదువుకోవడానికి ప్రోత్సహిస్తున్న ఆ ట్రస్ట్‌కు పలువురు అభినందిస్తున్నారు. దీంతో, పాటు చదువుకొని ఖాళీగా ఉన్న బాలికలకు టైలరింగ్, కంప్యూటర్ శిక్షణ ఇస్తున్నారు. వారి కాలు మీద నిలబడి స్వత్ణసిద్ధంగా ఉపాధి పొందడానికి యూనిటీ ఫర్ చారిటీ ట్రస్ట్ కషి చేస్తుంది. లైఫ్ లైన్ జీవన రేఖ ఆధ్వర్యంలో నిరుపేద గిరిజనులకు వైద్య సేవలను కూడా ఉచితంగా అందిస్తూ పలు సేవ కార్యక్రమాలను నిర్వహిస్తుంది.

సామగ్రిని పంపిణీ చేస్తున్న ట్రస్టు నిర్వాహకులు

పేదల ఆపద్బాంధవి నర్సీపట్నం ఆసుపత్రి

ప్రజాశక్తి నర్సీపట్నం టౌన్: పేదల పెన్నిధి ఆరోగ్య ప్రదాయిని అయినటువంటి నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తోంది. ఏజెన్సీ ముఖ ద్వారంలో 20 పడకల నుండి 150 పడగలగా అభివృద్ధి చెంది బడుగులకు ఆపద్బాంధవిగా ఆదుకుంటుంది. రోజు 5 వందలు మంది ఇన్ పేషెంట్‌కు ఈ ఆసుపత్రిలో సేవలు అందుతున్నాయి. నాలుగు అంతస్తుల విశాలమైన భవనంలో అత్యధిక వైద్య పరికరాలు, కార్డియాలజీ, డయాలసిస్ వంటి మెరుగైన సేవలో గ్రామీణ ఏజెన్సీ ప్రాంత ప్రజలకు పెద్దదిక్కుగా ఉంది. ఏరియా ఆసుపత్రిలో గర్భిణీలతో పాటు నవజాత శిశువులకు సేవలు అందిస్తూ అండగా నిలుస్తోంది. సుమారు పది మండలాల నుండి ఇటు ఏజెన్సీ గిరిజన ప్రాంత ప్రజలతో పాటు బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజలు ఎక్కువగా ఏరియా ఆసుపత్రికి వస్తుంటారు. కిడ్నీ బాధితుల కోసం డయాలసిస్ వార్డు, అప్పుడే పుట్టిన బిడ్డకు కామెర్లు సోకితే వెంటిలేటర్, ఐదు పడకల ఎస్ఎంసియు వార్డు, అంగవైకల్య లోపాలతో ఉన్న ఆరు నెలల నుంచి ఏడాది వయసులోపు పిల్లలకు ఆర్బిఎస్కే, బాలల సత్వర చికిత్స కేంద్రాన్ని ఇక్కడ ఏర్పాటు చేశారు.అంగవైకల్యంతో పుట్టిన పిల్లలకు లోపాలను సరిదిద్ది వైద్యం అందించేందుకు ఇక్కడ అవసరమైన ఏర్పాట్లు సౌకర్యాలు ఉన్నాయి. క్షయ వ్యాధి రోగులకు ప్రత్యేక వార్డు ఏర్పాటుతో పాటు వీరి నుంచి సేకరించిన వ్యాధి నిర్ధారణ నమూనాలను నిలువ ఉంచే సౌకర్యం కూడా అందుబాటులో ఉంచారు. గైనకాలజీ, ఈఎన్‌ఈ, డెంటల్, ఆర్థోపెటిక్, డెర్మటాలజీ, రేడియాలజీ, ఎనస్తీషియా ఇలా అన్ని విభాగాలకు సంబంధించిన వైద్య నిపుణులు సిబ్బంది ఇక్కడ అందుబాటులో ఉన్నారు. ప్రస్తుత 150 పడకలతో వైద్య సేవలు అందిస్తున్నారు. ఇక్కడికి వచ్చే రోగుల అవసరాలను బట్టి ఈ ఆసుపత్రి స్థాయిని 200 పడకల వరకు పెంచాల్సి ఉంది. నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో 100 వరకు సిజేరియన్ ప్రసవాలు జరుగుతున్నాయి.

నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి

ఏజెన్సీ ప్రాంతంలో అల్లూరు జిల్లాతో పాటు అనకాపల్లి జిల్లా వాసులకు నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి తల్లిలా ఆదుకుంటుంది. వివిధ విభాగాల్లో అత్యున్నత స్థాయి వైద్య సేవలు అందుతున్న నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో కొన్ని సదుపాయాల కొరత ఉంది. వాటిలో ప్రధానమైనది సిటీ స్కాన్ ఏర్పాటు చేయాల్సి ఉంది. రోడ్డు ప్రమాదాలు జరిగిన రోగులకు అవసరమైన విధంగా సిటీ స్కాన్ ఏర్పాటు చేస్తే మంచిది. ఇటువంటి సిటీ స్కాన్ ఉన్నప్పుడు విశాఖ కేజిహెచ్ 100 కిలోమీటర్ల ప్రయాణం చేయాల్సిన అవసరం ఉండదు. వైద్య పరంగా నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి పేద రోగులకు ఆరోగ్యప్రదాయనిగా ఉంది. ఒకప్పుడు డయాలసిస్ చేయించుకోవాలంటే విశాఖపట్నం వెళ్లేందుకు వ్యయ ప్రయాసలతో పాటు రోగి శారీరకంగా, మానసికంగా ఎంతో ఇబ్బందులకు గురికావాల్సి వచ్చేది.

నర్సీపట్నం ఎమ్మెల్యే, ప్రస్తుత స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రు హయాంలో గతంలో డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించారు. అలాగే రక్త నిల్వ కేంద్రాన్ని ఏర్పాటు చేసి అవసరమైన వారికి రక్తం అందించే సదుపాయాలు కల్పించారు. ఆర్థిక ఇబ్బందులతో వైద్యం చేయించుకోలేని అనేకమంది పేదలకు ఆపద్బాంధవుగా నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి ఆదుకుంటుంది.

ఏరియా ఆస్పత్రిలో ఓపీ విభాగం రూ.8.85 కోట్ల నాబార్డు నిధులతో గత ప్రభుత్వం ప్రారంభించింది. ప్రత్యేకంగా ఓపీ విభాగం కోసం జీ ప్లస్ టు భవనాన్ని నిర్మించారు. గ్రౌండ్ ఫ్లోర్లో పార్కింగ్, మొదటి అంతస్తులో వైద్య నిపుణుల ఓపీ చికిత్స గదులు, రెండో అంతస్తులో పరిపాలనా విభాగం ఏర్పాటు చేశారు. ఫిబ్రవరిలో ఈ భవ నాన్ని స్థానిక ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేశ్ ప్రారంభించారు. యూరాలజీ, నెఫ్రాలజీ, కార్డియాలజీ డాక్టర్లు సోమ, గురు, శనివారాల్లో ఓపీ చూస్తున్నారు. డెర్మటాలజీ, సదరం క్యాంపులు నిర్వహిస్తున్నారు. పూర్తిస్థాయిలో ఓపీ విభాగం అందుబాటులోకి వస్తే రోగులకు చాలా ఉపయోగ పడుతుంది.

ఒపి విభాగం భవనం

డాక్టర్స్‌డే సందర్భంగా సహ వైద్యులకు, సిబ్బందికి, ప్రజలకు, మిత్రులకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలతో...
UNIVERSAL
DIAGNOSTICS
LIVE FOR LIFE
Cell : 94912 65075, 94915 14123
Beside Vooda Residency, Ground Floor, Main Road,
Sarada Nagar, Narsipatnam, Visakhapatnam Dist.,-531116
Email : universaldiagnostics3@gmail.com

ఆరోగ్యంపై అవగాహనతోనే మరణాల నియంత్రణ

- డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఒ విశ్వేశ్వరరావు

ప్రజాశక్తి-పాడేరు: ఆరోగ్యం పట్ల వారికి సంపూర్ణ అవగాహన కల్పించడంతోనే గిరిజన ప్రాంతాల్లో ప్రతి ఏటా సంభవిస్తున్న గిరిజనుల అసహజ మరణాలను నియంత్రించడం సాధ్యమవుతుందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అల్లూరి జిల్లా ప్రెసిడెంట్ మరియు డిప్యూటీ డిఎం అండ్ హెచ్ వో తమర్బ విశ్వేశ్వరరావు ఉద్ఘాటించారు. డాక్టర్స్ డే సందర్భంగా ప్రజాశక్తికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఏజెన్సీలో గిరిజనులు ఎదుర్కొంటున్న వైద్య ఆరోగ్య పరిస్థితులపై పలు సూచనలు చేశారు.

ఏజెన్సీలో రక్తహీనత వంటి సమస్యతో మాతృ, శిశు మరణాలు సంభవిస్తున్నాయి. ఫుడ్ పాయిజనింగ్‌తో కూడా ఏజెన్సీలో మరణాలు సంభవిస్తున్నాయి. ముఖ్యంగా గర్భిణీలు తప్పని సరిగా ఆసుపత్రులలో కాన్పులు చేసుకోవాలి. గర్భం దాల్చిన 2వ లేదా 3వ నెలలోనే తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేయించుకుని తమ పరిధిలోని డాక్టరు, ఏఎన్ఎం పర్యవేక్షణలో వైద్య సేవలు క్రమ పద్ధతిలో పొందాలి.

రక్తహీనత సమస్య ఉంటే తగిన వైద్య సేవలు పొంది, పోషకాహారం తీసుకోవాలి.గర్భిణీలు పాటించి బిడ్డ పుట్టిన తర్వాత తప్పకుండా అన్ని టీకాలను వేయించాలి. వైద్య ఆరోగ్య సేవలు పొందడంతో మాతా శిశు సంరక్షణ మరింత మెరుగవుతుంది.

ఏజెన్సీలో జూన్ నుంచి సెప్టెంబర్ వరకు ఈ సీజన్లో మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ జ్వరాలు ప్రబలే అవకాశం ఉంది. జ్వర బాధితులు పూర్తిస్థాయిలో వైద్య చికిత్సలు పొందాలి. వైద్య సేవల పట్ల నిర్లక్ష్యం చేయంకూడదం. ఆస్పత్రులకు వెళ్లి రక్త పరీక్షలు చేసుకోవాలి. జ్వర నిర్ధారణ అయితే పూర్తిస్థాయి చికిత్స పొందాలి. జ్వరాల లక్షణాలు రోగులు ముందే గమనించుకోవాలి.

ఒళ్ళు నొప్పులు, తలనొప్పి, తీవ్రమైన అలసట వంటి లక్షణాలు కనిపించగానే అప్రమత్తం అవ్వాలి. సకాలంలో ఆసుపత్రులకు వెళ్లి జ్వర బాధితులు చికిత్సలు పొందితే ప్రాణాపాయం ముప్పు తప్పుతుంది.

గ్రామాల్లో పనిచేసే ఏఎన్ఎం, హెల్త్ అసిస్టెంట్, ఆశా వర్కర్ వంటి క్షేత్ర సిబ్బంది రోగులను ఆసుపత్రులకు పంపించి డాక్టర్లతో వైద్య సేవలు కల్పించడం ప్రధాన కర్తవ్యం. ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. జ్వర బాధితులకు మూడు రోజులకు మందులు ఇచ్చేసి తగ్గి పోతుందని చెప్పడం సరికాదు. అస్వస్థతతో ఉండే రోగులకు అవసరమైన మందులు ఇచ్చి కొంచెం కోలుకోగానే ఆసుపత్రికి వెళ్లి డాక్టర్లతో చికిత్సలు చేయించుకోవాలి. రోగులు కూడా అనారోగ్యం వచ్చినప్పుడు డాక్టర్లతో తనిఖీలు చేయించుకోవడం తప్పనిసరిగా భావించి ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లాలి. గ్రామాల్లో ఉండే ప్రైవేట్ డాక్టర్లు కూడా తమ వద్దకు వచ్చే రోగులకు ప్రథమ చికిత్సలు మాత్రమే చేసి ప్రభుత్వ ఆసుపత్రులకు పంపించడం చాలా శ్రేయస్కరం.

ఏజెన్సీలోని చాలా ప్రాంతాల్లో ప్రజలకు పశు మాంసం తినడం అలవాటు ఉంది. పైగా వీటిని నాలుగైదు రోజులు నిల్వ ఉంచుకొని తింటుంటారు దీంతో చాలా సందర్భాల్లో ఫుడ్ పాయిజనింగ్ జరిగి మరణాలు సంభవిస్తాయి. వ్యాధులతో చనిపోయే మృత పశువుల మాంసం తినడంతో చాలా అపాయం కలుగుతుంది. మారుమూల ప్రాంతాల్లో గిరిజన ప్రజలకు దీనిపై మరింత చైతన్యం కల్పించేందుకు క్షేత్ర వైద్య సిబ్బంది కృషి చేయాలి. మంచి ఆహారపు అలవాట్లు అలవర్చాలి. పరిశుభ్రమైన పోషక ఆహార నియమాలు, పరిసరాల శుభ్రత, క్లోరినేషన్, పరిశుభ్రమైన తాగునీరు సేవించడంపై మరింత అవగాహన పెంచేందుకు వైద్య ఆరోగ్యశాఖ క్షేత్రస్థాయి సిబ్బంది పని చేయాలి.

డాక్టర్స్‌డే శుభాకాంక్షలు

డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు, సిబ్బందికి, ఏజెంట్లకు, మిత్రులకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలు

డా॥ కె.అనూష సుకీ
డా॥ టి.సుమ
ప్రాథమిక ఆరోగ్య కేంద్రం
వేములపూడి, నర్సీపట్నం మండలం

డాక్టర్స్‌డే శుభాకాంక్షలు

డా॥ యక్కల రామకృష్ణ
M.B.B.S., D.C.H.,
పిల్లల వైద్య నిపుణులు

డా॥ యక్కల కృష్ణ మనోజ్
M.D., (Pediatrics)
పిల్లల వైద్య నిపుణులు

డా॥ పూసర్ల మౌనిక
M.D., Pulmonology (Chest)
ఊపిరితిత్తులు & జనరల్ వైద్య నిపుణులు
KRISHNA GUPTA
CHILDREN & CHEST HOSPITAL
కృష్ణ గుప్త
పిల్లలు & ఛాతీ ఆసుపత్రి
రామారావుపేట, నర్సీపట్నం. ఫోన్: 08932-226064, సెల్: 8500637754

అతిసారపై అప్రమత్తంగా ఉండాలి

డిఎం అండ్ హెచ్‌ఓ జమాల్ బాషా

ప్రజాశక్తి-పాడేరు: ప్రాణాంతకమైన అతిసార వ్యాధి ప్రబలకుండా అల్లూరి జిల్లాలోని గిరిజనులు అత్యంత అప్రమత్తతంగా ఉండాలని అల్లూరి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి (డిఎం అండ్ హెచ్ ఓ) డాక్టర్ సి.జమాల్ బాషా సూచించారు. డాక్టర్స్ డే సందర్భంగా ప్రజాశక్తికి ఇచ్చిన ఇంటర్వ్యూలో అతిసార వ్యాధి ప్రబలకుండా ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలపై ఆయన పలు సూచనలు చేశారు.

అతిసార ప్రబలడానికి కారణాలు:

ఈ వ్యాధి కలుషితమైన నీరు, ఆహారం ద్వారా వ్యాపించును. ఎక్కువ సార్లు నీళ్ళ విరోచనాలు అయితే పిల్లలకు పోషకాహార లోప వ్యాధులు కూడా రావచ్చు. పిల్లల్లో నీళ్ల విరోచనాలు సాధారణ జబ్బే అయినా, అటువంటి సందర్భాల్లో తీసుకోవలసిన జాగ్రత్తలను తెలుసుకోకపోతే, అతిసారంతో పిల్లలు మరణించవచ్చు. నీళ్ళ విరోచనాలతో ఒంట్లోని నీరంతా బయటికి పోతుంది. పిల్లలు ఎండి పోయినట్లయి, డీలాపడి చనిపోవచ్చు.

జాగ్రత్తలు:

వర్షాకాలంలో మరియు ఎండ కాలంలో తాగు నీటిలో కాలుష్యశాతం పెరిగి అతిసార వ్యాధికి దారితీస్తుంది. ప్రజలందరూ తాగునీటిని వడగట్టి, మరగకాచి చల్లార్చి తాగవలెను. తాగేనీటిని శుభ్రపరచడానికి ఒక బిందె (20-25 లీటర్లు) నీళ్లలో ఒక క్లోరిన్ బిళ్ళ వేసి కనీసం అరగంట ఆగి, ఆ నీటిని తాగుటకు వాడాలి. ఆరోగ్య కార్యకర్త వద్ద ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోనూ క్లోరిన్ బిళ్లలు ఉచితంగా లభించును. పైపుల ద్వారా నీటి సరఫరా ఉన్న చోట్ల నీటి పైపులు మురుగు కాలువలలో వెళ్ళకుండా చూడాలి. అధికారుల దృష్టికి తేవాలి. చదును బావులు, చేతిబోర్ల ద్వారా తాగునీరు తీసుకొనే చోట్ల ఆ బావులు, బోర్ల చుట్టూ మురుగు నీరు నిలవ లేకుండా చూసుకోవాలి. ఆ బావులకు, బోర్లకు చుట్టూ ప్లాట్ ఫాం ఉండేటట్లు చూసుకోవాలి. మలవిసర్జన తరువాత, భోజనానికి ముందు చేతులు శుభ్రంగా సబ్బుతో కడుక్కోవాలి. తాగునీటి బిందెలో నుంచి నీరు తీసుకోవడానికి కాడ గిన్నెలను ఉపయోగించాలి. తినే ఆహారంపై మూతలు ఉంచాలి. నిలువ వున్న ఆహారాన్ని బాగా మగ్గిన పండ్లను తినరాదు. వివాహాలు, విందులలో ఆహార పదార్ధాలు తీసుకునేటప్పుడు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. రోడ్డుపై విక్రయించే ఐస్ ఫ్రూట్ తినడం మానివేస్తే మంచిది. డ్రింకులు తాగకుండా ఉంటే మంచిది. ఈగలు, దోమల నుండి రక్షణలేని దుకాణాలలోని తిను బండారాలను తినకుండా ఉంటే మంచిది..

ఇంట్లో తీసుకోవలసిన జాగ్రత్తలు:

పలుచటి పానీయాలు ఎక్కువగా తాగించడంతో పిల్లలను మరణాల నుండి కాపాడుకోవచ్చు.
వీలైనంత ఎక్కువ పానీయాలను మామూలుగా తీసుకునే ఆహారంతోపాటు ఇవ్వాలి. జావా, గంజి, పప్పుమీద తేట, మజ్జిగ ద్రవపదార్ధాలు పిల్లలకు తాగించాలి.

ఓ.ఆర్‌యస్ తయారు చేయు పద్ధతి:

ఓ.ఆర్.యస్. ద్రావణం ఒక ప్రత్యేక ప్రాణరక్షక పానీయం. శుభ్రమైన పాత్రలో ఒక లీటరు నీటిని మరగకాచి చల్లార్చి ఓ.ఆర్.యస్. పాకెట్లోని పొడిని అంతా వేసి కలిపి మూత పెట్టి ఉంచుకోవాలి. పసి పిల్లలకైతే కప్పుతో లేదా స్పూసుతో తాగించాలి. వయస్సును బట్టి ప్రతి విరోచనం, వాంతి తర్వాత ఇవ్వాలి.